ఆదివారం అనుబంధం వారం వారం నిత్యనూతనంగా
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 10+4 వెల: 6.50

అధికార లాంఛనాలతో డిఎస్ అంత్యక్రియలు 3వ

పూరీ జగన్నాథుని రథయాత్రకు 315 రైళ్లు 5వ

# 'స్మార్ట్‌సిటీ' పొడిగింపు

## సిఎం రేవంత్ వినతికి కేంద్రం ఆమోదం

### వచ్చే మార్చి దాకా గడువు పొడిగిస్తూ ఆదేశాలు

### వరంగల్లు, కరీంనగర్‌లో చురుకుగా నిర్మాణాలు

### 2015లో ప్రధాని మోడీ ప్రారంభించిన మిషన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్30:** రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈనెల 24న సిఎం రేవంత్‌రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రం, మరో ఏడాది పాటు స్మార్ట్‌సిటీ మిషన్ గడువుపొడిగించింది. ముందుగా కేంద్రప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీస్ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్,కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ సిటీ మిషన్ పనులు పనులు చేపట్టారు. వరంగల్‌లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తి అయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో 25 పనులు పూర్తి అయ్యాయి. మరో రూ.287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రానికి తెలియజేశారు. స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ పనులు పూర్తయ్యేవరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం కోరారు. సిఎం విజ్ఞప్తికి స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025మార్చి 31 వరకు పొడిగిస్తూ రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులుకేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఆ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్‌కమ్ ఫస్ట్‌పద్ధతిన విడుదల చేస్తామని కేంద్రం తెలిపింది. వీలైనంత త్వరగా ఆ పనులను పూర్తి చేయాలని సూచించింది. ప్రధాని నరేంద్రమోడీ 2015 జూన్ 25న ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మిషన్ అమలు బాధ్యతను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. స్మార్ట్‌సిటీస్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటగా వంద నగరాలను ఎంపిక చేశారు. ఈ వంద నగరాలను అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన మౌలికసదుపాయాలు, స్వచ్ఛమైన, స్థిరమైన పర్యావరణం, అధిక నాణ్యతగల జీవనాన్ని అందించే నగరాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టారు. ఇప్పటికీ కూడా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. తెలంగాణ నుంచి వరంగల్,హైదరాబాద్,కరీంనగర్ జిల్లాలు ఎంపిక అయ్యాయి.



# అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి..

### 'మన్ కి బాత్'లో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

### తల్లిని గుర్తుచేసుకొని ప్రధానమంత్రి భావోద్వేగం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 111వ ఎపిసోడ్‌లో పలు అంశాలపై మాట్లాడారు. అయితే చివరి 110 ఎపిసోడ్ ఫిబ్రవరిలో ప్రసారం కాగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం నిలిచిపోయింది. తర్వాత ఇన్ని రోజులకు తాజాగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గతంలో మరణించిన తన తల్లి హీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఎమోషనల్ అయ్యారు. >>2

## ఆర్మీచీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది



**న్యూఢిల్లీ,జూన్ 30:** భారత ఆర్మీస్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్‌పాండే ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టగా ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకూ ఆర్మీ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేసారు. పరమవిశిష్ట, అతివిశిష్ట సేవా పతకాలు 3 జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయనను వరించాయి. ద్వివేది మధ్యప్రదేశ్ నివాసి. ఆయన రేవా సైనిక్‌స్కూలులో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరారు. 1984 డిసెంబరులో జమ్ముకాశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తర్వాత కాశ్మీర్ లోయలో కమాండర్‌గా విధులునిర్వహించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారుపతకం అందుకున్నారు. కాశ్మీర్‌లోయలో, రాజస్థాన్ ఎడారుల్లో ఉగ్రవాద వ్యతిరేక >>2





## కొత్త నేర చట్టాలు నేటి నుంచి

### జీరో ఎఫ్ఐఆర్ అమలుకు ప్రాధాన్యం

### ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలోనే సమన్లు

### నేరం జరిగినప్రాంతం విడియోచిత్రీకరణ

### ఆధునిక టెక్నాలజీ ఆధారిత మార్పులతో కొత్తచట్టాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** సామ్రాజ్యవాదుల కాలంనాటి బూజుపట్టిన చట్టాలస్థానంలో కొత్తచట్టాలను తెస్తామని చెపుతున్న నరేంద్రమోడీప్రభుత్వం వాడుకలో ఉన్న పలు చట్టాలకు సవరణలు, మార్పులుచేర్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే సాక్ష్యం చట్టం, సిఆర్‌పిసి, ఐపిసి చట్టాలకు పదునుపెట్టి అనేక సవరణలు తెచ్చింది. ఉభయసభల్లో వాటినిఆమోదింపచేసుకున్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రపతి కూడా ఆమోదముద్రవేయడంతో చట్టరూపంలోకి వచ్చాయి. బ్రిటిష్ వలసపాలననాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగాతీసుకొచ్చిన ఈ నేర న్యాయచట్టాలు జులై ఒకటినుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగినప్రదేశాన్ని తప్పనిసరిగా విడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాలప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరంలేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల తేలికగా వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరంచేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారం ఏ పోలీస్‌స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్‌ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్‌పరిధితో సంబంధం లేకుండా ఏపోలీస్‌స్టేషన్‌లో అయినా ఫిర్యాదుచేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14రోజుల్లోగా పొందవచ్చున్నారు. అరెస్టుసందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సాయం పొందేందుకు వీలుకలుగుతుంది. అరెస్టుకు సంబంధించినవివరాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌తోపాటు జిల్లాహెడ్ క్వార్టర్లలో బహిరంగ ప్రదర్శనచేస్తారు. తద్వారా అరెస్టుసమాచారం బాధితుల కుటుంబీకులు >>2



# తెలంగాణలో 'పవన్ ఫార్ములా'!

### స్థానిక సంస్థల ఎన్నికలతోనే కొత్త ప్రయోగం

### తెలంగాణ జనసేన నేతలతో ఎపి డిప్యూటీ సిఎం పవన్ భేటీ?

### కదులుతున్న 'కూటమి' రాజకీయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్30:** తెలంగాణలో పొత్తు రాజకీయాలు ఆసక్తిగా మారతున్నాయి. తెలంగాణలో బిజెపి,జనసేన కలిసి పనిచేస్తాయని ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో కూటమిపై చర్చ మొదలైంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్పందించారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదనను అధిష్ఠానం తేలుస్తుందని, పార్టీ నిర్ణయం మేరకు నడుచుకుంటామని స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ పాలిటిక్స్‌లో కూటమి కాంబినేషన్ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి పీఠమే లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ బిజెపి నేతలు పవన్ కల్యాణ్ అభిప్రాయంతో ఏకీభవిస్తే ఆ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనాలకు దారి తీస్తుంది. తెలంగాణలో బిజెపి,జనసేన కొత్త అంశమేమి కాదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసిపోటీ చేశాయి. అయితే ఫలితాల్లో బిజెపి అనూహ్యంగా పుంజుకోగా జనసనేకు మాత్రం తీవ్ర నిరాశ మిగిల్చాయి. ఈ ఎన్నికల్లో టిడిపి పోటీకి పూర్తిగా దూరంగా ఉండగా, ఏపీలో మాత్రం బిజెపి,జనసేనకు టిడిపితోడు కావడంతో ఆ కూటమి ఘన విజయం సాధించింది. ఈ మూడు పార్టీల కూటమి ఫ్యాక్టర్ పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేసింది. ఇదే కాంబినేషన్ తెలంగాణలో రిపీట్ చేసి చూడాలనే యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు తెలంగాణలోనూ ఈ మూడు పార్టీలు కలిసి పనిచేస్తే తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలోనూ భారీ మార్పులు తప్పవని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ కాంగ్రెస్,బిజెపి చుట్టూ ప్రధానంగా తిరుగుతోంది. బిఆర్ఎస్ గ్రాఫ్ క్రమంగా తగ్గుతోంది, బిఆర్ఎస్ స్థానాన్ని క్రమంగా తాము ఆక్యుపై చేసుకునేందుకు బిజెపి నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ బిజెపి 8 స్థానాలు గెలుచుకోగా, లోక్‌సభ ఎన్నికల్లోనూ 8 స్థానాలు సాధించి దూకుడు మీద ఉంది. ఇక పవన్‌కు తెలంగాణలో అభిమాన బలం ఉండగా, టిడిపికి ఆయా జిల్లాల్లో క్యాడర్ బలం ఉంది.ఈ మూడు పార్టీల కాంబినేషన్‌తో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆపై వచ్చే జిహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసి కూటమి ప్రయోగాన్ని మరోసారి పరీక్షించబోతున్నారని తెలుస్తోంది. తెలంగాణలో జనసేన బలోపేతంపై దృష్టి సారించిన పవన్ కల్యాణ్ ఆదివారం తెలంగాణ జనసేన నేతలతో భేటీ అయ్యారు. శనివారం కొండగట్టుకు వెళ్లిన ఆయన అక్కడి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోనే ఉన్న పవన్ తెలంగాణ జనసేన నేతలతో సమావేశమైనట్లు ప్రచారం జరిగింది. కాగా, సోమవారం ఉదయం ఆయన ఏపీకి వెడుతున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా సిఎం చంద్రబాబునాయుడు పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఈమేరకు సొంత నియోజకవర్గం పిఠాపురంలోసామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో >>2



## ఓ విజన్ కలిగిన 'మహానేత' వెంకయ్యనాయుడు

### ప్రశంసించిన ప్రధాని మోడీ

### మూడు పుస్తకాలు విడుదల చేసిన ప్రధాని


3వ

# 'కమల' దళాల మధ్య 'వార్'!

### రాష్ట్ర అధ్యక్ష పదవిపై పాత, కొత్త నేతలు తలోదారి!

### ఈటల విషయంలో భిన్నాభిప్రాయాలు

### మళ్లీ మొదటికి వచ్చిన కసరత్తు



**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపికి కొత్త అధ్యక్షుడు ఎవరు అన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. గత కొంత కాలం వరకు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ఇస్తారని, దాదాపు ఖరారు అయినట్లు వార్తలు వచ్చాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యక్ష పదవి ఎంపిక ప్రక్రియ మొదటికి వచ్చినట్లు తెలిసింది. కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో పలువురు నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంలో అధిష్టానం పునరాలోచన పడినట్లు సమాచారం. గతంలో ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికలలో ఎక్కువ సీట్లు గెలుచుకోవడం, ఓటు బ్యాంకు సైతం అనూహ్యంగా పెరగడంతో పార్టీ అధ్యక్ష పదవిపై పోటీ పెరిగింది. వచ్చే ప్రభుత్వం బిజెపి అన్నధీమాను నాయకులు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే అధిష్టానం కసరత్తు సైతం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో గతంలో అధ్యక్ష ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తుంది. సమర్థవంతమైన నాయకుడిని ఎంపిక చేయాలని అధిష్టానం భావిస్తుంది. ఈ నేపథ్యంలో బిజెపి అధ్యక్ష స్థానానికి ఎన్నడూ లేని విధంగా పోటీ పెరిగింది. మరోవైపు పార్టీ అధ్యక్ష పదవిపై గత కొంత కాలంగా నేతలు ఒక్కొక్కరు ఒక్కోమాట మాట్లాడుతున్నారు. కాగా జాతీయ అధ్యక్షుడిగా ఉన్న నడ్డాను కేంద్ర మంత్రి పదవిలో తీసుకున్నారు. ఈ క్రమంలో జాతీయ అధ్యక్షుడి ఎంపిక చేసిన తరువాత రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు వచ్చే అవకాశం ఉందన్న వాదన మరోవైపు వినిపిస్తుంది. కొత్త అధ్యక్షుడి ఎంపిక తరువాతే అన్న వాదన తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాను రెండు బాధ్యతలు చేయలేనని అధ్యక్ష బాధ్యతలను కొత్తవారికి ఇవ్వాలని కోరిన సంగతి >>2



## ఛత్తీస్‌గఢ్ కరెంట్‌తో రూ.2 వేలకోట్ల నష్టం

### ఆరేళ్లవుతున్నా కొలిక్కి రాని వ్యవహారం

### జాతీయ అప్పిలేట్‌లో టిజి డిస్కంల పిటిషన్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సరఫరా చేసే విషయంలో జరిగిన జాప్యం, ఫలితంగా రాష్ట్రానికి జరిగిన ఆర్థిక నష్టంపై జాతీయ అప్పిలేట్ ట్రైబ్యునల్ వేసిన పిటీషన్ ఏళ్లతరబడి కావస్తున్నా అది ఇంత వరకూ తేలకుండా పెండింగ్ లోనే ఉండిపోయింది. 2018లో డిస్కంలు వేసిన ఈ పిటీషన్ ఆరేళ్లు అయినా దానికి అతీగతీ లేకుండా పోయింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్‌సంస్థ చేసుకున్న ఒప్పందాలుఅమలులో చూపిన నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) భారీగా నష్టపోయాయి. ఒప్పందం ప్రకారం సకాలంలో కరెంట్ సరఫరా చేయకపోవడంతో డిస్కంలకు దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు విద్యుత్ సంస్థల అంచనా. 2012 కల్లా నిర్మాణం పనులు పూర్తి అయ్యే మార్వా విద్యుత్ ప్లాంట్ నుండి కరెంట్ సరఫరా చేసేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం 2014లో తెలంగాణతో ఒప్పందం చేసుకుంది. అయితే మార్వా ప్లాంట్ నిర్మాణం దాదాపు సంవత్సరాల పాటు జాప్యం కావడంతో దాదాపు రెండు సంవత్సరాల పాటు విద్యుత్ సరఫరా చేయలేదు. పైగా 40శాతం పెరిగిన నిర్మాణ వ్యయ పెరిగి ఆ భారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలపై పడింది. ఈప్లాంట్ నిర్మాణానికి సంబంధించిఅంచనావ్యయం 6,317.70 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. కానీ నిర్మాణం పనులు జాప్యం కావడంతో అంచనా వ్యయం దాదాపు 2,700 కోట్ల రూపాయల మేర పెరిగింది. దీంతో మార్వా విద్యుత్ ప్లాంట్ నిర్మాణ వ్యయం 6,317.70 కోట్ల >>2



# ఓఆర్ఆర్ టెండర్ల రద్దు అటకెక్కినట్లేనా?

### హెచ్ఎండిఎ ఆదాయానికి భారీగా నష్టం

### ఔటర్‌పై పెరుగుతున్న వాహనాల సంఖ్య

### వచ్చే పదేళ్లలోనే రూ.15 వేలకోట్లకు పైగా ఆదాయం

### ఇప్పటికే సిఎంకి నివేదిక?

### ఆదేశాల కోసం ఎదురు చూస్తున్న అధికారులు

**హైదరాబాద్, 'జూన్ 30 ప్రభాతవార్త:** హెచ్ఎండిఎకు ఆదాయ మార్గాలు అన్ని మూసుకుపోయాయి. రావాల్సిన ఆదాయం ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ప్రాజెక్టులు అన్ని పెండింగ్‌లో పడిపోతున్నాయి. గతంలో భూములు అమ్మకం ద్వారా కొంత మొత్తం, టోల్ వసూళ్లు, ఇతర హోటళ్లు, పర్యాటక ప్రాంతాల ద్వారా భారీగా ఆదాయం వచ్చేంది. ప్రస్తుత పరిస్థితుల్లో వచ్చే మొత్తాలు జీతాలకు సరిపోని పరిస్థితి నెలకొంది. హెచ్ఎండిఎ ప్రధాన ఆదాయ వనరులు అయిన ఔటర్‌రింగ్ రోడ్డు సైతం చేయి దాటిపోయింది. అయితే నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు టోల్ వసూలుకు సంబంధించిన టోల్ టెండర్లు రద్దు చేస్తారా? సదరు సంస్థనే కొనసాగిస్తారా? అన్న విషయంపై స్పష్టత కొరవడింది. తాము అధికారంలోకి వచ్చిన తరువాత టెండర్లను దర్దు చేస్తామని అప్పటి టిపిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు సిఎంగా రేవంత్‌రెడ్డి ఉన్నారు. అయితే ఈ ఔటర్‌రింగ్ రోడ్డుటెండర్లపై ఎలాంటి నిర్ణయంతీసుకుంటారన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా >>2



లండన్‌లోని స్వామినారాయణ్ ఆలయాన్ని సందర్శించిన బ్రిటన్ ప్రధాని దంపతులు రిషి సునాక్, అక్షతామూర్తి

## 'కమల'దళాలమధ్య'వార్'!

>> తెలిసింది. ఈ విషయంపై అధ్యక్ష ఎంపికపై కొంత కాలంగా చర్చ జరుగుతుంది. కేంద్ర మంత్రి పదవులు ఆశించి భంగపడిన వారు అధ్యక్షపీఠంవైపు దృష్టిసారించారు. ఈ క్రమంలో పార్టీలోని నేతలు మాటలు తూటాల్లా బయటకు వస్తున్నాయి. గత కొంత కాలం క్రితం రాజాసింగ్ వీడియో, ఈటల వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌వైపే అధ్యక్ష పీఠం మొగ్గుచూపుతున్న తరుణంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. పార్టీ అధ్యక్షుడు ఫైటర్‌గా ఉండాలని రాజాసింగ్ అభిప్రాయపడితే దమ్మున్న వాడు ఉంటే సరిపోతుందని ఈటల వ్యాఖ్యానించారు. మరోవైపు పార్టీలోకి ఎప్పుడు వచ్చామని కాదు, బాధ్యతలునిర్వహించే సామర్థ్యం ఉండాలంటూ రఘునందన్‌రావు అభిప్రాయపడుతున్నారని సమాచారం.

కాగా పార్టీ కొత్త, పాత నేతల మధ్య పంచాయతీ కొనసాగుతుంది. బిజెపిలో మొదటి నుంచి ఉన్న నేతలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కానీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు బిజెపిఎల్‌పి నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధ్యక్షత పదవికి బిసి నేతను కొనసాగిస్తారనే ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్ష పదవి బిసి వర్గానికి దక్కే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి పదవి ఆశించి భంగపడిన ఈటల రాజేందర్‌కే అధ్యక్షుగా నియమించే అవకాశం ఉంది. అంతేకాకుండా బిసికి చెందిన ధర్మపురి అరవింద్ సైతం పోటీపడుతున్నారు. ఈ క్రమంలో అధ్యక్ష పదవి విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. ఈనేపథ్యక్షంలో అధ్యక్షపదవి విషయంలో మరింత జాప్యం అయ్యే అవకాశం ఉందని పార్టీ నేతలు అంటున్నారు.

## విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు రేవంత్ కుట్ర: జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్30:** విద్యుత్ బిల్లుల వసూలును ప్రైవేటు కంపెనీలకు అప్పగించే విధంగా రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయాలు తీసుకోబోతున్నదని,విద్యుత్ బిల్లుల వసూలును ఆదానీకి అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రైవేటు వ్యక్తులు విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా పాతబస్తీని ఎంచుకున్నారు. కానీ అది అక్కడికే పరిమితం కాదు, రాష్ట్రం మొత్తం విద్యుత్ బిల్లుల వసూలు ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరన చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. ఇలాగే చేస్తే రాబోయే రోజుల్లో విద్యుత్ సబ్సిడీలు,రైతులకు ఉచిత కరెంట్ ఇక రాష్ట్రంలో ఉండవన్నారు. రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడతారని, గతంలో కెసిఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినా విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పు చెప్పడాన్ని కెసిఆర్ అంగీకరించలేదన్నారు. మోడీ కనుసన్నల్లో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ,ఆదానీ విధానాలను తెలంగాణలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సంస్థ ప్రజల ఆస్తి, దీన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్తున్నారన్నారు. పాత బస్తీలో 45 శాతమే బిల్లులు వసూలు అవుతున్నాయని అందుకే ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు రేవంత్ చెప్పారని, ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించే విధంగా ఆయన చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

## సిఎం రేవంత్‌తో కేంద్ర మంత్రి పీయూష్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్‌గోయల్ ఆదివారం సాయంత్రం వెళ్లారు. హైదరాబాద్ వచ్చిన పీయూష్ గోయల్‌ను తన నివాసానికి సిఎం రేవంత్ ఆహ్వానించారు. సిఎం రేవంత్‌రెడ్డితో కేంద్ర మంత్రి పీయుష్‌గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. భేటీలో మంత్రి శ్రీధర్‌బాబు, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సిఎం రేవంత్‌రెడ్డి చర్చించారు.

## కొత్త నేర చట్టాలు నేటి నుంచి

>> స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు దర్యాప్తును పటిష్టంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీనితోపాటు సాక్ష్యాలను తారుమారుచేయడాన్ని నిరోధించేందుకు నేరంజరిగినప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా విడియో చిత్రించాలి. చిన్నారులు మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తుచేయాలని కొత్తచట్టాలు పేర్కొంటున్నాయి. పిల్లలు,మహిలలపై నేరాల్లో బాధితులకు చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్యసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది చట్టం ఉద్దేశ్యం. ఆన్‌లైన్‌లోనే సమన్లూరీచేయడం, తద్వారా పేపర్‌వర్క్‌ను తగ్గించి అన్ని భాగస్వామ్య పక్షాలమధ్య సమాచారం అందించేలా ఈచట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మహిళామేజిస్ట్రేట్‌ముందునమోదుచేయాల్సి ఉంటుంది. వారులేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచాలి. కేసు విచారణలో అనవసర జాప్యం నివారించడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరుచేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారం దృష్టిలో ఉంచుకుని సాక్షుల పరిరక్షణ పథకం అన్ని రాష్ట్రాలు విధిగా అమలుచేయాలి. అత్యాచారంనేరాల్లో కేసులబాధితురాలి వాంగూనమలాన్ని ఆడియో,విడియో ద్వారా పోలీసులు వాంగ్మూలం నమోదుచేయాలి. మహిళలు దివాగ్యంగులు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతోపాటు 15 ఏళ్లలోపు పిల్లలు 60 ఏళ్లకంటేఎ క్కువ వయసున్న వారు పోలీస్‌స్టేషన్‌కువెళ్లడంనుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్నచోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్పనేరాలకు సంబంధించి నేరస్తులకు సమాజసేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలు తెలుసుకోవడంతోపాటు సామాజికబాధ్యతను పెంపొందించేవిధంగా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే లక్ష్యంతో ఆనాటి ఐపిసి,సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలస్థానంలో భారతీయ న్యాయసంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

## అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి..

>> మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ కొత్త ప్రచారాన్ని చేపట్టారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. అమ్మ పేరుతో తాను ఒక మొక్కను నాటానని.. మీరు కూడా తల్లి పేరుతో మొక్కను నాటంటి అని సూచించారు.
గత మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరిలో మాట్లాడిన ప్రధాని మోడీ.. అప్పుడు చెప్పినట్లుగా మళ్లీ మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని.. తాము దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో రుతుపవనాల రాకతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలలపాటు ఆగిపోయిందని తెలిపారు. కానీ మన్ కీ బాత్ లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోందని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలలు ప్రపంచంలోనే చాలా పెద్దవని.. సుమారు 65 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. జూన్ 30 చాలా ప్రాధాన్యం ఉన్న రోజు అని.. మన గిరిజన సోదర సోదరీమణులు 'హల్ దివస్'గా జరుపుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు అని.. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజల కోసం తీవ్రమైన పోరాటం చేశారని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శ చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. 'చీర్ 4 భారత్' హ్యాష్ ట్యాగ్‌తో ఆటగాళ్లను ప్రజలు ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు.

## ఆర్మీచీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది

>> కార్యకలాపాలలో బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలుచేపట్టారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు తగ్గించే వ్యూహాలు అమలుచేసారు. భారత సైన్యం అత్యాధునిక ఆయుధాలతో ఆధునీకరించేందుకు కృషిచేసారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయినసునీతా ద్వివేదిని ఆయన వివాహంచేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారులకోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా పదవీవిరమణచేసిన ఆర్మీచీఫ్ ఝనరల్ మనోజ్‌పాండే కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఆర్మీచీఫ్ అయిన మొదటిఅధికారి.ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వవిద్యార్థి. జనరల్‌పాండే 1982డిసెంబరులో కార్ప్స్ ఆఫ్ంజనీర్స్‌లో నియమితుడయ్యాడు. జమ్ముకాశ్మీర్‌లోని లైన్ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్ వాలా సెక్టార్‌లోఆపరేషన్‌పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.



మన్‌కీ బాత్ కార్యక్రమంలో పధాని మోడీ ప్రసంగాన్ని ఆదివారం న్యూఢిల్లీలో రేడియోలో వింటున్న కేంద్ర మంత్రి జెపి నడ్డా తదితరులు

## ఓఆర్ఆర్ టెండర్ల రద్దు అటకెక్కినట్లేనా?

>> మారింది. ప్రైవేటు సంస్థకు ఇచ్చిన టెండర్లను రద్దు చేస్తారా? కొనసాగిస్తారా? తేలడం లేదు. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్డు టెండరుతో పాటు నిర్వహణకు సంబంధించిన టెండర్లను రద్దు చేస్తే హెచ్ఎండిఎకు భారీ ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రికి హెచ్ఎండిఎ అధికారులు ఒక నివేదిక ఇచ్చినట్లు తెలిసిందే. సొంతంగా నిర్వహిస్తేనే భారీగా వస్తుందని అధికారులు నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన టెండరును ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్ దక్కించుకుంది. అయితే ఈ టెండరును రద్దు చేయాల్సిందేనని, హెచ్ఎండిఎ నిర్వహిస్తే భారీగా వస్తుందని అప్పటి కాంగ్రెస్ నేత, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సైతం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కానీ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవేవి పట్టించుకోకుండా ఐఆర్‌బికి అప్పగించింది. ఏకమొత్తంలో 30 సంవత్సరాలుగా రూ.7380కోట్లకు కేటాయించింది. అయితే చాలా తక్కువ మొత్తం ప్రస్తుతం ఇటీవల అధికారులు ఒక నివేదికను ముఖ్యమంత్రికి అందించారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డుపై ట్రాఫిక్, వచ్చే పది సంవత్సరాల వాహనాలను అంచనా వేసిన అధికారులు వచ్చే పది సంవత్సరాలలో రూ.15వేలకోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని అంటున్నారు. ప్రతి యేటా 5శాతం చొప్పున టోల్ మొత్తాలను పెంచుతున్నారు. ఈ క్రమంలో ఆదాయం భారీగా వచ్చే అవకాశం ఉంది. దాదాపు రూ.25వేల నుంచి రూ.30వేల కోట్ల రూపాయల వరకు 30వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తూ నివేదికను అందించారు. ఔటర్ టోల్ వసూలు, నిర్వహణను 2053 వరకు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా నిర్వహించనుంది. 158 కిలోమీటర్ల పొడువునా ఔటర్ నిర్వహణ బాధ్యత సైతం చూడనుంది.
ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ వసూలు టోల్ ఏకమొత్తంలో ఐఆర్‌బి సంస్థ రూ.7380కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది. అయితే సంవత్సరానికి రూ.246కోట్లు మాత్రమే. అంటే ప్రస్తుతం వస్తున్న టోల్ మొత్తం రూ.150 నుంచి రూ.200కోట్ల మేర తక్కువగా చెల్లించింది. ప్రస్తుతం టోల్ రూపంలో రూ.450కోట్ల రూపాయల వరకు వస్తుంది. ఈ క్రమంలో ప్రతి సంత్సరం ఐదు శాతం పెంచుకుంటూ పోయినా పది సంవత్సరాలలో టోల్‌మొత్తం 50శాతం మేర పెరుగుతుంది. అంటే వచ్చే పది సంవత్సరాలలో సంవత్సరానికి రూ.1000కోట్ల రూపాయల మేర ఆదాయం వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ క్రమంలో రూ.30వేల కోట్ల రూపాయల టెండర్లను సంస్థ రూ.7380కోట్లకు దక్కించుకుందని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా హెచ్ఎండిఎ ఆదాయానికి భారీగా గండిపడింది. ప్రస్తుతం హెచ్ఎండిఎ వేల కోట్ల ప్రాజెక్టులు నిధులు లేక ఆగిపోయాయి. అంతేకాకుండా ఇప్పటికే పలు బ్యాంకుల నుంచి తీసుకున్న వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఔటర్ టెండర్‌ల ద్వారా భారీగా నష్టం వస్తుంది. ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించిన టెండర్‌లను రద్దు చేస్తే హెచ్ఎండిఎకు భారీగా ఆదాయం వచ్చేఅవకాశం ఉంది. ఈ విషయంలో ఇప్పటికే ముఖ్యమంత్రికి అధికారులు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. పురపాలకశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రి వద్దనే ఉంది. ప్రస్తుతం ఔటర్‌పై వాహనాల సంఖ్య, గడిచిన ఐదు సంవత్సరాలుగా వాహనాలు, వస్తున్న ఆదాయం పూర్తివివరాలతో కూడిన నివేదికను సైతం సిఎంకు అధికారులకు అందించినట్లు తెలిసింది. ఈ క్రమంలో టెండర్లు రద్దు చేసి సొంతగా నిర్వహించడం ద్వారా భారీగా ఆదాయం వస్తుందని అంటున్నారు. అంతేకాకుండా ఔటర్‌పై ప్రతి యేటా వాహనాల సంఖ్య పెరుగుతూ ఉందన్నారు. టోల్‌ను ప్రతి యేటా ఐదు శాతం పెంచుకునే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లు రద్దు చేస్తేనే హెచ్ఎండిఎతో పాటు ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. అయితే దీనిపై ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది : 01-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి ఉ.10.26,
అశ్వని ఉ.6.25, భరణి తె.5.27
వర్జ్యం మ.3.38-5.10
దు.ము.12.45-1.38, 2) మ.3.23-4.16
శుభసమయం : ఉ.9.00-9.40,
2) 5.30-6.20
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** కొత్త వ్యక్తులు పరి చయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**సింహం :** సంతానం నాకు నూతన ఉద్యోగ లాభం పొందుతారు. యత్న కార్యసిద్ధి.

**కన్య :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. శ్రమ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**వృశ్చికం:** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఛత్తీస్‌గఢ్ కరెంట్‌తో రూ.2 వేలకోట్ల నష్టం

>> రూపాయల నుండి 8,999.43 కోట్ల రూపాయలకు భారీగా పెరిగింది. ఈ మేరకు వీటి వివరాలతో ఛత్తీస్‌గఢ్‌లని సంబంధిత విద్యుత్ ఉత్పత్తి సంస్థ అక్కడి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్‌లో 2018ల పిటిషన్ వేసింది. ఈ నేపథ్యంలో ఒక్కో యూనిట్‌కు 1.39 రూపాయల చొప్పున ఇంధన ఛార్జీని తెలంగాణ డిస్కంల నుండి వసూలు చేయాలని అక్కడి కమిషన్ తీర్పు చెప్పింది. అంతేకాకుండా 40 శాతం పెరిగిన నిర్మాణ వ్యయం 2,994.54 కోట్ల రూపాయలకు 95 శాతం వడ్డీని కూడా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలే భరించాలని స్పష్టం చేసింది. వీటన్నింటిపై తెలంగాణ డిస్కంలు 2018లో జాతీయ విద్యుత్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో అప్పీలు చేశాయి. నిర్మాణం వ్యయం తమకు సంబంధం లేకపోయినా ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ పెరిగిన వ్యయం, వడ్డీ, యూనిట్లు రేటు పెంపు ఇటువంటి వాటితో తమపై అన్యాయంగా 2,574 కోట్ల రూపాయల మేర అదనపు భారం వేసిందని ఆ పిటీషన్‌లో వివరాలు, ఒప్పందాలు, ఆధారాలతో సహా దాఖలు చేశాయి. అయినా ఆ పిటీషన్‌పై ఇంత వరకూ విచారణ పూర్తి కాకపోవడం విశేషం. ఈ పరిస్థితుల్లో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాలపై ప్రస్తుత నరశింహారెడ్డి కమిషన్ తన విచారణ నివేదికలో ఎటువంటి సిఫార్సులు చేస్తుందనేది చర్చనీయాంశమైంది.

## తెలంగాణలో 'పవన్ ఫార్ములా'!

>> పవన్ కూడా స్వయంగా పాల్గొంటున్నారు. కాగా, తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం రాబోయే రోజుల్లో పార్టీ కార్యచరణపై నేతలకు పవన్ కల్యాన్ దిశానిర్దేశం చేశారని సమాచారం. ఏపీలో జగన్ ప్రభుత్వంపై పోరాటం చేసి వైసీపీని గద్దె దించిన పవన్ కల్యాణ్ తెలంగాణలోనూ ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టనున్నారని తెలుస్తోంది.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 965422
2nd Prize Rs.7000/- 26120
3rd Prize Rs.3500/-
01630 08044 26013 44528 45501
51034 51460 63937 88763 94836
4th Prize Rs.200/-
0320 1404 1490 3299 4847 5229 6526
7763 7952 9961
5th Prize Rs.100/-
0563 0727 2998 3986 4311 4878 7295
7829 7830 8506
6th Prize Rs.50/-
0020 1246 3080 4864 5735 7519 9065
0105 1325 3120 4901 5747 7549 9102
0148 1533 3489 4936 5803 7705 9139
0209 1581 3551 5010 5858 7727 9219
0313 1594 3554 5019 5932 7816 9247
0346 1752 3675 5031 6127 7974 9545
0447 1784 3743 5139 6244 8079 9568
0499 1970 3882 5445 6506 8133 9612
0525 2074 3947 5465 7009 8402 9706
0560 2112 4262 5488 7098 8432 9837
0944 2139 4263 5503 7158 8434
1108 2310 4302 5541 7234 8666
1146 2336 4352 5558 7366 8738
1154 2464 4830 5563 7400 8986
1187 2610 4831 5575 7420 9031

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 215314
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
16239 21028 22784 27801 28131
59033 73346 73579 78708 99991
4th Prize Rs.200/-
0091 0863 2661 3313 3979 4051 4808
5960 6872 8832
5th Prize Rs.100/-
0674 1747 3706 5240 5381 8500 8949
9492 9624 9760
6th Prize Rs.50/-
0279 2347 3870 4920 6085 7585 9287
0320 2465 3927 5007 6113 7871 9289
0621 2507 4128 5110 6270 7910 9297
0700 2605 4201 5337 6302 8079 9362
0740 2675 4309 5366 6387 8143 9363
0783 2683 4355 5371 6533 8303 9453
0940 2706 4452 5442 6550 8658 9579
1203 2766 4471 5519 6558 8786 9630
1614 3056 4489 5712 6635 8811 9769
1907 3058 4497 5807 6846 8921 9858
1968 3198 4624 5832 6900 9038
1975 3375 4664 5839 6946 9081
1994 3402 4669 5846 7197 9169
2058 3763 4722 5974 7425 9201
2188 3865 4738 6007 7428 9277

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 481599
2nd Prize Rs.7000/- 25455
3rd Prize Rs.3500/-
01131 06149 20957 58962 60697
74493 76711 79025 83057 92321
4th Prize Rs.200/-
0201 0438 2326 2445 2723 3588 3732
4023 5790 8942
5th Prize Rs.100/-
1043 2142 2800 2929 3268 3915 6028
6678 6932 9233
6th Prize Rs.50/-
0053 1238 2518 3807 5687 7581 8878
0055 1242 2588 3853 5731 7660 8906
0061 1275 2812 3993 5763 7953 8937
0273 1287 2825 4092 6118 7977 9069
0304 1311 2882 4116 6328 7994 9226
0306 1428 2930 4131 6437 8127 9231
0500 1538 3014 4167 6640 8187 9320
0564 1575 3200 4256 6702 8242 9402
0580 1775 3287 4289 6800 8286 9508
0609 1882 3303 4312 6851 8331 9908
0777 2044 3477 4708 6900 8411
0839 2094 3564 4888 7061 8695
0873 2139 3605 5032 7396 8725
0893 2340 3651 5447 7469 8766
1166 2371 3704 5496 7564 8796

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 761650
2nd Prize Rs.7000/- 05452
3rd Prize Rs.3500/-
09486 18806 31157 40980 49494
72155 86504 88417 91081 93336
4th Prize Rs.200/-
0776 1380 1938 2844 5934 6060 6349
6373 7596 8306
5th Prize Rs.100/-
1376 1618 2561 3291 5548 8113 8180
8434 8467 9225
6th Prize Rs.50/-
0046 1742 3307 4419 6259 7637 8861
0080 1748 3380 4581 6299 7768 8954
0182 1815 3648 4739 6379 7777 8962
0464 1823 3684 4843 6387 7828 9036
0600 1922 3743 4897 6576 7920 9040
0768 1963 3808 5062 6632 8002 9205
0824 1969 3862 5445 6822 8222 9228
1108 2001 3871 5462 6884 8227 9518
1170 2021 3890 5464 6933 8405 9553
1191 2048 4062 5519 6938 8408 9733
1198 2297 4177 5576 7033 8450
1253 2457 4213 5705 7094 8461
1540 2684 4288 5744 7341 8615
1562 2910 4331 5849 7448 8680
1666 3058 4385 6088 7612 8696

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131147
2nd Prize Rs.7000/- 03101
3rd Prize Rs.3500/-
31056 33048 47560 47679 67497
71428 73170 76415 93251 94152
4th Prize Rs.200/-
0281 3355 3506 4368 5498 5802 6091
6576 8634 8655
5th Prize Rs.100/-
1152 1162 2769 5763 5936 6652 8846
8888 9235 9306
6th Prize Rs.50/-
0016 1385 2842 4340 5693 7399 8897
0053 1429 2854 4412 5808 7507 8941
0107 1441 2878 4534 6193 7569 8994
0120 1486 3238 4566 6210 7596 9356
0381 1616 3380 4752 6222 7707 9377
0501 1806 3425 4812 6477 7741 9600
0541 1846 3569 4933 6587 7983 9617
0581 2072 3657 5053 6605 8076 9743
0713 2145 3794 5149 6619 8135 9752
0770 2293 3864 5153 6713 8406 9975
0816 2370 3867 5352 6865 8589
0835 2507 3955 5408 7017 8728
0902 2528 4018 5410 7147 8765
1189 2649 4116 5524 7225 8766
1269 2714 4337 5562 7275 8814

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 647742
2nd Prize Rs.7000/- 20742
3rd Prize Rs.3500/-
06664 12467 15545 40778 65315
66539 72830 82129 92927 97791
4th Prize Rs.200/-
0307 1817 2083 5214 5409 6514 6963
7445 7929 9681
5th Prize Rs.100/-
0857 2791 2866 4308 5455 5459 6577
8323 8953 9252
6th Prize Rs.50/-
0359 1935 3453 5172 6544 7795 9357
0614 1965 3547 5203 6886 7796 9438
0674 2175 3566 5338 6903 8173 9476
0846 2359 3650 5444 6969 8250 9590
1031 2488 3758 5561 6997 8383 9654
1119 2599 3811 5569 7075 8417 9706
1139 2616 4055 5630 7129 8580 9784
1338 2699 4072 5719 7201 8595 9889
1448 2722 4083 6034 7277 8728 9976
1473 2731 4217 6065 7338 9158 9989
1554 2924 4496 6069 7522 9170
1625 2938 4509 6241 7544 9186
1754 3091 4625 6269 7663 9268
1861 3329 4749 6475 7759 9270
1889 3363 4855 6509 7794 9297

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 529755
2nd Prize Rs.7000/- 11399
3rd Prize Rs.3500/-
06687 09546 20141 21283 21689
39563 49843 75288 80546 97002
4th Prize Rs.200/-
0121 0244 1524 1945 5304 5641 7064
8708 9245 9405
5th Prize Rs.100/-
1943 2196 5055 5136 5661 6630 6885
6917 7071 8892
6th Prize Rs.50/-
0083 0876 2837 5070 6324 7968 9229
0129 0916 2844 5208 6525 8016 9247
0140 0924 2974 5237 6619 8081 9469
0172 0995 3471 5261 6708 8330 9483
0275 1057 3537 5263 6857 8594 9486
0336 1081 3566 5394 6882 8789 9570
0353 1105 3610 5478 6908 8801 9571
0408 1234 3839 5548 7003 8851 9590
0554 1381 4003 5554 7334 8877 9744
0581 1447 4351 5739 7370 8978 9781
0687 1604 4448 5952 7373 9020
0748 1835 4702 5974 7386 9102
0750 2209 4908 5984 7415 9116
0761 2453 5038 6121 7733 9203
0830 2470 5046 6266 7915 9228

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 893248
2nd Prize Rs.7000/- 75081
3rd Prize Rs.3500/-
01992 18100 33288 44757 63999
75307 85944 87682 90630 96180
4th Prize Rs.200/-
1480 2875 4978 5174 5699 6049 6495
6754 8360 9883
5th Prize Rs.100/-
1263 2692 2788 4431 4884 4900 5303
5327 6099 7959
6th Prize Rs.50/-
0009 1462 3106 4396 5763 7914 9588
0155 1504 3153 4408 5912 8018 9621
0204 1610 3366 4465 6164 8201 9678
0290 1620 3630 4485 6250 8328 9687
0355 1974 3700 4658 6268 8420 9741
0484 2305 3711 4855 6371 8722 9752
0566 2407 3910 4958 6406 8770 9777
0647 2569 3914 4970 6480 8835 9782
0727 2596 3966 5152 6537 9036 9823
0998 2614 4033 5315 6540 9275 9845
1020 2838 4129 5422 6749 9364
1059 2867 4141 5531 7082 9375
1089 2914 4214 5551 7596 9444
1124 2988 4300 5707 7624 9481
1132 3041 4356 5756 7686 9547

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 624897
2nd Prize Rs.7000/- 54815
3rd Prize Rs.3500/-
21223 39780 41261 49018 49238
61483 69353 72339 93807 98609
4th Prize Rs.200/-
3715 5217 5943 6298 6637 7043 8262
8381 8386 8416
5th Prize Rs.100/-
0139 0155 0393 1510 2359 3306 5467
5979 9728 9913
6th Prize Rs.50/-
0006 1845 3201 4279 6296 7620 9239
0116 1965 3433 4490 6300 7693 9309
0211 2121 3475 4557 6622 7708 9349
0212 2178 3505 4623 6691 7907 9418
0333 2180 3514 4754 6827 8086 9616
0517 2203 3594 4862 6906 8323 9631
0687 2226 3730 5427 7010 8373 9670
0782 2255 3854 5524 7018 8478 9678
1137 2277 3990 5623 7079 8570 9743
1166 2348 4035 5625 7285 8608 9945
1282 2387 4086 5641 7299 8653
1473 2428 4103 5696 7308 8691
1509 2660 4139 5751 7450 8922
1723 3116 4208 6019 7480 9156
1735 3187 4211 6268 7598 9191

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 948423
2nd Prize Rs.7000/- 65362
3rd Prize Rs.3500/-
10845 15375 21370 29181 34930
46599 48915 50446 71531 84605
4th Prize Rs.200/-
1571 1987 2472 2862 3153 3495 3726
5940 6417 9687
5th Prize Rs.100/-
0770 0801 4092 4178 4728 5525 5634
6852 7447 7558
6th Prize Rs.50/-
0066 1648 3472 4091 6354 7688 8955
0117 1665 3504 4210 6572 7743 9007
0242 1692 3525 4347 6729 7861 9038
0294 1986 3616 4552 6735 7948 9047
0431 2128 3682 4972 6766 8022 9536
0684 2254 3720 5223 6868 8077 9597
0776 2326 3758 5254 6899 8260 9696
0945 2438 3820 5366 6961 8443 9798
1029 2724 3821 5419 7055 8476 9850
1038 2732 3896 5432 7188 8534 9909
1164 3201 3955 5460 7418 8538
1262 3216 3961 5558 7530 8611
1278 3297 4008 5885 7532 8640
1445 3329 4027 5929 7589 8686
1514 3393 4087 6300 7596 8841

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 672805
2nd Prize Rs.7000/- 94220
3rd Prize Rs.3500/-
15697 26114 26631 37178 37748
48672 59263 61263 72272 83341
4th Prize Rs.200/-
0637 0893 1357 1953 2533 3248 4760
6172 7719 8288
5th Prize Rs.100/-
0276 0612 1792 3007 5965 6283 6960
6977 8754 9785
6th Prize Rs.50/-
0022 1701 2666 4597 5416 7271 8918
0220 1828 2769 4787 5586 7395 8986
0407 1878 2829 4796 5696 7739 9064
0544 1902 3066 4825 5940 7801 9077
0680 1979 3099 4828 6041 7834 9153
0785 2125 3408 4849 6242 7971 9166
0827 2135 3538 4937 6280 7991 9292
0892 2165 3652 5005 6332 8048 9752
0974 2242 3697 5053 6406 8183 9825
1222 2269 3767 5130 6850 8231 9951
1226 2368 3794 5282 6873 8313
1498 2369 3828 5349 6981 8400
1563 2421 4030 5376 6997 8638
1627 2534 4470 5385 7108 8787
1675 2549 4535 5404 7198 8838

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 371338
2nd Prize Rs.7000/- 82437
3rd Prize Rs.3500/-
14640 25258 36265 36795 47680
58564 69535 71371 82599 93790
4th Prize Rs.200/-
0879 1562 2156 2362 3322 3595 4374
4445 4698 5074
5th Prize Rs.100/-
0517 0713 0759 3383 4038 6814 7012
7045 7198 9331
6th Prize Rs.50/-
0047 1782 3293 4686 5867 7095 9014
0155 1995 3386 4754 5913 7103 9114
0243 2040 3698 4945 5920 7507 9379
0309 2088 3708 5064 5947 7599 9462
0619 2169 3827 5078 6161 7713 9506
0789 2274 3857 5093 6320 7935 9528
0793 2317 3959 5195 6359 8006 9534
0802 2406 3998 5321 6601 8134 9751
1007 2412 4076 5394 6620 8165 9791
1014 2444 4105 5513 6702 8211 9905
1039 2563 4177 5594 6746 8425
1239 2616 4229 5605 6748 8592
1439 2739 4263 5655 6774 8623
1558 2775 4323 5747 6912 8842
1700 3173 4639 5807 6928 8864

## ఎపి సిఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయమిశ్రా

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నిమమిస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్రం ఆర్థికశాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఏపీ సర్వీసుకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసారు. ముఖ్యమంత్రి రాసిన లేఖపై డీవోపీటీ స్పందించింది. కార్తికేయ మిశ్రాను ఏపీ క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వంలో సీఎంవోలో పనిచేసిన ఉన్నత అధికార యంత్రాంగాన్ని కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం, జీఏడీకి అప్పగించడం చేసింది. ఆయా స్థానాల్లో నూతన అధికారులను నియమిస్తుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమించారు.

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చీఫ్ సెక్రటరీగా టివిఎన్ ప్రసాద్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ చీఫ్ సెక్రటరీగా టివిఎన్‌ప్రసాద్‌ను నియమిస్తూ హర్యాన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా టివిఎన్ఎస్ ప్రసాద్ 1988 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారితో పాటు తెలుగువారే కావడం గమనార్హం.
అంతేకాకుండా టివిఎన్‌ప్రసాద్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఇద్దరు తెలుగువాళ్లే, వీరి నివాసాలు ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉండటం గమనార్హం.



## వర్షాలు, వరదలతో సతమతం అవుతున్న ఉత్తరభారతం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ఉత్తరభారతంలో పలుప్రాంతాల్లోకుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వాహనాలు ఎక్కడికక్కడ వర్షపునీటిలో నిలిచిపోయాయి. వచ్చే నాలుగైదురోజుల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. వరుస వర్షాలతో జలమయమైన ఢిల్లీలో మొత్తం 11 మంది చనిపోయారు. తాజాగా బాదలీ ప్రాంత అండర్‌పాస్‌వద్ద నిలిచిననీటమునిగి ఇద్దరు బాలురు మృతిచెందారు. వోఖలా అండర్‌పాస్ నీటిలో స్కూటీతో చిక్కుకుపోయి దిగ్విజయ్‌కుమార్ చౌదరి 60 అనే వ్యక్తి మృతిచెందాడు. ముందురోజు వసంత్‌విహార్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న గోడ కూలి దానికింద చిక్కుకుపోయిన ముగ్గురు కార్మికుల మృతదేహాలను వెలికితీసారు. ఢిల్లీనగరానికి ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. హిమాచ్‌ప్రదేశ్‌లో కూడా అధికారులు ఆరెంజ్ అలర్ట్ చేసారు. భారీ వర్షాలకు కాంగ్డా కులు, సోలన్ జిల్లాల్లోరహదారులను మూసివేసారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ వరద సూఖీ నదిలో పలు కార్లు కొట్టుకుపోయాయి. అస్సాంలో వరదలపరిస్థితి మరింత దారుణంగా ఉంది. దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 1.33 లక్షలమంది వరదలతో సతమతం అవుతున్నారని అధికారులు ప్రకటించారు.

# ఓ విజన్ కలిగిన 'మహానేత' వెంకయ్యనాయుడు

### ప్రశంసించిన ప్రధాని మోడీ
### వెంకయ్య జీవిత విశేషాలపై మూడు పుస్తకాలను వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని
### రాజకీయాలకు దూరం.. దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటా: వెంకయ్య




**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతం నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఉన్నత స్థాయికి చేరుకున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జీవితం ఓ విజన్‌తో కలిసి ఉంటుందని భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. వెంకయ్య నాయకుడు జీవిత విశేషాలతో కుడిన పుస్తకాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం ఆవిష్కరించారు. వెంకయ్యనాయుడు 'ఏ లైఫ్ ఇన్ సర్వీస్' జీవన ప్రస్థానం, 13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఐదేళ్ల ప్రయాణంపై సెలబ్రేటింగ్ భారత్, జీవన చిత్రమాలికతో కుడిన 'మహానేత' పుస్తకాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. జులై 1వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఐటి కారిడార్ పరిధిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ఈ పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ జూలై 1వ తేదీన వెంకయ్య నాయుడు పుట్టిన రోజు సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు. తన సహచరుడి పుట్టిన రోజు సందర్భంగా పుస్తకాల ఆవిష్కరణ చేయడం సంతోషం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి తన జీవితాన్ని ప్రారంభించిన వెంకయ్య నాయుడు తన జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. బిజెపిలో చిన్న కార్యకర్త నుంచి ప్రారంభించిన జీవితం దేశ ఉపరాష్ట్రపతి వరకు సాగిందని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి వెంకయ్యనాయుడు జైలుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం వెంకయ్యనాయుడు కట్టుబడి పనిచేశారని అన్నారు. వెంకయ్యనాయకుడు హయాంలోనే స్మార్ట్ సిటీ, స్వచ్ఛ మిషన్ వంటి ఎన్నో కార్యక్రమాలు వచ్చాయని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లేందుకు వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారని తెలిపారు. సింగల్ లైన్ కౌంటర్ ఇవ్వడంతో వెంకయ్యనాయుడు దిట్ట అని అన్నారు. వెంకయ్య నాయుడు జీవితంపై రుపొందించిన పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. వెంకయ్యనాయుడుతో సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం తనకు దక్కిందని, వేలాది మంది కార్యకర్తలు ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నారన్నారు. వెంకయ్య నాయుడు సేవలను దేశం మర్చిపోదని, ఆర్టికల్ 370 రద్దు బిల్లు మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టిన సమయంలో బిల్లు ఆమోదంలో వెంకయ్యనాయుడు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాజ్యసభ నిర్వహణలో వెంకయ్యనాయుడు అనుభవం ఎంతో ఉపయోగపడిందని, దీర్ఘకాలం ఆయన ఆరోగ్యంగా ఉండి మార్గనిర్దేశనం చేయాలని అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతు ప్రస్తుతం తాను రాజకీయాలను దురంగా ఉన్నానని, రాజకీయాలకు దురంగా ఉన్నా దేశ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. 'రిఫార్మ్, పర్మార్మ్, ట్రాన్స్ ఫార్మ్' ఈ ముదు ఇన్ఫార్మ్‌లో జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పేదరికం ఉన్నంత కాలం ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. మాతృభాషను గౌరవించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తరువాతే ఇతర భాషలను పట్టించుకోవాలని సుచించారు. మాతృభాషను కేంద్రప్రభుత్వం ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదని, కానీ ప్రభుత్వ ఆదేశాలన్ని భారతీయ భాషల్లోనే ఉండాలని అన్నారు. మాతృభాష, సోదర భాష తరువాతే ఇతర భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చట్టసభలకు ఎంపికైన వారు హుందాగా ప్రవర్తించాలని, సిద్ధాంతం నచ్చకపోతే నాయకులు పార్టీ మారవచ్చన్నారు. కానీ పార్టీ ద్వారా వచ్చిన పదవిని వదిలి వెళ్లాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు నియమావళి ఉండాలని, రాజకీయాల్లో జవాబుదారితనం తీసుకురావడానికి ప్రయత్నించాలని అన్నారు. రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం తగ్గిపోవాలని, గుణం చుసి నాయకులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశప్రజల్లో మార్పు రాకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని అన్నారు. దేశ ప్రతిష్టను నిలబెట్టాలంటే చెడుపోకడలను అడ్డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్, మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, నటుడు మురళీ మోహన్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.




## టీమిండియాకు రూ.125 కోట్ల బిసిసిఐ నజరానా

**న్యూఢిల్లీ, జూన్ 30:** సుదీర్ఘ విరామం అనంతరం టి20 ప్రపంచకప్‌ను సాధించి విశ్వవిజేతగా నిలిచిన భారత్‌జట్టుకు బిసిసిఐ భారీ నజరానా ప్రకటించింది. టీమిండియా జట్టుకు మొత్తం 125 కోట్ల రూపాయలు బహుమానం ఇస్తున్నట్లు బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రకటించారు. టి20 ప్రపంచకప్ ఫైనల్ బార్బొడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై ఏడు పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐసిసి పరంగా టి20 విజేతకు వచ్చే 20 కోట్లప్రైజ్‌మనీతోపాటు అదనంగా బిసిసిఐ టీమిండియా జట్టుసభ్యులందరికీ 125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. రోహిత్‌శర్మ నాయకత్వంలో టీమిండియా జట్టు 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలకు తగినట్లుగా విశ్వవిజేతగా నిలిచిందని జైషా అన్నారు. విమర్శలన్నింటినీ పక్కనపెట్టి అందరూ అత్యుత్తమ ప్రదర్శనచేసి భారత్‌జట్టుకు ప్రపంచకప్‌ను సాధించారన్నారు. అద్వితీయమైన ప్రతిభ, అంకితభావం, క్రీడాస్ఫూర్తిని టోర్నమెంట్ మొత్తం కనబరిచారని, అందరు ప్లేయర్లు, కోచ్‌లు, సిబ్బందికి ఈసందర్భంగాజైషా అభినందనలు తెలిపారు. రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, జసఖ్‌ప్రీత్‌బుమ్రా ఇతర క్రికెటర్లు 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చారని కొనియాడారు.



పాతబస్తీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్‌గోయల్ మొక్కలు నాటుతున్న దృశ్యం

# హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు

### ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధ్యయనం పూర్తి
### ప్రభుత్వానికి భారీగా సమకూరనున్న ఆదాయం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల మార్కెట్ విలువను పెంచడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే భూముల ధరల పెంపుపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేపట్టారు. భూముల మార్కెట్ విలువలో సవరణలు చేస్తే హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు భారీగా పెరగనున్నాయి. ఈ భూముల ధరల పెంపు సుమారు 20 నుంచి 30 శాతం మధ్య ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వ్యవసాయ భూములు, వెంచర్లు, స్థలాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించి ఆయా ప్రాంతాల వారీగా గత నెల 18 నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు అందజేశారు. కాగా, ఈ భూముల విలువ సవరణకు సంబంధించి 2021 తరువాత అమలులో ఉన్న రిజిస్ట్రేషన్, బహిరంగ మార్కెట్ విలువలను పరిగణనలోనికి తీసుకున్నారు. తద్వారా రూపొందించిన సవరణ ప్రతిపాదనలు మొదటి దశలో సబ్ రిజిస్ట్రార్ల నుంచి జిల్లా రిజిస్ట్రార్లకు, వారి పరిశీలన అనంతరం డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ డీఐజీ కార్యాలయాలకు వచ్చాయి.

ఇదిలా ఉండగా, రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువ పెంపు అధికంగా ఉంటుందని సమాచారం. హైదరాబాద్ పరిసర జిల్లాలలో ఐదారేళ్లుగా, బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు భారీగా క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేపట్టారు. భూముల విలువల సవరణపై ప్రాథమిక అంచనాలను శాఖ ప్రధాన కార్యాలయంలో ఇప్పటికే పెరిగాయి. నగరాన్ని అనుకుని ఉన్న రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నల్గొండ జిల్లాల పరిధిలోకి భూముల ధరలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ విలువకు, బహిరంగ ధరలకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తుంది. అందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో పెంపె కనీసం 40 శాతం ఉండే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతం చదరపు గజం విలువ మార్కెట్ విలువ లక్ష రూపాయలు ఉంటే కొత్త విలువ ప్రకారం ఒక లక్షా నలభై వేలకు చేరుతుంది.

మండలాలు, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల విలువ పెంపు 20 శాతం వరకు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, రాష్ట్రవ్యాప్తగా వ్యవసాయ భూముల దరలు సైతం భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. పట్టణ, ప్రాంతాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రం స్థానిక ధరల ఆధారంగా పెంపు జరుగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎన్నికల్లో తెలంగాణ బిజెపికి పెరిగిన ఓటింగ్ శాతం

### కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్‌గోయల్

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 30, ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతీవ్యక్తి తప్పకుండా మొక్కలు నాటాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కందికల్‌గేట్ ఇస్కాన్ మందిరం ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ మందిరం ఆవరణలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. మొక్కలను పెంచటం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఓటింగ్ శాతం పెరిగిందని, గత ఎన్నికల్లో తెలంగాణలో నలుగురు బిజెపి ఎంపిలు గెలిచారని, మొన్న జరిగిన ఎన్నికల్లో ఎనిమిది మంది బిజెపి ఎంపిలు విజయం సాధించారని ఆయన తెలిపారు. తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని మంత్రి పీయూష్‌గోయల్ తెలియజేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీకి విచ్చేసిన కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయల్‌కు పాతబస్తీకి చెందిన బిజెపి నాయకులు శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఫుడ్‌పాయిజన్‌తో 40 మంది విద్యార్థులకు అస్వస్థత

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఫుడ్ పాయిజన్‌తో 40 మంది విద్యార్థులు అస్వస్థతతో హాస్పిటల్‌లో చేరడం కలకలం సృష్టించింది.... వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ రెసిడెన్షియల్ హాస్టల్‌లో దాదాపు 400 మంది విద్యార్థులు ఉండగా అందులో శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.. అందులో 5 నుంచి 10 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు లోనవడంతో రాత్రి నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కాలేజీ యాజమాన్యం తెలిపింది.. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగానే ఉన్నట్లు వారు మీడియాకు తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి కాలేజీ యాజమాన్యం చికిత్స అందిస్తున్నారు. ఆదివారం ఐసియులో ఐదుగురు విద్యార్థినులు చికిత్స తీసుకుంటున్నారు... సాంబర్, మిల్ మేకర్ కర్రి తినడంతో ఫుడ్ పాయిజన్ అయినట్లు విద్యార్థినిలు చెబుతున్నారు.. ఈ విషయంపై కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా ఫుడ్ పాయిజన్ కాలేదన్నారు.. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగానే ఉన్నట్లు చెప్పారు..

# కేంద్ర నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ అభివృద్ధికి మహర్దశ

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా స్మార్ట్ సిటీ మిషన్‌ను వచ్చే యేడాది మార్చి నెలాఖరు వరకు పొడగించిందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర నిర్ణయం వల్ల కరీంనగర్, వరంగల్ పట్టణాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి అవకాశాలు మెరుగయ్యాయి. స్మార్ట్ సిటీ నిధులను విడుదల చేయాలని గతంలో నేనే మూడు సార్లు లేఖ రాశాను. కరోనా వల్ల రెండేళ్ల కాలం వృధా కావడంతో స్మార్ట్ సిటీ మిషన్‌ను పొండగించాలని కోరామన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వచ్చే మార్చి నెలాఖరు వరకు స్మార్ట్‌సిటీ మిషన్‌ను పొడగించినందుకు సంతోషంగా ఉందని బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కేంద్ర నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ పట్టణాలకు మహర్దశ రానుంది. పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు మెరుగయ్యాయి. అయితే కేంద్ర నిధులు దారి మళ్లించకుండా చూడడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మ్యాచింగ్ గ్రాంట్ నిధులను సకాంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ నిధులను దారి మళ్లించింది. కేంద్ర విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించి సత్వర పనులు పూర్తిచేసినట్లేయితే కరీంనగర్, వరంగల్ పట్టణాలు ఇప్పటికే అద్దాల మెరిసేవి అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయక పోవడంతో పాటు కేంద్ర నిధులను కూడా దారి మళ్లించింది. తాను పార్లమెంటు స్టాండింగ్ కౌన్సిల్‌లో నిలదీసిన తరువాత కేంద్ర నిధులు జమ చేశారన్నారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడటం వల్లే స్మార్ట్‌సిటీ పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కాంట్రాక్టర్‌నుంచి కమిషన్లు తీసుకోవడం కొందరు పాలకులకు ఆనవాయితీగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొందరు నేతల మళ్లీ కమిషన్ల కోసం అవతారమెత్తారన్నారు. తక్షణమే స్మార్ట్ సిటీ నిధుల అవకతవకలు, కమిషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

# డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

### నిజామాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
### హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి, పలువురు ప్రముఖులు
### అంతిమయాత్రలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు





ఆదివారం నిజామాబాద్‌లోని నివాసంలో డి. శ్రీనివాస్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంత్యక్రియలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు విహెచ్ తదితరులతోపాటు బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** మాజీమంత్రి డి.శ్రీనివాస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్ బైపాస్‌రోడ్డు సమీపంలోని ఫామ్‌హౌజ్‌లో జరిగాయి. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు నిజామాబాద్‌లోని ప్రగతినగర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు డిఎస్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర, కంఠేశ్వర్, బైపాస్ రోడ్డుమీదుగా ఆయన వ్యవసాయ క్షేత్రం వరకు సాగింది. అక్కడ అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లను ముందేచేసి ఉంచారు. ఈ అంతిమ యాత్రలో రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్‌లోని నివాసంలో శ్రీనివాస్ పార్థివదేహానికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పిసిసి చీఫ్‌గా, మంత్రిగా డిఎస్ సేవలు అందించారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డిఎస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. 2009లోనూ డిఎస్ సారధ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంట్‌లో డిఎస్‌ను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశలేదని డిఎస్ అనే వారన్నారు.

నిజామాబాద్ నుంచి బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించిన డిఎస్సే అని కొనియాడారు. డిఎస్ చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా తనపై కప్పాలని ఆయన కోరికను నెరవేర్చడానికే కాంగ్రెస్ జెండాను ఆయనపై కప్పామని తెలిపారు. ఇలా ఆయన చివరి కోరికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే కాలనీలో ఆయన నివాసానికి పంపించి నెరవేర్చామన్నారు. కుటుంబ సభ్యులతో చర్చించి జ్ఞాపకార్థం ఏం చేయాలో డిఎస్‌ను గుర్తుపెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకుంటుమన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో డిఎస్ శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీ నాయకులు, అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని నివాసంలో ఉంచారు. అనంతరం భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని నివాసానికి తరలించారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించండి

### సిఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** మెదక్ ప్రాంత రైతులకు అవసరమయ్యే అతి ముఖ్యమైనటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ(మెదక్–మొంబోజిపల్లి) పునరుద్దరిం చాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పి.శశిధర్‌రెడ్డి కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారంనాడు లేఖ రాశారు. ఈ ఫ్యాక్టరీ స్థానికంగా దాదాపుగా 14 మండలాల ప్రజలు ఎంతో అవసరమైందన్నారు. ఈ ఫ్యాక్టరీకి సంబంధించి పునరుద్దరణ పనులు ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభిస్తే కనీసం ఆరు నెలల్లో పూర్తవుతుందని, 2025 నవంబర్ సీజన్ కల్లా ఫ్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని లేఖలో పేర్కొన్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీ ద్వారా సీజన్‌లో దాదాపుగా 4లక్షల టన్నుల చెరుకు గానుగ ఆడిందని పేర్కొన్నారు, నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని లేఖలో సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

## ముగిసిన మాజీ ఎంపి రమేశ్ రాథోడ్ అంత్యక్రియలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ అంత్యక్రియలు అభిమానుల అశ్రు నయనాల మధ్య ముగిశాయి. రమేశ్ రాథోడ్ శనివారం అస్వస్థతకు గురై హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలు ఆయన స్వస్థలం ఉట్నూర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారంనాడు జరిగాయి. అంతకు ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల్ శంకర్, మాజీ మంత్రులు వేణుగోపాలచారి, ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న వివిధ పార్టీల నేతలు, అధికారులు రమేశ్ రాథోడ్ పార్థీవ దేహానికి నివాళులర్పించారు. కడసారి చూపు కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆయన అభిమానులతో పాటు ప్రజలు భారీగా తరలివచ్చారు. రమేశ్ రాథోడ్ చితికి ఆయన పెద్దకుమారుడు రితేశ్ రాథోడ్ నిప్పంటించారు.

వార్త

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# చైనా నోట 'పంచశీల'!

ఇరుగుపొరుగుననే ఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో ఒకొరికొకరు జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో ఎప్పుడో 70 ఏళ్లక్రితం జరిగిన పంచశీల ఒప్పందాన్ని చైనా పాలకుడు జిన్‌పింగ్ ఇప్పుడు వల్లె వేస్తున్నారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు ఎట్టి పరిస్థితుల్లోను జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో భారత్ చైనాల మధ్య ఈ ఒప్పందం జరిగింది. 1954లో ఇరుదేశాల అప్పటి ప్రధానమంత్రులు జవహర్‌లాల్‌నెహ్రూ, చౌఎన్‌లైలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. 1960లో దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో అంటకాగుతున్న చైనాకు ఇప్పుడు పంచశీల ఒప్పందం గుర్తుకురావడం భారత్‌కు ఆశ్చర్యం కలిగించే అంశమే. అటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, భూటాన్ సరిహద్దుల నుంచి ఉత్తరాఖండ్ వైపు కూడా తనదైన శైలిలో సైన్యంతో ఆక్రమణ, విస్తరణ వాదాలకు తెగబడుతున్న చైనాకు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడం విచిత్రంగాను ఒకవిధంగా అబ్బురపరిచేదిగాను ఉంది. నిజానికి చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు వివాదం ఇప్పటికీ తెగలేదు సరికదా పరిష్కారానికి చైనా మోకాలొడ్డుతూనే వస్తోంది. పైగా భారత్‌కు పొరుగుననే ఉన్న చిన్న దేశాలను మచ్చిక చేసుకుని వాటిని సైతం రెచ్చగొడుతోంది. ఈక్రమంలోనే అటు నేపాల్, ఇటు పాకిస్థాన్, మరోపక్క శ్రీలంక, మాల్దీవులను తన వైపు తిప్పుకునేందుకు శతవిధాల ప్రయత్నించిన చైనా పాలకులకు ఇప్పుడు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడంలో ఆంతర్యం ఏమిటి? చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేకించి పంచశీలను ప్రస్తావించడంలో అర్థం ఏమిటన్న అంశంపైనే ఇప్పుడు భారత్ విదేశాంగ నిపుణుల్లో చర్చ మొదలయింది. నిజానికి పంచశీల ఒప్పందానికి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొని ఈ వ్యాఖ్యలు చేసారు. ఇదొక చారిత్రక పరిణామం అని, శాంతి వృద్ధికి ఈ ఐదు సూత్రాలు ఎంతో ఊతం ఇచ్చాయని, చైనా భారత్, చైనా మయన్మార్ ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం పొందుపరిచింది, దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని ఆనాడు ఈ రెండుదేశాలు సంయుక్తంగా పిలుపు నిచ్చిన అంశాన్ని జిన్‌పింగ్ తన సందేశంలో ఉటంకించారు. వాస్తవానికి ఈ ఒప్పందం మొట్టమొదటిసారిగా ఆసియాలోనే పుట్టింది. తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960లో ప్రారంభం అయిన అలీనోద్యమానికి ఈ ఐదుసూత్రాలే మార్గదర్శకం అయ్యాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈసూత్రాలు ఒకప్రమాణం నిర్దేశిస్తున్నాయని, ప్రపంచ భద్రతకోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ కార్యాచరణలో కూడా ఈ సూత్రాలను అనుసరించాలని భావిస్తున్నట్లు చైనా అధినేత పేర్కొనడం మరో కొత్తవ్యూహంతో ఉన్నారన్న అంశాన్ని స్ఫూరణకు తెస్తోంది. వాస్తవానికి పంచశీల్ అంటే సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. దాడులు, ఆక్రమణలకు దిగకూడదు. వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి. అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషిచేయడం పొరుగుదేశాలతో శాంతియుత సహజీవనం నెలకొనే దిశగా పాలనా యంత్రాంగాన్ని ప్రోత్సహించడం వంటి సూత్రాలే ఈ పంచశీల్ పీఠిక అని చెప్పాలి. నిజానికి ఈ ఐదు సూత్రాల్లో ఏఒక్క అంశాన్ని కూడా చైనా పాటించదనే చెప్పాలి. అటు తైవాన్‌పై సైనిక చర్యలతోకానీ, ఇటు భూటాన్‌ను కానీ, అరుణాచల్‌ప్రదేశ్ పరంగా కానీ చైనా అనుసరిస్తున్న విధానంచూస్తే ఈ పంచశీల్ చైనాకు అక్కరకురాదని, పైగా ఖాతరు చేయడంలేదనే ద్యోతకమవుతుంది. ఒకవేళ ఈ పంచశీల సూత్రాలను గౌరవిస్తున్న దేశమే అయితే 1961లో ఎందుకు యుద్ధానికి దిగింది?ఆ తర్వాత కూడా భారత భౌగోళిక సరిహద్దుపైనే ఎందుకు గురిపెట్టింది? ఇప్పటికీ ఈ సైనికచొరబాట్లు ఎందుకు కొనసాగుతున్నాయి? ఇదంతా చైనా పంచశీల సూత్రాలను గౌరవిస్తున్నామని పైపైకి చెపుతూ లోలోపల తనకుతంత్రాలను కొనసాగించడానికేనా అన్న అనుమానాలు ఏదేశపాలకులకైనా కలగక మానవు. దోక్లాం ట్రైజంక్షన్ నుంచి తూర్పులడక్ ప్రాంతంలో జరిగిన సైనిక పరస్పర దాడులు ఇప్పటికీ అదే ఉద్రిక్తతలతో కొనసాగుతున్నాయి. అయితే భారత బలగాల సామర్థ్యంముందు అన్నీ దిగదుడుపేఅయ్యాయి. ఇప్పటికి 20 పర్యాయాలుగా చర్చలు జరిగినా వాస్తవాధీనరేఖ వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికీ సద్దుమణగలేదు. ఈ పరిణామాల క్రమంలో ఇప్పుడు హఠాత్తుగా పంచశీలసూత్రాలను చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ నెమరు వేయడం చూస్తుంటే కొత్తవ్యూహానికి పదును పెడుతున్నారని తెలుస్తోంది. అయితే ఈవ్యూహం దౌత్యపరంగానా లేక రాజకీయపరంగానా అన్నది మాత్రం డ్రాగన్ అధ్యక్షుడికే తెలియాలి. ఒకపక్క వరుస వెంబడి ఆక్రమణలను ప్రోత్సహిస్తూ మరోపక్క ఐక్యరాజ్యసమితిలో మనకు మోకాలొడ్డుతున్న చైనా వైఖరి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిందా లేక మారాల్సిన పరిస్థితి వచ్చిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే పంచశీల సూత్రాలను ప్రస్తావానికి మార్గదర్శి,దిక్సూచి అంటూ చైనాఅధినేత జిన్‌పింగ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలో ఉన్నరాజకీయ చాతుర్యం మరో కోణాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పుకోవాల్సిందే.

# రాజకీయ విషవలయంలో బ్యూరోక్రసీ!

**సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోర సత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో, నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన పాలనావ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థ మూడు ముఖ్యమైన మూలస్తంభాలపై నిర్మించబడుతోంది. అందులో మొదటిదీ, అత్యంత ప్రాధాన్యత కలిగినదే శాసన వ్యవస్థ. దీని ద్వారా రూపొందించబడిన మంత్రివర్గంతోడుగా ఇది విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధికరమైన అనేక చట్టాలను రూపొందించాల్సిన బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తిస్తుంది. అయిదే సదరు చట్టాల రూపకల్పనకూ, క్షేత్రస్థాయిలో వాటిని త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థ రెండో ముఖ్యమైన అంగంగా గుర్తించబడిన కార్యనిర్వాహక వ్యవస్థదేననే సత్యాన్ని రాజ్యాంగం స్పష్టీకరిస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలకు అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులు కేబినెట్ కార్యదర్శులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధానాలను రాజ్యాంగ నిబంధనలననుసరించి రూపొందించిన ప్రామాణిక మార్గదర్శకాల కనుగుణంగా త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిందే. ఆయా రాష్ట్రాల సచివాలయాలలో విభాగాల అధిపతులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వవిధానాలను అమలు పరుస్తారు. వీరికితోడుగా, అదనంగా అన్నిజిల్లాల కార్యనిర్వాహక న్యాయమూర్తులుగా ఐఎయస్ అధికారులు జిల్లా కలెక్టర్లుగా అఖిల భారత సర్వీసుల నియమాలననుసరించి అధికార, విపక్షమనే తేడా లేకుండా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావివ్వకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలను లబ్ధిదారులుగా గుర్తించి ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వారికి చేరవేయాల్సిందే. పై రెండుశాఖల పనితీరుని కాలానుగుణంగా న్యాయోక్తంగా విశ్లేషిస్తూ రాజ్యాంగ నిబంధనలనను సరించి వాటికి అవసరమైన సలహాలను, సూచనలను ఇచ్చే బాధ్యతను మూడో ముఖ్యమైన మూలస్తంభమైన న్యాయ వ్యవస్థ నిర్వర్తిస్తుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోకముందు దశాబ్దాలపాటు ప్రభుత్వ పాలనకు వెన్నెముకగా కొనసాగిన అనేక మంది ఐఎయస్ అధికారులు ప్రభుత్వ పాలనకు సంబంధించి రాజ్యాంగం నిర్దేశించిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరిచే క్రమంలో రోబోట్‌లా వ్యవహరిస్తూ అధికార, విపక్ష పార్టీలతోపాటు పత్రికలూ,ప్రసార సాధనాల గౌరవాన్ని పొందగలిగేవారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఎనలేని శ్రద్ధ చూపిన క్రమంలో ప్రజలే అంతులేని అభిమానంతో సదరు అధికారులు పనిచేసిన ప్రాంతాలలో రాజకీయ పార్టీల నేతలను కాదని, వారి పేరుతో వీధులనూ, కాలనీలనూ, వీధి కూడళ్లలో వారిశిలా విగ్రహాలను సైతం ఏర్పాటు చేసుకుని నేటికీ గౌరవిస్తున్నారు. వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని, పాలనా సామర్థ్యాన్ని, నీతి,నిజాయితీలతో కూడిన ఆదర్శవంతమైన జీవనాన్ని అధికార పార్టీలతోపాటు, విపక్ష పార్టీలు సైతం కొనియాడేవి. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని విద్యాధికులైన యువతీ,యువకులు సదరు అధికారులని ఓ రోల్‌మోడల్‌గా భావిస్తూ తాము అలాంటి అధికారులుగా కొలువులను సంపాదించుకొని ప్రజల మనస్సుల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించుకోవాలని కలలుగనే వారు. సుమారు ఓ పదిహేను ఇరవై సంవత్సరాల క్రితం నుండి అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పార్టీల పెద్దలూ వారి కుటుంబ సభ్యులపై అనేక ఆర్థిక అవినీతికి సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తడం ప్రారంభమైంది. ప్రభుత్వ పాలనను పరోక్షంగా అనుచితంగా ప్రభావితం చేయడం ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వసంపదను పాలకులు,వారి అనుయాయులు, కుటుంబ సభ్యులు కొల్లగొడుతున్నారనీ, అందుకు కారణం అత్యున్నతస్థాయిలో సదరు పాలకులకు ఐఎఎస్ స్థాయి అధికారులు సహకరించడమేననే ఆరోపణలతో పాటు దానికి వారికి కూడా క్విడ్‌ప్రోకో లభ్యమవుతుందేమోననే పుకార్లు శికార్లు



చేస్తున్న నేపథ్యంలో అందులోని నిజానిజాలను వెలికితీయాల్సిందేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఉదాహరణకు పొరుగు రాష్ట్రంలో బెరైటీస్ గనుల కుంభకోణంతోపాటు ఇతర అనేక కుంభకోణాలలో పీకల్దాకా మునిగిన ఆనాటి ప్రభుత్వాధినేత కుటుంబ సభ్యులు,ముఖ్య అనుచరులతోపాటు ప్రభుత్వంలో ముఖ్య కార్యదర్శిస్థాయి మహిళా ఐఎఎస్ అధికారి సైతం జైలు పాలవడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన జరిగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటు జరిగిన తర్వాత గత పదిసంవత్సరాలలో రెండు రాష్ట్రాలలో అత్యున్నతస్థాయి ఐఎఎస్ అధికారులు అధికారంలో ఉన్న రాజకీయపార్టీలకు తొత్తులుగా మారి పాలనా నిబంధనలకు మసిబూసి మారేడుకాయ చేస్తూ అధికార పార్టీల నేతలకూ వారి కుటుంబ సభ్యులకూ వందల, వేల కోట్ల రూపాయల లబ్ధిని చూకూరుస్తూ అందులో తమ వాటా తాము వెనకేసుకుంటున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీరి ఆరోపణలు నిజమేనేమోననే విధంగా ఒక ఐఎయస్ అధికారి బహిరంగంగా ప్రభుత్వాధినేతకు పాదాభివందనం చేయడంతోపాటు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి నేరుగా అధికారంలో ఉన్న రాజకీయపార్టీలో చేరిచట్టసభలో స్థానాన్ని కానుకగా పొందడం గమనార్హం. దానికితోడు పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన ప్రభుత్వాధినేతకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు మరికొంత మంది ఐఎయస్‌లు అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను తోసిరాజంటూ సైతం తోడుగా కొనసాగడం ద్వారా అనేక ఆర్థిక అవకతవకలకు వాహకాలుగా మారినారంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆరు మాసాల క్రితం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే గత పదేళ్లకాలంలో పాలకులతో సాన్నిహిత్యాన్ని కొనసాగించిన ఐఎయస్‌లను కీలక శాఖల నుండి బదలీ చేయడం తెలిసినదే. మరోవైపు నిన్నటికి నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత గతప్రభుత్వం తొత్తులుగా వ్యవహరించినారనే నెపంతో ఓ మహిళా ఐఎయస్ అధికారితోపాటు మరో ఇద్దరు సీనియర్ ఐఎయస్ అధికారులకు రాష్ట్రముఖ్యమంత్రి కనీసం ప్రొటోకాల్ ప్రకారం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా బదలీల్లో భాగంగా వారిని జీఎడికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలనివ్వడాన్ని గమనించినప్పుడు అది వారు చేజేతులా చేసుకున్న స్వయంకృతాపరాధపు ఫలితమేనంటూ ఐఎయస్ ఆఫీసర్లలో ఓవర్గం లోలోపల మదనపడుతోంది. రాజ్యాంగ రీత్యా ఓ విభాగానికి లేదా ఓజిల్లాకు మకుటం లేని మహారాజులా వెలగాల్సిన సదరు అధికారులకు ఈ పరిస్థితి రావడం దురదృష్టకరమే. చట్టసభల కూర్పుమారుతోంది. ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధులు, విద్యావంతులు, సమాజ సేవకులు కొలువుతీరిన చట్టసభల్లో నేడు కోటీశ్వరులు, నేరచరిత్ర కలిగినవారే చట్టసభల్లో మెజారిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీ మార్పిడిలను ప్రోత్సహించడం ద్వారా అధికార పక్షం ప్రతిపక్షాన్ని నిర్వీర్యంగా మారుస్తోంది. చట్టసభల్లో చర్చలకు ఆస్కారమే లేకుండాపోతుంది. చట్టాల రూపకల్పనలోనే సమస్యలెదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరుచట్టాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలుపరచాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి. బ్యూరోక్రసీ అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరుస్తూ తమ విధినిర్వహణను కొనసాగించే క్రమంలో అధికారంలోకి వచ్చినవారు శాశ్వతం కాదు. చట్టసభే శాశ్వతమనే సత్యాన్ని గుర్తించివ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం రూపొందించే అన్నిపథకాలను నిష్పక్షపాతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటిరాజకీయ ఒత్తిళ్లకుతావివ్వకుండా రాజ్యాంగనిబంధనలకే జవాబుదారీగా వ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ఐఎయస్ హోదాకున్న గుర్తింపును, గౌరవాన్ని కాపాడుతూ రాజ్యాంగ నిబంధనలే తమ పంచ ప్రాణాలుగా తమ దైనందిన వృత్తిపరమైన జీవితాలను కొనసాగించాలి. వేల కోట్ల రూపాయల నిధుల కేటాయింపులో ఆయా ప్రాంతాల, ప్రజల వెనుకబాటు తనమే ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకునే క్రమంలోగాని, సదరు నిధులను లాభానుభోక్తులకు పంపిణీ చేసే క్రమంలో కానీ,ఆ నిధులన్నీ ప్రజలవే, తాము వాటికి కేవలం ధర్మకర్తలమనే నిజాన్ని మరిచిపోరాదు. పాలకపక్షాలే కార్యనిర్వాహక వ్యవస్థలోని అత్యున్నతస్థాయి బ్యూరోక్రట్ల తోడ్పాటుతో వేలకోట్ల రూపాయల కుంభకోణాలకు ఊపిరులూదుతున్నాయంటూ ప్రతిపక్షపార్టీలు గగ్గోలు పెడుతుండడం బహిరంగ రహస్యమే. అయితే సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకివచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోరసత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో,నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి. ●

> వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.
>
> జాన్‌సావంత్



> విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్ఠల సంపాదనకు దారితీస్తుంది.
>
> మహాత్మాగాంధీ



# స్కిల్ డెవలప్‌మెంటే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

ఉద్యోగ ఉపాధి కల్పన అనేది రాజకీయ నినాదంగా ఉండిపోతున్నది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందని ద్రాక్షగానే దాదాపుగా ఉంటున్నాయి. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో రాజకీయ పార్టీలు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాలకోసం ప్రజల మధ్య పోటీని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత తమలో తాము పోట్లాడుకునేలా చేస్తున్నారు. సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రైవేట్ ఉద్యోగ,ఉపాధి కల్పన విషయం ప్రభుత్వాలు చొరవ చూపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఎంప్లాయిమెంట్ అయితే జనరేట్ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నైపుణ్యలోపాలే. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులలో ఇండస్ట్రీకి సరిపోయే స్థాయిలో స్కిల్స్‌లేకపోవడం. దీనికి ప్రభుత్వాలు తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎపిలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ నైపుణ్య గణన చేపడుతున్నట్లు ప్రకటించింది. అది ఆహ్వానించదగిన విషయం. ఎందుకంటే యువతలో ఏ మేరకు ఏయే విషయాల్లో స్కిల్స్ ఉన్నాయి. అనే విషయాలు తెలుసుకున్నట్లయితే వారికిఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ఏ మేరకు వారిని ట్రెయిన్ చేయొచ్చు అనేది తెలుతుంది. ఫలితంగా ఉపాధికల్పనకు కొంతమేరకైనా అడుగులు పడతాయి. 'విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి చేయగల చదువుల రేవులు యూనివర్సిటీలు అని ఒక కవిఏనాడో చెప్పారు. అది అక్షరసత్యంగా నిరూపితమవుతూనే ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమకు మంచి వేతనంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నారు. కానీ అందుకు తమవద్ద కావలసిన నైపుణ్యం ఉందా? అనే ప్రశ్నను తమకు తాము వేసుకోలేకపోతున్నారు. పైగా చక్కటి సాలరీతో కూడిన ఉద్యోగాలు లేవని అంటున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పనిచేసే వయస్సులోఉన్నారు. వారికి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృధా అవుతోందని ఓ సర్వేలోతేలింది. ఫలితంగా వారు ఆర్థికవ్యవస్థలో భాగం కాలేకపోతున్నారు. యువతకు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. యేటా దాదాపు 50లక్షల మంది యువత శ్రామిక శక్తిలో చేరుతున్నారు. కానీ వారిలో చాలామందికి వేతనంతో కూడిన పనిదొరకడం లేదు. తాజా సర్వేప్రకారం దేశంలో 15-29 యేళ్ల మధ్యఉన్న ప్రతి ఆరుగురిలో ఒక నిరుద్యోగులుగా ఉన్నారు. నిరుద్యోగులందరిలో సెకండరీ పాఠశాలపూర్తి చేసిన యువత నిష్పత్తి 2000లో 54 శాతం ఉండగా, అది 2022 నాటికి 66 శాతానికి పెరిగింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం క్లరికల్ ఉద్యోగాల్లో కొన్ని వందల ఖాళీలను భర్తీ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించగానే వేలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, పిహెచ్‌డి చేసిన వాళ్లు కూడా అప్లయ్ చేసుకుంటున్నారు. మరోవైపున లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతూనే వృధాగా ఏళ్లు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే యేటా ఉద్యోగాల సృష్టి కంటే తగ్గుతున్నవే ఎక్కువ. ●

# ప్రజావాక్కు



## మొబైల్ టారిఫ్‌ల మోత

మొబైల్ వినియోగం నేడు తప్పనిసరైంది. ప్రతి ఒక్కరి చేతిలోనూ మొబైల్ ఉండక తప్పడంలేదు. దేశంలో రిలయన్స్ జియోకు 459.81మిలియన్లు, భారతి ఎయిర్‌టెల్‌కు 381.73మిలియన్లు,వొడాఫోన్ ఐడియాకు 223.05 మిలియన్లు,బిఎస్‌ఎన్‌ఎల్‌కు 91.96మిలియన్ల వినియోగదారులు ఉన్నారు. ప్రధాన కంపెనీలన్నీ జులై 3 నుంచి టారిఫ్‌లు పెంచుతున్నట్లు ప్రకటించాయి. రిలయన్స్ జియోటారిఫ్‌లు 12-27శాతం పెంచగాఎయిర్టెల్ 10-21 శాతం పెంచింది. వొడాఫోన్ ఐడియా 11-24 శాతం పెంచాలని నిర్ణయించింది. పెరిగిన ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. నేడు ప్రతి కుటుంబంలోనూ రెండు మూడుమొబైల్ ఫోన్లను వాడుతున్నారు. పెరిగిన ఛార్జీలు వినియోగదారులకు భారాన్ని మోపాయి. పెరిగిన ఛార్జీలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## చావు తప్పి కన్నులొట్టబోయి

**అయోధ్యలో** రాములవారి విగ్రహప్రతిష్ట చేశామని లోక్‌సభ ఎన్నికల్లో ఈ అంశం తమకు కలిసొస్తుందని ఉత్తరప్రదేశ్‌లో అన్ని స్థానాలలో గెలుస్తామని బిజెపి నాయకులు ఆశపడ్డారు. అయితేవారిఆశను అడియాశచేసింది సమాజ్‌వాది పార్టీ. ఎవరూఊహించని రీతిలో ఆపార్టీ పుంజుకొని బిజెపిని దెబ్బతీసింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు మరికొన్ని రాష్ట్రాలలో కూడా బిజెపి చాలా చోట్ల ఓటమిపాలయింది. ఈ కారణంతో ఆ పార్టీతమ లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలబడిపోయింది. కనీసంబొటాబొటి మెజార్టీనైనాసాధించలేకపోయింది. ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసి వచ్చింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## జీతాలు చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్** మోడల్ స్కూల్స్‌లో రెగ్యులర్ టీచర్స్‌కు 010 పద్దు జీతాలు చెల్లించే తుది సాంకేతిక ప్రక్రియకు గౌరవ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆమోదించాలి. సుమారుగా 11 సంవత్సరాలుగా చేస్తున్న మోడల్ స్కూల్స్ స్టాఫ్ న్యాయమైన విజ్ఞప్తిని పరిశీలించి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

## ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలి

**కరీంనగర్** జిల్లాలోని కొత్తపల్లి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని రాజీవ్ గృహకల్పలోని లబ్ధిదారులు జీరోకరెంట్ బిల్లులకోసం దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు సమర్పించిన జీరో బిల్లు రావడం లేదని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సివస్తోందని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. 200 యూనిట్లలోపు తిరిగిన బిల్లులు రావడం ఏంటని, జీరో బిల్లులు అందరికా కొందరికా? అని మండిపడుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి సమాచారం తీసుకొని, అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వలన జీరో బిల్లులకు అర్హులు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాపాలన దరఖాస్తు కొరకు కూడా ఉచిత జీరో కరెంటు బిల్లురావడం లేదని మరలదరఖాస్తు చేయాలంటున్నారని ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో వేచిఉండి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు స్వీకరిస్తున్నారు గాని నమోదు చేయడం లేదు.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా

## ప్రాచీన సంపదను వెలికితీయాలి

**మనదేశంలో** రాజులకాలంలో బ్రిటిష్ వారి కాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికంపోతుంది. అలాగే భూగర్భంలో ఉండే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్‌పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వాలే చేపట్టాలి. వెలికి తీసిన సంపదను పేదరికం పోగొట్టడానికి ఉపయోగించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## గ్రూప్ 2 డిఎస్సీ పోస్టులు పెంచాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల ప్రధాన డిమాండ్ పోస్టులు పెంచాలని చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. వారు ఆశించిన విధంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చినహామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల దిశగా ప్రభుత్వం ముందుకు పోవాలని నిరుద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో రంగులు మారుతున్న రాజకీయం



డాక్టర్ తిరునాహరి శేషు

రాజకీయాలు పదవులంటే బాధ్యత సేవా అనే దృక్పథం నుండి అవకాశం అధికారం అనే భావనగా నాయకులు వ్యవహారశైలి మారిపోయింది. రాష్ట్రం, పార్టీ అనే తేడా లేకుండా నాయకులు ఎక్కడ అధికారం, అవకాశాలుంటే అక్కడికి మారిపోవడం కండువాలు పార్టీలు మార్చడం సర్వసాధారణమైపోయింది. ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం అవకాశాల కోసమే రాజకీయాలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. పార్టీ ఫిరాయింపులు రాత్రికిరాత్రే కండువాలు మార్చడం పతనమైపోతున్న రాజకీయ విలువలకు అద్దంపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రవిభజన తరువాత పార్టీలు మారేసంస్కృతి ఫిరాయింపులు మరింత పెరిగినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఫిరాయింపుల సంస్కృతి పెద్దఎత్తున పెరిగిపోయిందనే చెప్పాలి. 2014శాసనసభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం,వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, సిపిఐల నుండి దరిదాపు 29 మంది శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. అలాగే 2018లో రెండో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ నుండి 13మంది శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన ఇద్దరు శాసనసభ్యులు పార్టీ ఫిరాయించారు. ఈ దశాబ్దకాలంలో ఒక్క కాంగ్రెస్ పార్టీనుండే 23 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అధికార బిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం అయిపోవటమే కాదు 2018 తర్వాత కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాని కూడాకోల్పోయింది. గత పదిసంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎంపార్టీ నుండిబిజెపి నుండి గెలిచిన శాసనసభ్యులు మాత్రమే పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదు అనే విషయాన్ని కూడా గమనించాలి. తెలంగాణ రాష్ట్రంలో పార్టీఫిరాయింపులే కాదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా కేటాయించి ఫిరాయింపులను తారాస్థాయికి తీసుకెళ్లారనే చెప్పాలి. పార్టీ ఫిరాయింపులు ఒక్క తెలంగాణరాష్ట్రంలోనే కాదు ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి లాంటి రాష్ట్రాలలో కూడా ఫిరాయింపులు జరిగాయి. అలాగే శాసనసభ్యుల ఫిరాయింపువలన కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లాంటిరాష్ట్రాలలో ప్రభుత్వాలే పడిపోయిన సందర్భాన్ని చూసాం. ఒక దశాబ్దం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్రతిహతంగా పాలించిన బిఆర్‌ఎస్ పార్టీ ప్రస్తుతం రాజకీయంగా గడ్డుపరిస్థితినే ఎదుర్కొంటుంది. శాసనసభ ఎన్నికలలో ఓటమి,లోక్‌సభ ఎన్నికలలో ఒక్కస్థానాన్ని కూడా గెలవలేకపోవడం, చేజారిపోతున్న క్యాడర్, పార్టీ ఫిరాయిస్తున్న ఎమ్మెల్యేలు, పార్టీ ఫిరాయించడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్సీలతో బిఆర్‌ఎస్ పార్టీ ఒకరకంగా అయోమయ స్థితిలో ఉందనేచెప్పాలి. బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దఎత్తున ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించిన నేపథ్యంలో నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్న తరహాలో అధికారంకోల్పోయిన తరువాత కారు దిగుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. ఇప్పటికే ఐదుగురు శాసనసభ్యులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మరొక 20మంది శాసనసభ్యులు కూడా కారు దిగడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. 25మంది శాసనసభ్యులు బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోతేపార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుండి అనర్హతవేటు పడకుండా తప్పించుకోవడమే కాదు బిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ పార్టీని అధికారికంగా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం చేయడానికి అవకాశం దొరుకుతుంది. బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంచి అవకాశాలు పొందిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్లే పార్టీ మారితే మిగతా శాసనసభ్యులు పార్టీమారకుండా ఎలా ఉండగలుగుతారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో వరుస ఓటమి తర్వాత బిఆర్‌ఎస్‌పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా మారిపోయింది. శాసనసభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ 37శాతం ఓట్లను సాధిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్‌ఎస్ ఓట్లు 17 శాతానికి పడిపోయింది. ఒకవైపు బిఆర్‌ఎస్ ఓట్లని బిజెపి ఎగరేసుకపోతుంటే మరొకవైపు బిఆర్‌ఎస్ శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ తన్నుకుపోతున్న నేపథ్యంలో బిఆర్‌ఎస్ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం లేకపోలేదు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ తిరుగులేని పార్టీగా ఎదిగింది. కానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రెండు జాతీయపార్టీలమధ్యలో బిఆర్‌ఎస్ నలిగిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. శాసనసభలో ప్రభుత్వ బలాన్నిపెంచడం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచడానికి కాంగ్రెస్‌ద్విముఖ రాజకీయ వ్యూహాన్ని అమలుచేయడంలో భాగంగానే బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది. అనూహ్యంగా ఎనిమిదిమంది శాసనసభ్యుల బలంఉన్న బిజెపి కూడా కాంగ్రెస్ పార్టీతో సమానంగా లోక్‌సభ స్థానాలలో గెలవటం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆలోచనలో పడవేసింది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ బలహీనపడాలి. కానీ బిజెపి బలం పుంజుకోకూడదనేది కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కాబట్టి బిజెపి బలంగా ఎదుగుతున్న ఉత్తర తెలంగాణలోనూ, కాంగ్రెస్‌పార్టీ బలహీనంగా ఉన్నగ్రేటర్ హైదరాబాద్‌లోనూ హైదరాబాద్ శివారు ప్రాంతాలలోనూ వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభలలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురైన అవమానానికి బదులు తీర్చుకోవడంతోపాటు బిఆర్‌ఎస్ శ్రేణులు బిజెపివైపునకు మళ్లకుండా వలసలను కాంగ్రెస్‌పార్టీ ప్రోత్సహిస్తున్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వలసలతో పార్టీల బలం పెంచుకోవాలనే ఎత్తుగడని సందర్భంగా సక్సెస్‌కాకపోవచ్చు. గత పదిసంవత్సరాలలో 41మంది శాసనసభ్యులను చేర్చుకున్న బిఆర్‌ఎస్‌పార్టీ ఇటీవల జరిగినశాసనసభ ఎన్నికలలో ఎందుకు ఓడిపోయింది. రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ అప్పటి అధికారపార్టీలో విలీనమై బలహీన పడి నా తిరిగి ఎలాపుంజుకొని గెలవగలిగింది. కాబట్టి వలసల ద్వారా తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు నెరవేరినా పార్టీలు ప్రభుత్వాలు బలపడాలంటే ప్రజలకు మంచిపాలన అందించాలి. ప్రజలఅభిప్రాయాలు ఆకాంక్షల మేరకు అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించాలి. ఇటీవల శాసనసభఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్‌లో, ఒడిశాలో, తెలంగాణలో, కర్ణాటకలో, రాజస్థాన్‌లో,ఛత్తీస్‌గఢ్‌లో ప్రజలఅంచనాల మేరకు ప్రభుత్వాలు పనిచేయకపోవడం వలన ఆయారాష్ట్రాలలో అధికార పార్టీలు ఓటమిపాలయ్యాయి. పాలనను, ప్రజలను గాలికివదిలేసి రాజకీయాలలో మునిగితేలితే ఆపార్టీలు ప్రభుత్వాలుకూడా ప్రజలనుండి వ్యతిరేకత ఎదుర్కొకతప్పదు. ●

# బెంగాల్‌లో జెసిబి న్యాయం!

## నడివీధిలో మహిళ, పురుషుడిని ఈడ్చికొట్టిన ఎమ్మెల్యే అనుచరుడు




**చోప్రా(బెంగాల్), జూన్ 30:** పశ్చిమబెంగాల్‌గ్రామీణప్రాంతంలో ఆటవికరాజ్యం ఇంకా నడుస్తోంది. తప్పులుచేసినా, దాదులు ఘర్షణలకు దిగినా ఎమ్మెల్యే అనుచరులు వచ్చేస్తారు. చట్టాలు పోలీసులు అవసరం లేదు. నడివీధిలోపెట్టి ఆటవికంగా తప్పులుచేసిన వారిని చితక బాదేస్తారు. ప్రస్తుతం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఇదే జరిగింది. ఎమ్మెల్యే అనుచరుడిగా చెప్తున్న తాజేముల్ అనే నేత ఒకమహిళ, ఒక పురుషుడిని పట్టుకుని వచ్చి వీధిలో పడేసారు. ఆమహిళను రోడ్డుపై పడేసి సన్నగా ఉన్న జుత్తు లాంటి కర్రలతో పడేపడే కొట్టాడు. ఆ తర్వాత ఆ యువకుడిపైకి వెళ్లి ఆతడిని కూడా కిందపడేసి పదేపదే కొట్టారు. ఆక్రమంలోనే ఒక మహిళ వచ్చి ఆతడిని అడ్డుకుని ఇక చాలు అని చెప్పడం మళ్లీ ఆ యువతిపైకి వెళ్లి కాలుతో తన్నడం, జుట్టుపట్టి ఈడ్చి కిందపడేసి మళ్లీ కొడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇదంతా మట్టు మూగిన గుంపు ప్రజలు చూస్తున్నారే కానీ ఎవ్వరూ నిలువరించకపోవడం విచిత్రం. ఎక్కడికక్కడ తక్షణ న్యాయం అమలుపేరిట ఆటవిక న్యాయం అమలుచేస్తున్నారని బిజెపినేత అమిత్ మాలవీయ ఆరోపించారు. టిఎంసి ఆధ్వర్యంలోని బెంగాల్‌లో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ఈ వీడియో చెపుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ ఇది కంగారూ కోర్టు అని వెనువెంటనే విచారించడం శిక్షలు కూడా అమలుయిపోతాయని ఈ తాజేముల్‌ను ఆప్రాంతంలో జెసిబి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అంటే బుల్‌డోజర్ న్యాయం అని అక్కడి ప్రజలు ఈతడిని విశ్వసిస్తారని సిపిఎం ఎంపి పేర్కొన్నారు. ఈ వీడియో తీసిన వ్యక్తిని ఇంటినుంచి గెంటివేశారని, ఇపుడు బెంగాల్‌లో నడుస్తున్న రాజ్యం ఇదేనని అన్నారు. తాజేముల్ స్థానిక వామపక్ష నేత హత్యకేసులో నిందితుడని ఎంపి అన్నారు. బెంగాల్‌లో తృణమూల్, బిజెపి రెండూ దొందూ దొందేనని బెంగాల్‌లో సువేందు మోడల్ నడుస్తోందన్నారు. హత్యలు భూకబ్జాలు ఉన్నాయని, ఆటవిక న్యాయం నడుస్తోందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజిపై పట్టుబడుతున్న ప్రతిపక్షాలు

## నేటి నుంచి మళ్లీ పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు స్వల్పకాల సమావేశాలు సోమవారం నుంచి మళ్లీప్రారంభం అవుతున్నాయి.సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఎన్‌డిఎ సర్కారుకు తలనొప్పిగా మారనున్నది. నీట్‌పేపర్ లీకేజి, అగ్నిపథ్‌లో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభల్లో చర్చలు జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ చర్చను ప్రారంభిస్తార. తర్వాత మరో సభ్యురాలు బాన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా మంగళవారం ప్రధాని మోదీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు. ఇదిలా ఉంటే నీట్‌పేపర్ లీకేజిలపై పార్లమెంటు ఉభయసభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మే 5న ఎన్‌టిఎ నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షలమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్‌ర్యాంకొరావడంతో పేపర్ లీకేజి జరిగిందని అనుమానాలు వచ్చాయి. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజి జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరుగుతుంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షనేత మల్లికార్జున్‌ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపి ఫూలోదేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహ తప్పి పడిపోయారు. ఆమెనురామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులు మెరుగైన సంఖ్యలో సభలోకి వస్తుండటంతో ఈసారి ఉభయ సభల్లోను విస్తృత చర్చలకు తావిచ్చే అవకాశం ఉంది.



## అలనాటి క్లాస్‌మేట్స్ నేడు ఆర్మీ, నేవీ చీఫ్‌లు!

**న్యూఢిల్లీ,జూన్ 30:** బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణ దళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులే ఈ బాల్యస్నేహితులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదళ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేది ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్‌స్కూల్‌లో కలిసి చదువుకున్నారు. నాటినుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేరువేరు దళాలకు సారథ్యం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారప్రతినిధి భరత్‌భూషణ్‌బాబు సోషల్‌మీడియాలో ఈ అంశంపోస్టు చేశారు. ఇద్దరుఅద్భుతమైన విద్యార్థులను మిలిటరీలో అత్యున్నత సేవలు అందించే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూలుకు దక్కుతుందని అభినందించారు. 1964జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబరు 15న సైన్యంలో చేరారు. ఆనంతరం వివిధ కీలకపోస్టుల్లో పనిచేసారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు. రేవా సైనిక్ స్కూలులో వారిరోల్ నంబర్లు 931, 938 అని సంస్థ ప్రకటించింది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మిశ్రమ ఓటింగ్!

## ఏ ఒక్కరికీ రాని మెజార్టీ



**టెహ్రాన్,జూన్ 30:** ఇరాన్ అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్‌లోప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. దేశచరిత్రలోనే అతితక్కువ ఓటింగ్ నమోదయిన క్రమంలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్‌కు గానీ ఛాందసవాది సయీద్ జలీలీకి గానీ మెజార్టీ దక్కలేదు. దేశ రాజ్యాంగప్రకారం పోల్ అయిన ఓట్లలో 50శాతంపైగా సాధించినవారే అధ్యక్షుడవుతారు. కాగా ఫైనల్‌గా జరిగినపోలింగ్‌లో అతి తక్కువగా 39.9శాతం మందే ఓటేసారు. 60శాతం మందికి పైగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. మొత్తం 2.45 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోగా తర్వాతరోజు వెలువడిన ఫలితాల్లో పెజెష్కియాన్‌కు 1.04 కోట్లమంది జలీలీకి 90.4లక్షలమంది ఓటు వేసినట్లు అధికారులు ప్రకటించారు. వీరితోపాటే బరిలో నిలిచిన పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘర్ ఖలిబాఫ్‌కు 30.3 లక్షలోట్లు, షియా మతపెద్దమొస్తాఫాకు 2.06లక్షలోట్లు వచ్చాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అధ్యక్షబరినుంచి వైదొలగుతున్నట్లుప్రకటించిన ఖలిబాఫ్ రెండో విడతపోలింగ్‌లో తన మద్దతు జలీలీకే ఉంటుందని చెప్పారు. ఈపరిస్థితుల్లో జులై 5వ తేదీ రెండోదశ పోలింగ్ జరగనుంది. ఈపోలింగ్‌లో కూడ మందిని తనవైపు తిప్పుకోగలిగితేనే పెజెష్కియాన్‌కు గెలిచే అవకాశాలుంటాయి. లేకుంటే సుప్రీం లీడర్ అయొతొల్లా ఖొమైనీ మద్దతున్న జలీలీదే పైచేయి అవుతుందని అంచనా. ఇరాన్‌లో మరోసారి ఛాందసవాదులే అధికారంలోకి వస్తారని అంటున్నారు. నిరసన తెలపడం అనేది ప్రజల హక్కు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం ద్వారా ఇరాన్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. అధ్యక్ష అభ్యర్థులతోపాటుప్రస్తుత వ్యవస్థను సైతం వారు తిరస్కరించారని పరిశీలకులు చెపుతున్నారు. అక్కడ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఏమేరకు ఉదాసీనత నిరాశ గూడుకట్టుకుని ఉన్నాయనేందుకు ఇదే ఉదాహరణ అని వారు అంచనావేసారు.




# నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

**కనో, జూన్ 30:** నైజీరియాలో వరుస ఆత్మాహుతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. మూడు చోట్ల జరిగిన ఈ దాడుల్లో 18 మంది మృతిచెందగా 19 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈశాన్య నైజీరియాలోని గ్వోజా పట్టణంలో ఒక వివాహ వేడుకలో గుర్తు తెలియని మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అదే పట్టణంలో మరో మహిళ ఓ ఆసుపత్రిలో ఆత్మాహుతి దాడి చేసింది. వివాహ వేడుకలో మృతిచెందినవారి అంత్యక్రియల కార్యక్రమంలో మరో దాడిచోటుచేసుకుంది. ఈ మూడు ఆత్మాహుతి దాడుల్లో ఇప్పటివరకూ 18 మంది మృతిచెందగా 42 మంది గాయపడినట్లు బోర్నో రాష్ట్ర ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. మృతిచెందిన 18 మందిలో చిన్నారులు, మహిళలు, గర్భిణీలు కూడా ఉన్నట్లు తెలిపారు. 2014లో ఉత్తర బోర్నో ప్రాంతంలో ఉన్న గ్వోజా పట్టణాన్ని బోకోహరామ్ తీవ్రవాదులు స్వాధీనంచేసుకున్నారు. కెమెరూన్ ఆర్మీ సాయంతో నైజీరియన్ సైన్యం ఆపట్టణాన్ని తిరిగి 2015లో స్వాధీనంచేసుకుంది. అప్పటినుంచి ఆ పట్టణానికి సమీపంలోని కొండలనుంచి హరామ్ మిలిటెంట్లు దాడులకు తెగబడు తున్నారు. ఇప్పటివరకూ దాడుల్లో 40 వేల మంది చనిపోగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులయ్యారు.

# హిందూ ఓటుబ్యాంకుపై బ్రిటన్ పార్టీల గురి

## స్వామినారాయణ్ మందిరాల్లో కన్జర్వేటివ్స్, లేబర్‌పార్టీ నేతలు



**లండన్, జూన్ 30:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ముందు చివరి వీకెండ్‌కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విస్తృత ప్రచారంలో మునిగిపోయారు. ఈ క్రమంలో అక్కడ హిందూ ఓట్లపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీనేత కీర్ స్టార్మర్‌లు అక్కడి హిందూ దేవాలయాలు సందర్శించి తమ విధానాలతో ఆ వర్గం ఆదరించేది ప్రయత్నంచేస్తున్నారు. జులై4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లండన్‌లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించిన సునాక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సునాక్ మాట్లాడుతూ టీ20లో ప్రపంచకప్‌లో భారత్ విజయం మొదలు హిందూమతంపై విశ్వాసం వరకూ అనేక విషయాలు ప్రస్తావించారు. తాను హిందువునేనని ఆ మతంనుంచి ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా భగవద్గీతపై ప్రమాణంచేయడం ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. హిందువుల గర్వించేలా విధానాలను కొనసాగిస్తానని ప్రవాసభారతీయులకు హామీ ఇచ్చేందుకు యత్నించారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ కూడా కింగ్స్‌బరిలో ఉన్న మరో స్వామినారాయణ్ ఆలయం సందర్శించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూనే హిందూ ఆలయాల రక్షణ ఈ వర్గంపై దాడులను ఢీటుగా ఎదుర్కొనే చర్యలు తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు. 2021 గణాంకాలప్రకారం బ్రిటన్‌లో సుమారు 10లక్షలమంది హిందువులున్నారు.వీరిలో ఓటర్ల సంఖ్యకూడా ఎక్కువే. దీనితో ఈ వర్గం ఓట్లు ఆకర్షించేందుకు హిందూ మేనిఫెస్టో పేరుతో ప్రధానపార్టీలుముందుకు పోతున్నాయి. మరోవైపు తాజా ఎన్నికల్లో రిషిసునక్ కన్న వెన కబడినట్లు పలు సర్వేలు చెపుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయుల ఓట్లపైవు ఇరువర్గాలు భారీస్థాయిలో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మాజీ గవర్నర్ తమిళిసైకి జాతీయ పదవి!



**చెన్నై,జూన్ 30:** బిజెపి అధిష్ఠానం ఆదేశాలను శిరసావహించి రెండురాష్ట్రాల గవర్నర్‌పదవిని వదులుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు జాతీయస్థాయి పదవి రానుంది. ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుపటిలా సొంత మెజార్టీతో కాకుండా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం నడపాల్సి వచ్చినందుకుగల కారణాలపై బిజెపి హైకమాండ్ ఇప్పటికే సమీక్ష మొదలుపెట్టింది. ముఖ్యంగా తమిళనాట పార్టీ ఘోర పరాజయానికి గల కారణాలపై కూడా చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తక్కువ సీట్లలో గెలిచినరాష్ట్రాలు, ఘోరపరాజయం చూసిన రాష్ట్రాలకు సంబంధించి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జీలను మార్చేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. ఈక్రమంలో రెండురోజులక్రితమే తమిళిసై ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలవడం కలకలం సృష్టించింది. తమిళిసైకి జాతీయ స్థాయి పదవి నిచ్చే విషయంగా అమిత్‌షా ఆమెతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న తమిళిసై జాతీయస్థాయి పార్టీ పదవికోసం పావులు కదుపుతున్నట్లు చెపుతున్నారు. అయితే అధిష్ఠానం తమిళిసైకి పార్టీపరంగా జాతీయ స్థాయి పదవిని ఇస్తుందా కేంద్ర ప్రభుత్వ అధికారంలోని నామినేటెడ్ పోస్టుఏదైనా ఇస్తుందా అనేదే ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 30:** పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జులై 6 నుంచి 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సిఎంలు కనకవర్దన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిదలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలో అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపూర్, దస్‌పల్లా, జునాగఢ్‌రోడ్, సంబల్‌పూర్, కేందుజుహార్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్, గుణుపూర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదాయాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వేస్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫర్మాన్ తెలిపారు. రైల్వే శాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆవాయంతీ ప్రకారం జగన్నాథుడు తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్ల పక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురుచూస్తుంటారు. ఆ రోజుల పెద్ద మొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

## నా మరణానంతరం 'గేట్స్'కు విరాళాలు ఉండవు

### ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్



**వాషింగ్టన్, జూన్ 30:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల కూడా రూ. కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. అయితే, తాను చనిపోయిన తర్వాత ఆ విరాళాలు ఉండవని చెప్పారు. వాటిని తన ముగ్గురు కుమారులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించిన వీలునామాలో మార్పులు చేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'నా మరణం తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు డబ్బులు రావు. నా పిల్లలకు వీటిని నిర్వహించగల సామర్థ్యం ఉందని విశ్వసిస్తున్నా' అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే వారు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు. సంపదలో 99శాతం తన కుటుంబానికి చెందిన నాలుగు దాతృత్వ సంస్థలతోపాటు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు కేటాయించినట్లు బఫెట్ గతంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీలునామాలో పేర్కొన్నారు. అయితే, వీలునామాను ఇప్పటికే పలుమార్లు సవరించిన ఆయన.. తన మరణానంతరం గేట్స్ ఫౌండేషన్‌కు వాటిని నిలిపివేయనున్న విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో బఫెట్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం బిల్‌గేట్స్ సంస్థకు విరాళాలు కొనసాగుతాయన్నారు. బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్ సంపద విలువ సుమారు 130 బిలియన్ డాలర్లుగా ఉంది.

# అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవిఎ కూటమి సంయుక్తపోటీ!



**పూణె, జూన్ 30:** మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే అక్టోబరులో ఎన్నికలు జరగనున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎంవిఎ కూటమిగా ఏర్పడి పోటీచేస్తుందని నేతలుప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, శివసేనఠాక్రేపార్టీ, ఎన్‌సిపి శరద్‌పవార్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. పవార్ కూడా అదే రీతిలో స్పందిస్తూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నపార్టీల శ్రేయస్సును పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని అసెంబ్లీలోకూడా ప్రజాప్రయోజనాలు పరిరక్షించేందుకు ఎంవిఎ కూటమి మళ్లీ పోటీచేస్తుందని ప్రకటించారు. గతంలో 2019 నవంబరునుంచి 2022 జూన్‌ వరకూ ఎంవిఎ కూటమి పార్టీప్రభుత్వం ఏర్పాటుచేసింది. తదనంతరం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోజరిగిన తిరుగుబాటుతో బిజెపి షిండే వర్గం కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో మార్పు అనివార్యం అని అందుకు ప్రతిపక్షాలు ఆబాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పవార్ అన్నారు. మహాభారతంలో అర్జునుడు ఒకవేళను ఎలా గురిపెట్టాడో ఇపుడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే మాలక్ష్యను గురిపెట్టి ఉన్నాయని అన్నారు. ఠాక్రే మాట్లాడుతూ సీట్ల వాటాలు ఇవన్నీ కూడా సమీపించేకొద్దీచర్చలు జరుగుతాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌సిపి ఎస్‌పి, శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీలపట్ల ఆదరణ పెరిగిందని ఈ ఉభయ పార్టీల తరహాలోనే వామపక్ష పార్టీలు, రైతులు, కార్మికుల పార్టీ కూడా మాతోనే ఉన్నాయని, వాటికి మేం లోక్‌సభలో సీట్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఈ పార్టీలను కూడా తమలో భాగంచేసు కోవాలని, అందుకే వారినిసైతం కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈచిన్నపార్టీలతోకూడా కలిసి వెళతామన్నారు. రాష్ట్రబడ్జెట్‌పై స్పందించిన శరద్‌పవార్ ఖాళీజేబుతో మార్కెట్‌లోకి వెళితే ప్రయోజనం ఏముంటుందని, ఇది కేవలం కొద్దిరోజులకేనని వాస్తవాలు మీకే తెలుస్తాయని అన్నారు. మహిళలకు నెలసరి 1500 రూపాయలు భృతితో పాటు యువకుల ఉచిత ఎల్పిజి సిలిండర్లు, నిరుద్యోగ యువతకు పదివేల రూపాయల భృతి ఇచ్చి వృత్తినైపుణ్యంలో తర్ఫీదు వంటివాటితో ఏక్‌నాథ్ షిండేప్రభుత్వం 2024-25 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.

# అయోధ్యలో రామ్‌పథ్ రోడ్డుకు భారీ గుంతలు



**లక్నో,జూన్ 30:** అయోధ్యలో రూ.311 కోట్ల ఖర్చుతో నిర్మించిన రామ్‌పథ్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోతోంది. రామమందిరానికి దారితీసే 14 కిలోమీటర్ల ఈ వలయాకార రహదారిపై అలయ గేటుకు అరకిలోమీటరు దూరంలోనే ఒక మీటరు వ్యాసార్థం కలిగిన గొయ్యితోపాటు ఆలయానికి 1.5 కిలోమీటర్ల దూరంలో అరమీటర్ల వ్యాసార్థంతో మరో రెండు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఇక అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌లో నిర్మించిన 40 మీటర్ల పొడవైన ప్రహరీ సైతం కుప్పకూలింది. పలు ఇళ్లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను వానలీరు ముంచెత్తింది. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన డ్రైనేజ్ వ్యవస్థ ధ్వంసం అయిందని, ఆలయ నిర్మాణానికి ముందు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని స్థానికులు చెపుతున్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వం హడావిడిగా నిర్మాణాలు పూర్తిచేయడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కాగా పలు ప్రాంతాల్లో రోడ్లు కుంగిపోయినేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనుల కోసం రోడ్లను దిగ్బంధించడంతో యాత్రికులు అవస్థలు పడుతున్నారు. రోడ్డునిర్మాణపరంగా వినిర్యోహితలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో రామమందిరం గర్భగుడిపైకప్పు లీకయిందని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ ఇటీవలే ఆరోపించిన సంగతి తెలిసిందే. అయోధ్య రామమందిరం నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు బిజెపిపై విరుచుకుపడ్డారు. ప్రార్థనా స్థలాలు కూడా బిజెపి దోపిడీ పనులుగా మారాయని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు కూడా.

# డిప్యూటీ స్పీకర్‌పదవి ఆయనకే ఇవ్వండి..!

## ఫైజాబాద్ ఎంపి అవధేశ్‌కు టిఎంసి అధినేత్రి సిఫారసు

**న్యూఢిల్లీ, జూన్ 30:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా మరోసారి ఎన్నికైనసంగతి తెలిసిందే. ఈనేపథ్యంలోనే డిప్యూటీ స్పీకర్ పదవిపై అన్నివర్గాల్లోను ఉత్కంఠ నెలకొంది. ఆపదవిని తమ కూటమి ఎంపికే ఇవ్వాలనికేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరుతోంది. మరోవైపు విపక్ష కూటమిలోని భాగమైన తృణమూల్‌కాంగ్రెస్ మాత్రం సమాజ్‌వాదీపార్టీ ఎంపికే ఆ సీటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తోంది. సమాజ్‌వాదీపార్టీకి చెందిన అవధేశ్‌ప్రసాద్ సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యలోని ఫైజాబాద్ నుంచి ఎంపిగా గెలుపొందారు. ఆయన మాత్రమే డిప్యూటీ స్పీకర్ పదవికి అర్హుడని భావించిన తృణమూల కాంగ్రెస్ అధిష్ఠానాన్ని అయనను కేటాయించాలని కేంద్రాన్ని ఆదివారం కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిప్యూటీ స్పీకర్‌పదవిపై అధికార విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 48 ఏళ్ల తర్వాత ఈపదవికి ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై విజయం సాధించి మరోసారి ఈపదవికి ఓంబిర్లా ఎన్నికయ్యారు. ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ పదవిలో తమ కూటమిలోని లోక్‌సభ సభ్యుడికి ఇవ్వాలని ఎన్‌డిఎ ఆలోచిస్తుండగా టిఎంసి మాత్రం ఆ పదవిపై భిన్నరీతిన స్పందించింది.



# ఆరోగ్యరీత్యా నువ్వు పోటీచేయకపోవడమే మంచిది

## జో బైడెన్‌కు బాల్యస్నేహితుడు జేపారిని లేఖ



**వాషింగ్టన్,జూన్ 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆరోగ్యరీత్యా బైడెన్ పోటీచేయకపోవడమే మంచిదని ఆయన బాల్యస్నేహితుడు ప్రముఖ రచయిత జేపారిని స్పందించారు. ఆయన రాసిన బహిరంగ లేఖ సిఎన్ఎన్ ఒపీనియన్ పేజిలో ప్రచురించారు. అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని మితవాద భావాలుకలిగి ఉన్నారని వారిలో బైడెన్ కూడా ఉంటారన్నారు. కానీ ఇపుడు నువ్వుకూడా నాలాగా చాలా ముసలివాడి అయిపోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగాశక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు అని మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్లుగా శరీరాలు ఇపుడు సహకరించవని ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతామని అన్నారు. అట్లాంటాలో గురువారం హాజరయిన డిబేట్ చూసాకా నాకు ఏడుపొచ్చినంత పనైందని వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బంది పడడటం కనిపిం చిందన్నారు. వేదికపై నువ్వు తడబడడం అయోమయంగా చూడటం నాకు స్పష్టంగా అర్థమైందని, నువ్వు ఎన్నటికీనువ్వు నీలో గట్టిదనంలేదు. పెకను బారిపోయావు. నీ పరిస్థితి చూసాక నాకు తెలియకుండానే ఏడ్చేశాను అన్నారు. నీకోసం దేశం కోసం కన్నీరుపెట్టాను అని జేపారిని తన బహిరంగ లేఖలో వెల్లడించారు.

# ‘మహాలక్ష్మి’తో టిజిఎస్ఆర్టీసీ సిబ్బందిపై పెరిగిన పనిఒత్తిడి

## కెఎంపిఎల్ తేవాలంటూ యాజమాన్యం కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో పాటే సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగింది. అయితే, ఆర్టీసీ బస్సులకు డ్రైవర్లు కేఎంపీఎల్ తీసుకు రావాలంటూ కౌన్సిలింగ్ నిర్వహిస్తుండటం ఇబ్బందికరంగా మారింది. కొన్ని రూట్‌లలో వెళ్లే బస్సులకు కేఎంపీఎల్ ఎందుకు రావడం లేదని అధికారులు డ్రైవర్లను ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటే కండక్టర్లకు ఆదాయం తీసుకువచ్చేలా టార్గెట్ కూడా విధిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణికుల సామర్థ్యం 50 మంది వరకు ఉంటుందనీ, గతంలో సామర్థ్యానికి మంచి అదనంగా కేవలం 10 నుంచి 20 మంది వరకు మాత్రమే ప్రయాణం చేసే వారనీ, మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తరువాత ప్రస్తుతం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 80 నుంచి 100 మంది వరకు ప్రయాణిస్తున్నారనీ, దీంతో సంస్థ విధించిన టార్గెట్‌ను ఎలా సాధించాలా అని కండక్టర్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మహాలక్ష్మి పథకంలో భాగంగా తమపై విపరీతమైన పని ఒత్తిడి పెరిగినప్పటికీ అవసరం అయినప్పుడు లీవ్‌లు తీసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ఆర్టీసీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా కండక్టక్, డ్రైవర్లకు డే డ్యూటీ, నైట్ డ్యూటీ అని ఉంటాయి. అయితే, యజమాన్యం మాత్రం రోజంతా పనిచేస్తేనే మరుసటిరోజు స్పెషల్ ఆఫ్ ఇస్తున్నారని పేర్కొంటున్నారు.

## సమాచార కమిషనర్ పోస్టులకు 180 దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర సమాచార చీఫ్ కమిషనర్, కమిషనర్ పోస్టులకు గాను 180కు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభ్వుం ఈ నెల 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ గడువు శనివారం సాయంత్రంతో ముగిసింది. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన నోటిఫికేషన్‌కు సంబంధించి 480కు పైగా అప్లికేషన్లు ఉన్నాయి. ఈ దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకోనుండటంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్‌కు వచ్చిన 180తో కలిపి దాదాపు 660 దరఖాస్తులను పరిగణలోకి తీసుకోనున్నారు. చీఫ్ కమిషనర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న వారిలో పలువురు పదవీ విరమణ చేసి ఐఏఎస్ అధికారులు కూడా ఉన్నారు. అలాగే కమిషనర్ పదవులకు కొందరు గ్రూప్ 1 అధికారులు, అడ్వకేట్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

## ఎన్టీపిసి రూ.12 వేల కోట్ల సేకరణకు ఆమోదం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఎన్టీపీసీ నిధులను భారీగా సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బాండ్ల ద్వారా సంస్థకు అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు గాను బాండ్లు, నాన కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా 12 వేల కోట్ల రూపాయల మేర నిధులను సేకరించాడానికి ఎన్టీపీసీ పాలక వర్గం ఆమోదం తెలిపింది. పన్ను విధించదగిన, పన్ను రహిత, సంచిత, సంచితం కాని, నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా ఈ మొత్తాన్ని సమకూర్చుకోవాలని పాలకవర్గం తీర్మానించినట్లు సంస్థ అధికారులు వెల్లడించారు. ఇందుకు గాను ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిని అనుసరించ నున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలోపు ఈ మొత్తం నిధులను సమీకరించుకోవడం పూర్తవు తుందని ఎన్టీపీసీ అధికారులు పేర్కొన్నారు.

## డిఎస్సీ పోస్టులు 25 వేలకు పెంచాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 30, ప్రభాతవార్త:** డిఎస్సీ కింద టీచర్ పోస్టులను 25 వేలకు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని పోస్టులు భర్తీ చేసి, విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పీఆర్సీ కమిటీ రిపోర్ట్‌లో పేర్కొనగా, తెలంగాణ ప్రభుత్వం 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించటం సరికాదని అన్నారు. అదే విధంగా పదివేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్స్ ఇస్తే మరో పదివేల పోస్టులు వస్తాయని తెలిపారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవటంతో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు, సైన్స్, మ్యాథ్స్‌కు టీచర్స్ లేక ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు విద్యలో వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్

### రూ.లక్షన్నర విలువైన స్టిక్స్ పట్టివేత

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొని వస్తున్న హషిష్ డ్రగ్స్‌ను ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే కీసర మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రిత్విక్ అనే వ్యక్తి ఉత్తరాఖండ్ వెళ్లి అక్కడ కొంత కాలం ఉండి తిరిగి వస్తూ 80 గ్రాముల హషిస్ అనే రకం డ్రగ్స్‌ను తీసుకుని వస్తున్నాడనే సమాచారం ఆదివారం అందింది. నిందితుడు ఉత్తరాఖండ్ నుంచి ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి సికిందరాబాద్‌కు చేరుకున్నాడు. ప్రదీప్ రావు టీంతోపాటు సికింద్రాబాద్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్ సిబ్బందితో కలిసి కాపు కాచి అతను రైలు దిగగానే పట్టుకున్నారు. ఈ డ్రగ్స్ విలువ దాదాపు రూ.లక్షన్నర ఉంటుందని ప్రదీప్ రావు తెలిపారు. కాగా, డ్రగ్స్‌ను పట్టుకున్న ఎస్టీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఇడి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## బాలికపై అత్యాచారం కేసులో 10 మంది అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** బాలిక (12)ను కిడ్నాప్, సామూహిక అత్యాచారం కేసులో 10 మంది నిందితులను నేరేడ్‌మెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని చక్కోలు నరేశ్(26), హత్యానాయక్ (25), జేమ్స్ జేవియం (24), సిరిపంగ విజయ్‌కుమార్(23), వాగ్మరే బాలాజీ(23), గుడ్డంటి కృష్ణ(22), తొంటె కిరణ్‌కుమార్(26), బొల్లెపోగు అజయ్(23), ఇంజమూరి మధు(30), వాగ్మరే దీపక్(25)లుగా గుర్తించారు. వినాయక్ నగర్‌లోని చిన్న చిన్న వృత్తుల్లో పని చేస్తున్న ఈ పదిమందిలో ఏడుగురు నేర నేపథ్యం కలిగి ఉన్నట్లుగా, గంజాయి వంటి మత్తు పధార్థాల వ్యసనపరులుగా పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, చక్కోలు నరేశ్ కాచిగూడలో నివాసముంటున్న బాధితురాలితో తెలిసిన మిత్రుల ద్వారా స్నేహాన్ని పెంచుకుని, ప్రలోభపెట్టాడు. అనంతరం వినాయక్‌నగర్ తీసుకువచ్చి ఆమెపై లైంగిక దాడి చేశాడు. కొద్ది రోజుల్లో ఆమెను తన స్నేహితులైన మిగతా నిందితులకు పరిచయం చేశాడు. ఈ క్రమంలో జూన్ 25న బాధితురాలిని వినాయక్ నగర్‌కు తీసుకొచ్చిన నరేశ్ థమ్సప్‌లో గంజాయి కలిపి ఆమె చేత తాగించగా, పొద ల్లోకి లాక్కెళ్లిన పదిమంది నిందితులూ అత్యాచారానికి పాల్పడ్డారు. నింది తులలోని ఒకరి ఇంటికి తీసుకెళ్లి మరోసారి లైంగిక దాడి చేశారు. ఆ ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పది మంది నిందితులనీ అరెస్ట్ చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించి మమ్మల్ని ఆదుకోండి

### అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసాం
### 12,769 పంచాయతీల్లో రూ.2,500 కోట్ల బకాయిలు
### గవర్నర్‌ను కలిసిన సర్పంచ్ ఫోరం నేతలు



రాజ్‌భవన్‌లో ఆదివారం గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ సర్పంచ్‌లు సంఘం నాయకులు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలను అప్పులు చేసి అభివృద్ధి చేశామని, ప్రస్తుతం తాము చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో దాదాపు రూ.2500 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం విడుదల చేయడంలో తీవ్రజాప్యం చేస్తుందని, తక్షణమే ఆ బకాయిలను విడుదల చేయాలంటూ గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను సర్పంచ్ సంఘం నేతలు కోరారు. తెలంగాణ సర్పంచ్‌లు సంఘం ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో 2019-2024 మధ్య కాలంలో సర్పంచ్‌లుగా కొనసాగి రాష్ట్ర వ్యాప్తంగా సొంత గ్రామపంచాయతీల పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గవర్నర్‌కు వివరించారు. గ్రామపంచా యతీలలో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠదామాలు, మన ఊరు-మన బడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టామని సర్పంచ్‌లు పేర్కొన్నారు. తెలంగాణ గ్రామపంచాయ తీలను దేశంలో ఆదర్శంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో తమవంతు కృషి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పారి శుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశ పెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచా యతీలుగా తీర్చిదిద్దామని గవర్నర్‌కు వివరించారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయం లో నిధులు అందకపోవయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సొంత డబ్బులు వెచ్చింది అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి మేము అధికారంలో ఉన్నప్పుడు గానీ, మా పాలక మండలి గడువు ముగిసి ఐదు నెలలు కావోస్తున్న ఇప్పటివరకు మా పెండింగ్ అందలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలు సర్పంచ్‌లు పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు, గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, వర్ణించలేని పరిస్థితుల్లో ఉన్నాయని గవర్నర్‌ను కలిసి వివరించారు. అదేవిధంగా అప్పులుచేసి ఖర్చుపెట్టిన సర్పంచులకు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ విషయంపై అధికారులు, ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీలను అభివృద్ధిపరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచ్‌ల పెండింగ్‌లను మొత్తం విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. ఈ విషయంలో గవర్నర్ సాకుకూలంగా స్పందించారని, పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంలో ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు హామి ఇచ్చారని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనర్సింహారెడ్డి, సుర్వియాదయ్యగౌడ్ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఉపాధ్యక్షులు మధు సూదన్‌రెడ్డి, సుభాష్ ఆరుట్ల, లక్ష్మీప్రసన్నరెడ్డి, గణేష్, రాజేందర్, సముద్రాల రమేష్ ఉన్నారు.

# నాణ్యమైన బోధనకు అనుగుణంగా టీచర్ల బదలీలు

### రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు 1,739
### ఆదివారంరాత్రి ముగిసిన బదలీ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ
### సోమవారం ఉదయం నుంచి ఆన్‌లైన్‌లో బదలీల వివరాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** ప్రతి విద్యార్థికి ప్రాథమిక,ప్రాతమికోన్నత పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు వీలుగా బదిలీల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఎక్కువ మంది పిల్లలున్నచోట తక్కువ మంది ఉపాధ్యాయులు, తక్కువ మంది పిల్లలున్నచోట ఎక్కువ మంది పిల్లలు, అసలు పిల్లలు లేని పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు ఉండటంతో విద్యాప్రమాణాలు నానాటికి పడిపోతున్నాయి. ఈ క్రమంలో పిల్లలు,ఉపాధ్యాయుల నిష్పత్తిలో హేతుబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా గతంలో ఉన్న మార్గదర్శకాలను కొంత సవరించింది. పాఠశాల విద్యాబోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. గతంలో 0 నుంచి 19 వరకు విద్యార్థులున్న పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు,20 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఇద్దరు, 61 నుంచి 90 వరకు విద్యార్థులున్న పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా గత ప్రభుత్వం 2015లో జీవో నెం.17,2021లో జీవో నెం.25 జారీ చేసింది.ఈ సంఖ్యలో హేతుబద్ధత లోపించడంతో దానిని సవరించి, మరింత మెరుగైన బోధన అందేలా ప్రభుత్వం నూతన బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల సంఖ్య,వారికి మెరుగైన విద్యాబోధనను దృష్టిలో ఉంచుకొని తాజాగా ఆయా పాఠశాలలకు పోస్టులు కటాయింపు చేశారు. ప్రస్తుతం 1 నుంచి 10 మంది విద్యార్థులున్న పాఠశాలలకు ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 40 మంది వరకు విద్యార్థులున్న పాఠశాలలకు ఇద్దరు,41 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలలకు ముగ్గురు, 61పైన విద్యార్థులున్న పాఠశాలలకు ఆ పాఠశాలకు మంజూరైన పోస్టులన్నింటిలోనూ ఉపాధ్యాయులను నియమిస్తారు. ఆయా పోస్టుల భర్తీకి అనుగుణంగా సెకండరీ గ్రేట్ టీచర్ల(ఎస్‌జిటి) బదిలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యలకు అనుగుణంగా ఖాళీలను ఆన్‌లైన్‌లో చూపారు. ఇప్పటికే ఉపాధ్యాయులు(రంగారెడ్డి జిల్లా మినహా) తమ వెబ్ ఆప్షన్లు దాదాపు ఇచ్చారు. ఆదివారం రాత్రి ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. వాటిని పరిశీలించిన తర్వాత సోమవారం ఉదయం ఉపాధ్యాయులు పెట్టుకున దరఖాస్తుల ఆధారంగా ఆయా పాఠశాలలకు వారిని బదిలీ చేసి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. సోమవారం ఉదయం నుంచి రంగారెడ్డి జిల్లాలోని పాఠశాలల్లో ఖాళీలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియ ప్రారంభించి మూడు రోజుల్లో దానిని పూర్తి చేస్తారు.

పిల్లలు లేని పాఠశాలలకు బదిలీ ఆప్షన్ ఇవ్వని ప్రభుత్వం

రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1,739 ఉన్నాయి. వాటిల్లో ఇప్పటికే 1,609 మంది ఉపాద్యాయులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఆయా పాఠశాలల్లో ఒక్క విద్యార్థి లేనందున ప్రస్తుత బదిలీల్లో ఆ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించరు. ఎనిమిది సంవత్సరాలు పూర్తి కాని మారు మాత్రం ఆ పాఠశాలల్లోనే ఉంటారు. బదిలీల ప్రక్రియ పూర్తయి సోమవారం ఉదయం పోస్టుల కేటాయింపు తర్వాత విద్యార్థులు లేని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎంతమంది అనేది స్పష్టత వస్తుంది. విద్యార్థులు లేని పాఠశాలల్లో ఒకరిద్దరు విద్యార్థులు చేరినా,అంతకన్నా ఎక్కువ సంఖ్యలో పెరిగితే వారి సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయిస్తారు. ఒక్క విద్యార్థి లేని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు బదిలీ కావాలని కోరుకుంటే ప్రభుత్వం వెంటనే బదిలీ చేస్తుంది. 1 నుంచి పది మంది విద్యార్థులున్న పాఠశాలలు రాష్ట్రంలో 844 ఉండగా, ఆ పాఠశాలల్లో పిల్లలు-5,985 మంది,ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు-1,275 మంది ఉన్నారు. 11 నుంచి 40 మంది విద్యార్థులున్న పాఠశాలలు-633 ఉండగా, ఆ పాఠశాలల్లోని పిల్లలు 18,655 మంది, ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 1,654 మంది ఉన్నారు.41నుంచి 60 మంది పిల్లలు ఉన్న పాఠశాలలు 311 ఉండగా, ఆ పాఠశాలల్లో పిల్లలు 15,937 మంది, ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 1,129 మంది ఉన్నారు.

**ప్రతిపైసా సద్వినియోగం కావాలనే సంకల్పంతో..**

విద్యపై పెట్టే వ్యయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి వ్యయంగా కాక భావితరాలపై పెట్టేపెట్టుబడిగా భావిస్తున్నారు. అందుకునే శిక్షణ పొంది, నైపుణ్యం,అపార అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధనలు విద్యార్థులకు అందేలా చూడాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థి,ఉపాధ్యాయ నిష్పత్తిని హేతుబద్ధీకరించాలని ఆదేశించారు. విద్యార్థులు లేనిచోట ఉపాధ్యాయుల సామర్థ్యం వృధా కావద్దనే బదలీల్లో విద్యార్థులు లేఇన పాఠశాలలను వెబ్ ఆప్షన్‌లో బ్లాక్ చేశారు. మిగిలిన పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఖాళీ లను చూపారు. ప్రస్తుతమున్న విద్యార్థులకన్నా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరితే పెరిగిన విద్యా ర్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయింపు చేస్తారు.

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

### విదేశీ కరెన్సీ అక్రమ మార్పిడి గోల్‌మాల్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రపంచం లోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా పేరుగాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమాలను నిరోధించేందుకు వున్న కస్టమ్స్ అధికారుల గోల్‌మాల్ వ్యవహా రాలపై సిబిఐ కేసు నమోదు చేసింది. గత మార్చి నెల 16వ తేదీన అక్రమంగా విదేశీ కరెన్సీని ఇక్కడి కస్టమ్స్ అధికారులు కొందరు నేరగాళ్ల నుంచి జప్తు చేయగా వీటిలో కొంతమేర అధికారులు కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది. విమానాశ్రయంలోని సిటీ సైడ్ అరై వల్ ఏరియాలో నలుగురు వ్యక్తులు విదేశీ కరెన్సీ, స్వదేశీ కరెన్సీని అక్రమంగా కలిగివున్నందుకు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట కస్టమ్స్ విభాగంలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న ఓం ప్రకాష్ దత్తా, సంజయ్ పాల్ అనే ఇద్దరు పలు దేశాలకు చెందిన కరెన్సీని మార్పిడి చేస్తుండగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవ డం విదితమే. పట్టుబడ్డ విదేశీ కరెన్సీలో యూఎస్‌డి, సౌదీ రియాల్స్, దిర్హామ్, ఒమన్ రియాల్స్, సింగపూర్ డాలర్, కువైత్ దినార్‌లు వున్నాయి. ఇదే సమయంలో పాతబస్తీలోని బహదూర్ పురాకు చెందిన గులాం అలీ, అతని కుమారుడు సాజిద్‌లు నాలుగు లక్షల నాలుగు వేల రూపాయల బారత కరెన్సీని తీసుకువెళుతుండగా ప ట్టుబడ్డారు. కాగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది విదేశీ, స్వదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. విదేశీ, స్వదేశీ కరెన్సీని విమానాశ్రయంలో క స్టమ్స్ విభాగంలో సూపరింటెండెంట్ క్యాడర్‌లో వున్న చక్రపాణి, శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ పంకజ్ కుమార్ గౌతంలు అందుకున్నారు. అనంతరం ఇందులో వారు కొం తమేర కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది. ఇందుకుగానూ వీరిపై సిబిఐ కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది. ముగ్గురి ఇళ్లతో పాటు కార్యాలయాలపై సిబిఐ దా డులు చేసి కీలక పత్రాలను జప్తు చేసింది. గోల్‌మాల్ వ్యవహారం శంషాబాద్ విమానాశ్ర యంలో చాలా కాలంగా జరుగుతోందని సిబిఐ తేల్చింది.

## భద్రాద్రి థర్మల్ కేంద్రంలో పిడుగు

### నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో గల ఒకటో యూని ట్‌పై పిడుగు పడింది. శనివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంతో ఒక్కసారిగా మంటలు చెల రేగడంతో వెంటన్ అప్రమత్తమైన అధికారులు యూనిట్-1లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పిడుగు సరిగ్గా జనరేటింగ్ ట్రాన్స్‌ఫ్రర్మర్‌పై పడడంతో భారీగా మండలు ఎగిసిపడ్డాయి. దీంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ దుర్ఘటనలో 30 కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా 270 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. అయితే యూనిట్-1 పునరుద్ధరణకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం కసరత్తు

### కాంగ్రెస్ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** కొత్త ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనతో కొలువుల జాతర కొనసాగుతోంది, ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు భరోసాగా నిలబడిందని కాంగ్రెస్ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ మీడియా కమిటీ ఛైర్మన్ ‘ఎక్స్’ వేదికపై ఆసక్తికరమైన పోస్ట్‌చేశారు. జాబ్‌క్యాలెండర్ అమలుకు రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసిందని త్వరలోనే ఆచరణలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని ఆయన ఎక్స్‌వేదికగా తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ల లికేజి, రిజర్వేషన్ల వివాదాలు, ఫలితాలు నిలిపివేతలు,కోర్టు కేసులు నిరుద్యోగుల కంటి మీద కునకు లేకుండా చేశాయని దాదాపు నాలుగు లక్షల మంది దరఖాస్తు చేసుకున్న గ్రూప్ 1 పరీక్షను హైకోర్ట రెండు సార్లు రద్దుచేసిందని గుర్తుచేశారు. గత పాలకవర్గాన్ని తప్పించి కొత్త ఛైర్మన్‌ను, బోర్డు సభ్యులను నియమించిందని యుపిఎస్‌సి తరహాలో టిజిపిఎస్‌సి పరీక్షల నిర్వహణను కూడా కట్టుదిట్టం చేసిందని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్ళి యూపిఎస్‌సి ఛైర్మన్‌ను కలిసి జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల పరిధిలో ప్రధాన అడ్డంకిగా మారిన కోర్టుకేసులో చిక్కుముడలన్నిటిని అధిగమించి అధికారంలోకి వచ్చిన మూడు నెలలోనే 28,942 మంది నిరుద్యోగులకు ప్రభుత్వం నియామకపత్రాలను అందించింది అని ఆయన తెలిపారు. రిజర్వేషన్ రోస్టర్‌పాయింట్ల విషయంలో కూడ ఏలాంటి న్యాయపరమైన చిక్కులు ఏర్పడకుండా సామాజిక న్యాయం భారత రాజ్యాంగం అనుగుణంగా జరిగేందుకు వీలుగా చిత్తశుద్దితో ఏ లోపాలు లేకుండా అమలు చేస్తున్నదితెలంగాణ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. గ్రూప్1 ఫలితాలను టిజిపిఎస్‌సి రేపో ఎల్లుండో ఫలితాలు వెల్లడించడానికి సన్నాహాలు చేస్తున్నదని ఆయన తెలిపారు. గ్రూప్-2 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం ఆగస్టులో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 27 నోటిఫికేషన్లుజారీచేయగా ఇప్పటి వరకు ఐదు నోటిఫికేషన్లకు సంబంధించిన పేపర్లు లీక్ కావడంతో పరీక్ష రద్దుచేయబడినాయని ఆయన తెలిపారు. కొత్తప్రభుత్వం గ్రూప్4ఫలితాలు విడుదలచేసింది, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తున్నది, వ్యవసాయ, మెకానికల్ ఎలక్ట్రికలన విబాగాల పోస్టుల ఎంపిక జాబితా విడుదల చేశారు.581 హాస్టల్ సంక్షేమ అధికారుల పోస్టులు కూడా జూన్ 29లో దరఖాస్తుచేసుకోవడానికి వీలుగా నోటిఫికేషన్ జారీచేశారు,

## సింగరేణి సిఎండి బలరామ్‌కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌ను పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకున్న చర్యలతో పాటు, పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు చేసిన కృషికి గుర్తిస్తూ ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ ప్రతిష్టాత్మకమైన ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డుకు ఎంపిక య్యారు. ఈ మేరకు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో ఫౌండేషన్ నిర్వహించిన 2024 అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ఆ సంస్థ ఎండి అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ అధికారులు బలరామ్‌కు ఈ అవార్డును అందచేశారు. సింగరేణి కాలరీస్ సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా, అదరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని కలిగించేందుకు కృషి చేశారు. ఇందులో భాగంగా తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటడంతో పాటు, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను (మినీ ఫారెస్ట్) సృష్టించినందుకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఎండి వర్మ తెలిపారు. కాగా దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రైవేటు రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులను గుర్తించి ప్రతీ ఏటా వారికి అవార్డు ఎంపిక చేస్తున్నట్లు వెల్లడించారు. బహుమతి ప్రదానం అనంతరం బలరామ్ మాట్లాడుతూ పచ్చదనాన్ని కాపాడదంతో పాటు, స్వచ్చందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు తమ సంస్థ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

### నిరుద్యోగుల అంశంపై మాజీమంత్రి హరీశ్‌రావు




మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని, కోదండరాం పిల్లల హక్కుల పట్ల పూర్తి బాధ్యత తీసుకోవాలని, ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ముందుకు రావాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. మోతీలాల్ నాయక్ ఏడు రోజుల నుండి అమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేకపోవడం దురదృష్ణకరమన్నారు. గాంధీఆస్పత్రి ప్రాంగణంలో నిరాహారదీక్ష చేస్తున్న మోతీలాల్‌ను ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ దీక్షను విరమించాలని, కలిసి ప్రభుత్వంపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. నిరుద్యోగుల కోసం ప్రొఫెసర్ కోదండరాం, రియాజ్, బాల్మూరి వెంకట్, మురళి, రేవంత్‌రెడ్డిలు అశోక్‌నగర్‌లో కోచింగ్ సెంటర్ల చుట్టు తిరిగారని, బస్సు యాత్రలు కూడా చేశారన్నారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్‌కు తీసుకువచ్చి ప్రామిస్ చేయించారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చిన మాట తప్పారన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ చేసి ప్రమాణం ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు రెచ్చగొట్టే విధంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేసి, గ్రామాల్లోకి వెళ్లి ఓట్లు వేయాలని అడి గారని, చిటికెలో చేస్తా అన్నారని తెలిపారు. 7నెలలు గడిచినా చేయడం లేదన్నారు. బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగులు, యువకులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇదేనా ప్రజాపాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో చెప్పినట్లుగా గ్రూప్ వన్ మెయిన్స్ ఎల్జిబిలిటీ 1:50 నుంచి 1:100 పెం చాలన్నారు. ఒక్కో పోస్టుకు మెయిన్స్‌కి వంద మంది పోటీపడే అవకాశం కల్పిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యో గులకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలని చెప్పారు. లేదంటే నిరుద్యోగుల తరపున మరో పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమవు తుం దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



2016లో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ అరకు కాఫీ సేవిస్తున్న దృశ్యం(ఫైల్)

# అరకు కాఫీ..భేష్

## ప్రధానికి నచ్చిన ఈ కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తెస్తాం: ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీని ఈ కాఫీ ఆకట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరో సారి అరకు కాఫీ ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.గిరిజనులు పండించే అరకు గొప్పతనం గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) పోస్టు పెట్టారు.2016లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి విశాఖలో అరకు కాఫీ రుచి చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.మోడీ ట్వీట్‌పై స్పందించిన చంద్రబాబు అరకు కాఫీని గిరిజన సోదరీమణులు ప్రేమ,భక్తితో పండిస్తారని పేర్కొన్నారు. ఇది గిరిజన సాధికారత, ఆవిష్కరణలు సమ్మేళాని సూచిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపరమితమైన సామర్థ్యానికి ప్రతిబింబమని స్పష్టం చేసారు.దీన్ని గుర్తించి మేడ్ ఇన్ ఆంధ్ర ఉత్పత్తిని ఆమోదించి నందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ కల్పించే దిశలో చర్యలు చేపట్టారు.ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో అరకు కాఫీకి అత్యంత గుర్తింపు లభించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు, ఈ దశలో ఎప్పుడో 8 ఏళ్లనాటి అంశాన్ని గుర్తించుకుని మోడీ అరకు కాఫీపై ట్వీట్ చేయడం పట్ల చంద్రబాబు ఎంతో ఉత్సాహన్ని,ఆనందాన్ని వ్యక్తం చేసారు.

**టీ20 టీమ్‌కు అభినందనలు**

భారత్ టీ20 టీమ్ 17 ఏళ్ల తరువాత ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.2007లో టీ20 కప్‌ను ఎటువంటి అంచనాలు లేకుండా పోటీలో దిగి,అజేయంగా ఫైనల్స్ దక్షిణాఫ్రికాపై విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రోహిత్ శర్మ కేప్టెన్‌గా టీమ్‌ను విజయం దిశగా నడిపించారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు టీ-20 టీమ్‌ను అభినందించారు.ఇది దేశంమతటికి గర్వకారణమన్నారు.క్రికెట్‌తో సహా అన్ని క్రీడలు,ఆటగాళ్ళకు అండగా నిలుస్తామన్నారు.



## విభజన హామీల అమలుకు తెలుగు రాష్ట్రాలు కలసి నడవాలి

### తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో హామీల అమలుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రెండు తెలుగురాష్ట్రాలు కలసి నడవాలని తెలంగాణా మంత్రి పొన్నంప్రభాకర్ పిలుపునిచ్చారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణా భక్తులు దర్శనాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అలాంటి ఇబ్బందులు కొత్త ప్రభుత్వంలో తెలంగాణా భక్తులకు కలగకుండా చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ కొండగట్టులో సాంప్రదాయంగా స్వాగతం పలికామని, దర్శనం ఏర్పాట్లుచేశామన్నారు.తెలంగాణా భక్తులకు తిరుమలలో అదే ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలంగాణా మంత్రి పొన్నం అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమల ఆలయంలోనికి చేరుకున్న పొన్నంప్రభాకర్ ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైద్యంలో మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ఖమ్మం

## స్తంభాద్రి నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూన్ 30, ప్రభాతవార్త:** అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందంతో ప్రజానీకానికి నాణ్య తతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందిం చేందుకు స్తంబాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం జరిగింది. ఈ హాస్పిటల్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఖమ్మంలోని నెహ్రూనగర్‌లో నూతనంగా నిర్మించిన స్తంబాద్రి హాస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ఉమ్మడి జిల్లాలతోపాటుగా సమీప జిల్లాలో సమీప సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు వైద్యసేవలు పొందేందుకు ఖమ్మం జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో సామాన్య మద్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంబాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యంను అందుబాటులోకి తీసుకురావడం సంతోషాదాయకమని వారన్నారు. హాస్పిటల్‌లో ఒకే చోట దశాబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ వారి మన్ననలను పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్తంబాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరోసర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్, యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్లహర్షతే, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ డొగివర్తి కృష్ణ సుమంత్‌లు మాట్లాడుతూ



సువిశాలమైన స్థలంలో అరవై వేల చదరపు అడుగుల స్థలంలో 130 పడకల సౌకర్యంతో ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల వైద్య సేవలతో స్తంబాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం తమ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతామధు, నాయకులు నున్నానాగేశ్వరరావు, భాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, గల్లా సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ బిజె క్లైమెంట్, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జూన్ 30, ప్రభాతవార్త** : హామీల అమలులో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర బొగ్గుగనుల శాఖమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయకపోతే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాన్ని మెహిదీపట్నం పుల్లారెడ్డి కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో నాంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రదాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంతోనే కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజెపి పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుందని, ప్రజల ఆదరణను చూరగొంటూ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు గ్రేటర్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా ముందుకు వెల్లాలన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతం 14రాగా, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 34 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. హైదరాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ పార్టీకి అనుకూలంగా మారడంతోనే ఎంఐఎం పార్టీ గెలిచిందన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో సికింద్రబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, రాహుల్‌చంద్ర, వి. భుజేందర్‌కుమార్, అనీల్‌కుమార్, సందీప్‌సాయి, పవన్‌కుమార్, దేవర వంశీ, గంగాదర్, ముఖేష్, రవి, పడాల శేఖర్, మహిపాల్ సాగర్, సుజాత కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి పెన్షన్ల పంపిణి

- ఎపిలో నేడు ఆరంభం
- 65,18,496 మందికి రూ. 4,408 కోట్లు పంపిణి
- పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేయనున్న ఎపి సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జూలై1వ తేదిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లుకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం సీఎంవో కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జూలై1వ తేదిన 65లక్షల18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఫించన్లు పంపిణీ ఇతర విభాగాల సిబ్బంది సేవలను కుడా వినియోగించుకునేలా జిల్లా ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వం మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కాబట్టి ఫించన్లు పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

జూలై1వ తేదిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గంటలకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు తాను ప్రజలకు రాసిన లేఖను లబ్దిదారులకు అందించాలన్నారు.జూలై1వ తేదిన నూరుశాతం ఫించన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని 95శాతానికిపైగా ఫించన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఫించన్లు పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట,గంటకు పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు ఆయా కేటగిరిల్లో ఫించన్‌దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెలకు సంబంధించిన రూ.4వేలు అందిస్తామన్నారు.ఈ విధంగా పెన్షన్‌దారులకు జూలై1వ తేదిన రూ.7వేలు అందుతాయన్నారు. ఆగస్టు1 నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు.ఫింఛను పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్‌ను పంపడం జరిగింద న్నారు. దానిని అందరు ఫించన్ పంపిణీ అధికారులు డౌన్లోడు చేసుకోవాలని చెప్పారు. ఫించన్లు పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కుడా వినియోగించుకోవాలన్నారు.

**నేడు పెనుమాకలో పెన్షన్లును పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై1వ తేదిన ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాకలో ఉదయం 6గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు,ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్దమైంది.

# కొత్త క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయాలి

## ప్రధాని నరేంద్రమోడీకి బిఆర్ఎస్ నేత వినోద్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** జూలై1వ తేదీ నుంచి దేశ వ్యాప్తంగా అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలను నరేంద్రమోడీ సర్కార్ వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. ఈ వివరాలను తెలుపుతూ ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని 348 ఆర్టికల్ ప్రకారం కొత్త చట్టాలు ఇంగ్లీష్‌లోనే అమలు చేయాలని ఉందని గుర్తు చేశారు. దానికి భిన్నంగా కొత్త చట్టాల పేర్లు హిందీలో పెట్టారని ఆరోపించారు. బలవంతంగా అన్ని రాష్ట్రాలపై హిందీ సంస్కృతిని రుద్దాలని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చూస్తున్నారన్నారు. ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసీ)ని భారతీయ న్యాయ సన్నిహితగా మార్చారని వినోద్ కుమార్ అన్నారు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌ను భారతీయ నాగరిక సురక్ష సన్నిహితగా పేరు మార్చారని, భారతీయ సాక్ష్యాధారాల చట్టాన్ని భారతీయ సాక్ష అభియాన్ అని పేరు మార్చారని చెప్పారు. దిక్షణ భారత దేశంపై బలవంతంగా హిందీ రుద్దటమేమిటని ఆయన ప్రశ్నించారు. కొత్త క్రిమినల్ చట్టాల అమలును నిలిపేయాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు ఇందిరా జైసింగ్ రాసిన లేఖపై మూడువేల మంది మేధావులు సంతకాలు చేశారని వినోద్‌కుమార్ గుర్తు చేశారు. అలా సంతకాలు చేసిన వారిలో మహాత్మా గాంధీ మనవడు ఉన్నారని తెలిపారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా అన్నదాతలు ఉద్యమిస్తే వెనక్కు తీసుకున్నారని చెప్పారు.

# బొగ్గు బ్లాకుల వేలంపై ఐదు నుంచి ఆందోళనలు

## ప్రత్యామ్నాయశక్తిగా సిపిఐ ఎదిగేలా కృషి చేస్తాం

## ప్రజల్లో కమ్యూనిస్టు భావజాలం ఉంది: మీడియాతో కూనంనేని



మీడియాతో మాట్లాడుతున్న సిసిపి రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** బొగ్గుగనుల వేలాన్ని అడ్డుకుంటామని ఇందుకోసం సిపిఐ ఆధ్వర్యంలో 5వ తేది నుండి ఆందోళనలు చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు భావజాలం దాగి ఉందన్నారు. ఈ రాష్ట్రంలో బిజేపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్‌పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను అదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి 10జిల్లాల్లోనూ కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. పార్టీ విస్తృతికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పొత్తులు అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవసరం లేకుండా భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తున్నామని కూనంనేని తెలిపారు.తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, కమ్యూనిస్టుల బలంగా ఉన్న చోట కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధించిందని కమ్యూనిస్టులు బలమీనంగా ఉన్న చోట బిజేపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని డిఎంకె మాదిరి,మిత్ర పక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని కూనంనేని సూచించారు.

**కమ్యూనిస్టుల కార్యక్రమాల వల్లనే..**

కమ్యూనిస్టుల బిజేపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి బలం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు తెలిపారు. బిజేపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని ఆయన అన్నారు.

**బిజెపి, బిఆర్ఎస్ దొందుదొందే**

బొగ్గు బ్లాకుల విషయంలో బిజేపి, బీఆర్ఎస్‌ది ఒక్కటే వైఖరి అని బిజేపి, ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకు వస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని సాంబశివరావు తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మొదలైందని కోయగూడెం అరవిందో కంపెనీకి, మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. బొగ్గు బావుల విషయంలో బిజేపికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్దాలు చెప్పడంలో మోడీనే మించిపోయారన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు ఉత్పత్తిని అప్పగించినప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు.

### భారత్, దక్షిణాఫ్రికా టి.20 ఫైనల్ మ్యాచ్‌పై

# పాతబస్తీలో బెట్టింగ్

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు నేరగాళ్లు.. రూ.25.55 లక్షల నగదు జప్తు



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బెట్టింగ్ రాయుళ్లు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** వెస్టిండీస్‌లో శనివారం నాడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన టి.20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను పాతబస్తీలో ఇద్దరు పందెంరాయుళ్లు బెట్టింగ్ కాశారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 25 లక్షల 55 వేల రూపాయల నగదును, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర ఆదివారం నాడు మీడియాకు వెల్లడించా రు. నగరంలోని శ్రీనగర్ కాలనికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సొహైల్ (28) చాలా కాలంగా క్రికెట్ బెట్టింగ్ చేస్తున్నాడు. తనకు తెలిసిన నేరగాళ్ల ద్వారా దీనికి సంబం ధించిన సరంజామాను కొనుగోలు చేసి వాటి ద్వారా నగరంలో తనకు పరిచయం వున్న కొందరి ద్వారా పందెం కాస్తున్నాడు. శనివారం నాడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన టి.20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఇదే రకంగా ఇతగాడు పందెం కాశాడు. పాతబస్తీలోని ఐఎస్ సదన్ ప్రాంతంలో గల ఓ ప్రాంతాన్ని ఇతను వేదికగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఇతని స్నేహితుడు అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫర్హతుల్లా (55) సహాయం తీసుకున్నాడు. ఇద్దరు కలిసి తమకు తెలిసిన వ్యక్తుల నుంచి భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య టి.20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను టీవీలో చూస్తూ పందెం కాయసాగారు. ఇదే సమయలో కొందరు వ్యక్తుల నుంచి నేరుగా డబ్బులు వసూలు చేశారు. కాగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అర్ధరాత్రి సమయంలో వీరి స్థావరంపై దాడిచేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేరగాళ్లతో పాటు వారి వద్ద వున్న 25 లక్షల 55 వేల రూపాయల నగదు, ఒక లాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిం దితులను తదుపరి విచారణ నిమిత్తం ఐఎస్ సదన్ పోలీసుల కు అప్పగించారు.



# విజయ్ ఆంటోనీ 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలు నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను జులైలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఈ రోజు 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్ చేశారు.

'తుఫాన్' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎవరి గతంలో లేని, మరొకరి భవితగా మారిన ఓ వ్యక్తి కథ ఇదని ట్రైలర్‌లో చెప్పారు. తనకు ఎవరూ తెలియని ఓ ప్రాంతంలోకి వెళ్లి ఎవరూ తనను గుర్తుపట్టకుండా జాగ్రత్త పడుతుంటాడు హీరో విజయ్ ఆంటోనీ అతన్ని తన చీఫ్ శరత్ కుమార్ గైడ్ చేస్తుంటాడు. హీరోను ఓ కుటుంబం ఆదరిస్తుంది. మరోవైపు పోలీసు అధికారి మురళీశర్మ.. హీరో కోసం వేట సాగిస్తుంటాడు. ఇంతకీ ఎవరి గతంలోలేని హీరో గతమేంటి, అతని కోసం పోలీసు వేట ఎందుకు సాగుతోంది. కొత్త ప్రాంతంలో తనను ఆదరించిన కుటుంబం కోసం హీరో ఏం చేశాడు అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. సినిమాటోగ్రఫీ, బ్యూటిఫుల్ లోకేషన్స్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు, విజయ్ ఆంటోనీ ఇంటెన్స్, ఎమోషనల్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఇప్పటికే 'తుఫాన్' సినిమా నుంచి రిలీజైన పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా ఇన్‌స్టంట్‌గా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యేలా ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్రంలో విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్ మురళీ శర్మ తదితరు నటించారు.






## ఘనంగా ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. నందమూరి తారక రామారావుగారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రశ్యాతిగాంచిన సినీ నటీనటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' 2023 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో జరిగింది. 'కళావేదిక', 'రాఘవి మీడియా' ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన రూప, మురళీమోహన్, తెలుగు చలనచిత్ర మండలి అధ్యక్షులు కె. ఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి టి. ప్రసన్నకుమార్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారి పేరున అవార్డ్స్ పెట్టడం చాలా ఆనందకరం విషయం. నాకు ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు చిత్రరంగమైనా, రాజకీయ రంగమైనా సంచలనానికి మారుపేరు. సినిమా రంగంలో ఆయన వేయని పాత్ర అంటూ ఏదీ లేదు. అదేవిధంగా రాజకీయ రంగంలో పార్టీని ఎట్టి తొమ్మిది నెలల్లో ఘనవిజయం సాధించారు. అలాటి మహానుభావుడికి కొడుకుగా పుట్టడం ఏదో జన్మలో చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నాను. ఎన్టీఆర్‌గారిపేరు మీద ఫిలిం అవార్డ్స్ ఇస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కళావేదిక వారికి అభినందనలు అన్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత, ప్రొడ్యూసర్ గణపతి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారిపేరుమీద ఫిలిం అవార్డ్స్ ఇవ్వడం, ఈ ఈవెంట్‌లో నేను కూడా స్పాన్సర్‌గా ఉండడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కళావేదిక, రాఘవి మీడియా సంయుక్తంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయలని కోరుకుంటున్నానన్నారు. నందమూరి మోహన్ రూప మాట్లాడుతూ తెలుగుజాతి కోసం పుట్టి తెలుగువారి ఆత్మగౌరవం కోసం బ్రతికిన వ్యక్తి నందమూరి తారకరామారావు గారు. ఆయన ఒక లెజెండ్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ గర్వంగా తెలుగువాళ్లం అని చెప్పుకుంటున్నామంటే అది ఎన్టీఆర్‌గారి వల్లే. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనం నిర్వహిస్తున్న కళావేదిక, మరియు రాఘవ మీడియా వారి అభినందనలు అన్నారు. కళావేదిక మరియు రాఘవి మీడియా అధినేతలు మాట్లాడుతూ ఈవెంట్‌కి పిలవగానే విచ్చేసిన మురళీమోహన్‌గారికి, నందమూరి మోహన్‌కృష్ణగారికి, మోహన్ రూపగారికి మరియు ఇతర ప్రముఖులకి ధన్యవాదాలు. అదే విధంగా ఈవెంట్ ఇంతా బాగా జరగడానికి సహకరించిన స్పాన్సర్స్ వేగ జువెలర్స్ నవీన్‌గారు, మణిదీప్‌గారు కల్యాణ్‌గారి మరియు మాకు సహకరించిన అందరికీ ధన్యవాదలు తెలుపుకుంటున్నానన్నారు.

ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు గెలుచుకున్నారు మురళీమోహన్ మరియు నందమూరి మోహన్‌కృష్ణ. ఉత్తమ కథానాయకుడిగా ఆనంద్ దేవరకొండ, ఉత్తమదర్శకుడిగా సాయి రాజేష్, ఉత్తమ నిర్మాతగా సాహు గాపాటి, ఉత్తమ విలన్‌గా అజయ్, ఉత్తమ నూతన దర్శకుడిగా శ్రీకాంత్ ఓదెల, ఉత్తమ నూతన నటుడిగా తిరువీర్‌కి ఎన్టీఆర్ ఎఫలం పురస్కారలను గెలుచుకున్నారు. అలాగే బెస్ట్ లిరిక్ రైటర్‌గా కాసర్ల శ్యామ్, బెస్ట్ రైటర్‌గా కల్యాణ్ చక్రవర్తి, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా రఘు కుంచే, బెస్ట్ మేల్ సింగర్‌గా రాహుల్ సిప్లిగంజ్, బెస్ట్ ఫిమేల్ సింగ్‌రాగా మంగ్లీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్‌గా దాశరధి శివేంద్ర, బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్‌గా నాగేంద్ర, బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా విజయ్ పొలాకి , బెస్ట్ ఎడిటర్‌గా చోటా కే ప్రసాద్‌గారు. బెస్ట్ కమెడియన్‌గా రచ్చరవి, బెస్ట్ జ్యూరీ డైరెక్టర్‌గా త్రినాథ్ తదితరులు ఎన్టీఆర్ ఫిలిం అవార్డ్స్‌ని గెలుచుకున్నారు.

## ఆర్య-గౌతమ్ కార్తీక్ పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్ X ' షూటింగ్ పూర్తి



స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్X '. స్టార్ యాక్టర్ శరత్ కుమార్, నటి మంజు వారియర్ ఈ చత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. షూటింగ్ లాస్ట్ డేని టీం అంతా కలిసి సెలబ్రేట్ చేసుకుంది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల్ని భారత్, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరించారు. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ధిబు నినాన్ థామస్ ఈచిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా తన్వీర్ మీర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## చిరంజీవి నటించిన యాడ్‌కు దర్శకత్వం వహించిన సంజీవ్ రెడ్డి



డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో కోసం యాంటీ డ్రగ్ యాడ్‌ను తయారు చేసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ యాడ్‌కు దర్శకత్వం వహించారు యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి. ఈయాడ్ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రిలీజైంది. ఈ యాడ్‌ను టామాడ మీడియా ఎగ్జిక్యూట్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ యాడ్ గురించి ట్వీట్ చేస్తూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చేవారం నుంచి ఈ యాడ్‌ను తెలంగాణలోని ప్రతి థియేటర్‌లో ప్రదర్శించబోతున్నారు. డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు ఎలా పాడుచేసుకుంటున్నారో ఈ యాడ్‌లో ఆకట్టుకునేలా తెరకెక్కించారు సంజీవ్ రెడ్డి. డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారిపై చర్యలు తీసుకుంటూనే డ్రగ్స్‌కు బానిసైన వారికి చేయూత అందించి, వారిని మళ్లీ మంచి మార్గంలో పెట్టేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎలాంటి సపోర్ట్ అందిస్తుందో ఈ యాడ్‌లో ఎఫెక్టివ్‌గా చూపించారు. సంజీవ్ రెడ్డి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్‌రెడ్డి స్పందిస్తూ ఎవరి సినిమాలు చూస్తూ పెరిగి సినిమా ఇండస్ట్రీకి రావాలిఅనుకున్నానో ఆ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవిగారు భాగస్వామి అయిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ థియేట్రికల్ యాడ్‌లో నేనూ ఒక భాగమైనందుకు ఇక చాలు ఈ జన్మకి అనిపిస్తుంది. కానీ, మళ్లీ ఈ కోరికలకు ఉంతే ఉండదు అని అన్నారు.

## నరేష్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త సినిమా



కామెడీ మరియు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, విభిన్న చిత్రాలు, పాత్రలతో గొప్ప నటుడిగానూ పేరుతెచ్చుకున్నారు. ఇప్పుడు నరేష్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిదమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 30న 'మీరు అతని కంటి నుండి తప్పించుకోలేరు' అంటూ విలక్షణమైన కాన్సెప్ట్ పోస్టర్‌తో నిర్మాణ సంస్థ ఈ చిత్ర ప్రకటన చేసింది. సంకేత భాషతో రూపొందించిన ఈ పోస్టర్‌తో సృజనాత్మకంగా ఒక్క పోస్టర్‌తోనే విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా రానుందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సృజనాత్మక పోస్టరన సినీ ప్రేమికులలో మరియు అల్లరి నరేష్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సంకేత భాషలో దాచిన సందేశాన్ని డీకోడ్ చేయడానికి అందరూ ప్రయత్నిస్తున్నారు.

అల్లరి నరేష్ ఇటీవలి కాలంలో వైవిధ్యమైన, కొత్త కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలలో నటిస్తున్నారు. ఇక ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా కేవలం ప్రకటనతోనే అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. 'ఫ్యామిలీ డ్రామా' చిత్రంతో ప్రసంశలు పొందిన రచియత, దర్శకుడు మెహర్‌తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'బచ్చలమల్లి' బర్త్‌డే గ్లింప్స్ విడుదల

హీరో అల్లరి నరేష్ ఈ రోజు తన బర్త్‌డే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా తన అప్‌కమింగ్ మూవీ 'బచ్చల మల్లి' మేకర్స్ హీరో ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగనమ, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్‌లు అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేషు దండా, బాలాజీ గుత్తా చాలా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. హీరో ఇంటిదగ్గర లౌడ్ స్పీకర్‌లో భగవద్గీత ప్లే చేయడంతో గ్లింప్స్ ఓపెన్ అవుతుంది. అది హీరో నిద్రకు భంగం కలిగిస్తుందని దానిని ఫెరోషియస్‌గా రిమూవ్ చేస్తాడు. తర్వాత లోకల్ బార్‌లో స్టైల్ ఆల్కాహాల్ సేవించి, అక్కడ ఉన్న గూండాలతో ఫైట్ చేసిన ఎపిసోడ్ అదిరిపోయింది. 'ఏయ్ ఎవడికోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ అల్లరి నరేష్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ క్యారెక్టర్ మొండి వైఖరిని డిఫైన్ చేసింది. అల్లరి నరేస్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయ రామ్, హరితేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.



## ఆది సాయికుమార్ డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ'

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికీ సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్ సంస తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరిషెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న అవికాగోర్ పుట్టిరోజు సందర్భంగా చిత్రంలో ఆమె లుక్ రివీల్ చేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్.

ఈ సందర్భంగా దర్శకడు మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎవరూ టచ్‌చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఈ చిత్రంలో కథానియిక అవికాగోర్ సర పాత్రలో సాహసోపేతమైన పనులు చేసే శక్తివంతమైన అమ్మాయి పాత్రలో కనిపించనుంది. లక్ష్య సాధనలో ఆది పాత్రకు సపోర్ట్ చేస్తూ ఆయనకు తోడుగా నిలిచే పాత్ర. తప్పకుండా ఆమె కెరీర్‌లో ఈ పాత్ర, సినిమా మరిచిపోలేని చిత్రంగా నిలిచిపోతుంది. ఈ చిత్రంలో అవికాగోర్ తన నటనతో అందరి హృదయాలను హత్తుకుంటుంది. రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణాంతర పనులు మొదలుకానున్నాయి.



# తొలి మహిళా హెలికాప్టర్ పైలట్



**అమ్మాయిలు ఆంక్షల సంకెళ్లు దాటి అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారు.** ముఖ్యంగా దేశ రక్షణ వ్యవస్థలో భాగమైన త్రివిధ దళాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఆ మధ్య అవనీ చతుర్వేది ఒంటరిగా యుద్ధ విమానాన్ని నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. తాజాగా ఐఎన్ఎస్ రాజాలిహ ఎలికాప్టర్ ట్రెనింగ్ స్కూల్లో శిక్షణ పొందిన అనామిక బీ రాజీవ్ అరుదైన ఘనతను సాధించారు. తమిళనాడు అరక్కోణంలోని నౌకాదళ ఎయిర్ స్టేషన్‌లో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సబ్-లెఫ్టినెంట్ హోదాలో ప్రతిష్ఠాత్మక 'గెల్డెన్ వింగ్స్'ను అందుకున్నారు. అనతరం భారత నౌకాదళంలో మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా నియమితుల య్యారు. దీంతో అనామిక.. సీ కింగ్స్, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్, ఎంహెచ్-60 ఆర్ వంటి హెలికాప్టర్లు నడపడానికి అర్హత సాధించిన మొదటి అమ్మాయి. ఈ విమానాలు యాంటీ పైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘా కోసం వాడతారు. ఇందుకోసం ఆమె 22వారాల కఠిన శిక్షణ పూర్తిచేసుకున్నారు.

# పిల్లలకు ప్రకృతిని పరిచయం చేస్తూ..

**మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న పెద్ద చెట్ల గురించి చెప్పండి. గుర్తుకు రావడం లేదు కదూ! నగరాల్లో నివసించే వారికైతే అసలు ఉన్నాయో అన్న సందేహమూ కలుగుతుంది. ఇంత చిన్నవిషయమే తెలియకపోతే.. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో మాత్రం ఎలా తెలుస్తుంది అంటారు అశ్వతి జీరోమ్. తను ఆ జాబితాను తయారు చేయడమే కాదు.. పిల్లలకీ పెద్దవాళ్లకి ప్రకృతిని పరిచయం చేస్తున్నారామె. ఎలాగంటే..**



చిన్నప్పటి నుంచీ పచ్చని మొక్కలు మధ్యే పెరిగారు అశ్వతి. ఆ వయసులోనే మొక్కల పేర్లు వాటి శాస్త్రీయనామాలతో సహా చెప్పగలిగేవారట. వాళ్లమ్మ బోటనీ గ్రాడ్యుయేట్. ప్రతి మొక్క గురించి ఆమె కథలుగా చెప్పేవారట. ఇక సెలవులకు అమ్మమ్మ వాళ్ల ఊరెళితే ఆవిడ పిల్లలందరికీ ఒక్కో చెట్టు బాధ్యత అప్పగించేవారట. దాని పెంపకంలో జాగ్రత్తలన్నీ అర్థమయ్యేలా చెప్పేవారట. అలా అశ్వతికి పచ్చదనంపై ప్రేమ ఏర్పడింది. ఈమెది కొచ్చి. హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో పిజి చేసి, కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. 2018లో ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫిఫ్టీట్రీస్' పేరుతో ఒక ఛాలెంజ్ చూశారామె. ఇందులో చెట్లతో ఫొటో దిగి, వాటి గురించి కొన్ని వాక్యాలు రాయాలి. అది ఆమెను బాగా ఆకట్టుకుంది. పైగా పరిచయం ఉన్నవనే. ఎక్కడ చెట్టు కనిపించినా ఫొటో దిగి, పోస్ట్ చేసేవారు. తెలియని వాటి గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడమే కాదు, ఒక్కో కాలంలో వాటిలో వచ్చే మార్పులు, ఏ కాలాల్లో పూలు పూస్తాయో, కాయలు కాస్తాయో కూడా తెలుసుకునేవారు. ఓ రోజు తన దగ్గరున్న సమాచారానికి ఆమే ఆశ్చర్యపోయారట. పుస్తకాలు



నిండిపోవడమే కాదు, ల్యాప్‌టాప్‌లోనూ బోలెడు ఫైళ్లు ఫొటోలు. ఈ సమాచారం అందరికీ అందించాలి అనుకున్నారామె. దీంతో లాక్‌డౌన్‌లో 'నరటీస్ ఆఫ్ కొచ్చిన్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీ ఏర్పాటు చేసి, ఆ వివరాలను అందులో ఉంచు తున్నారు. కొచ్చిలో ఉన్న ప్రతి చెట్టు గురించీ ఆమె చెప్పేయగలరు. అంతేకాదు, అవి ఎక్కడ్నుంచి వచ్చాయో, వాటి చరిత్రనూ సేకరించి చెబుతారీమె. మొక్కలు, పర్యావరణంపై అవగాహన కలిగించడానికి 'నో యువర్ నైబర్‌హుడ్', ట్రీ వాక్, పార్క్ వాక్ వంటివీ నిర్వహిస్తున్నారు అశ్వతి. పిల్లలు, పెద్దలను అలా ప్రకృతిలోకి తీసుకెళ్లి మొక్కలు, చెట్ల వివరాలను చెబుతారు. ప్రకృతిలో సేదదీరేలా చేస్తున్నారు. నేను ముంబయిలో పనిచేశా. అయిదేళ్ల తరవాత కొచ్చికి వస్తే, నగర రూపమే మారిపోయింది. చెట్లు, వృక్షాల స్థానంలో రోడ్లు, బిల్డింగులు, వంతెనలు వగైరా వచ్చాయి. అభివృద్ధి మంచిదే కానీ.. అలా చెట్లను నరుకుతూ పోతే కాలుష్యం పెరిగి, మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిపై అవగాహన ప్రతి ఒక్కరిలోనూ వచ్చినప్పుడే మార్పు సాధ్యమవుతుంది అనిపించింది. అందుకే వాక్‌లు నిర్వహిస్తున్నా అంటోన్న అశ్వతి ప్రయత్నం అభినందనీయమే కదూ!

# ఉప్పు ఏది వాడుతున్నారు?

**ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే** దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?



**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లూ, గ్రిల్ వంటకా లకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్ :** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది.

**నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**సీ సాల్ట్ :** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు.

# ఇలా చేస్తే ఒత్తిడి దూరం..

నిద్రలేమి, నెలసరి **సమస్యలు..** ఇలా ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం. కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది. చిన్న చిన్న **వార్మప్‌లు..** నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు



లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి.లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని

## మొదటి మహిళ ..



సురేఖా యాదవ్‌ది మహారాష్ట్రలోని సాతారా జిల్లా. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తిచేసి, తొలి మహిళా లోకోపైలట్‌గా నియమితుల య్యారు. మొదటిసారి రైలుని నడిపి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులని అందుకున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ని నడిపి మరో రికార్డునీ సొంతం చేసుకున్నారీమె

# ఆరోగ్యానికి ఇత్తడి







ఇత్తడి మూకిట్లో బియ్యప్పిండి ఉప్మా వండితే అద్భుతంగా ఉంటుంది. అందులో దిబ్బరొట్టే చేస్తే ఆ రుచి అమోఘం. కానీ ఇప్పుడెవరు ఇత్తడి పాత్రలు వాడుతున్నారని అంటారా? ఇప్పుడవే ట్రెండు. ఇత్తడితో చేసిన కుక్కర్లు, పోపుల పెట్టెల దగ్గర నుంచి క్యారేజీలు, గరిటెలు, గిన్నెలు, గ్రాసులు ఇప్పుడు ట్రెండుగా మారుతున్నాయి. ఇవి చూడ్డానికీ బాగుంటాయి. ఆరోగ్యానికి మంచిదన్న కారణంతో వీటికి ఆదరణా పెరుగుతోంది.



















# నైవేద్యం

**ఆధ్యాత్మికం**



**ఒక విష్ణు భక్తుడు నిరంతరం** నారాయణ జపంలో మునిగి తేలు తుంటాడు. ఆ తాదాత్మ్య స్థితికి ఆనందించి.. అతడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు స్వామి. భగవానుడి రాకను ఊహించని భక్తుడు ఆశ్చర్యపోయి, ఆయనకు ఏం సమర్పించాలా అని చుట్టూ చూశాడు. ఒకే ఒక్క అరటిపండు కనిపించగా పరవశించాడు. చిత్రంగా పండును పడేసి, తొక్కను భగవంతుడి నోటికి అందించాడు స్వామి పరమానందంగా తిని, క్షణంలో మాయమయ్యాడు. కొంతసేపటికి తెలివిలోకి వచ్చిన భక్తుడు తన తికమక పనికి చింతించాడు. మరోసారి నారాయణుడు ప్రత్యక్షమైతే ఇచ్చేందుకు వందల పండ్లు తెచ్చి, స్వామి కోసం సిద్ధం చేసుకున్నాడు. అతడి భక్తి చూసి, స్వామి ఇంకోసారి దర్శనమిచ్చాడు. ఈ సారి భక్తుడు జాగ్రత్తగా తొక్కను పడేసి, అరటి పండును మాత్రమే నోటికి అందించాడు. స్వామి వెంటనే ఉమ్మేయగా, భక్తుడు విస్తుపోయాడు. ఇంతకుముందు నువ్వు పారవశ్యంలో ఉన్నావు గనుక. తొక్కే అందించినా ఎంతో రుచిగా ఉండి, తినేశాను. కానీ ఇప్పుడు పండు నుంచి తొక్కను వేరుచేసే సాధనలో ఉన్నావే గానీ భక్తి లేదు. వేగంగా తొక్క తీసి, జాగ్రత్తగా అందించగలను అనే అతిశయం వల్ల.. ఇందులో రుచి లేదు. భక్తుడు ఏది ఇస్తున్నాడని కాదు, ఏ భావనతో ఇస్తున్నాడని చూస్తుంటాను. భక్తితో నివేదించింది నీళ్లే అయినా అమృత సమానం. నేను కోరేది ఆడంబరాన్ని కాదు, అచంచల భక్తిని అనేసి అంతర్ధానమయ్యాడు.

# ఇంటితోట పనితో ప్రశాంతత

**కొన్ని దశాబ్దాలుగా ఆహారం కోసం మాత్రమే పెంచే ఇంటి తోట,** ఆధునిక కాలంలో అలంకరణప్రాయంగానూ మారింది. ఏదేమైనప్పటికీ చిన్నాపెద్దా అంతా తోటపనిలో పాలుపంచుకుంటున్నారు. గార్డెనింగ్‌తో శారీరక ప్రయోజనాలతో పాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అధ్యయనాలూ చెబుతున్నాయి. .. మొక్కల చుట్టూ తిరుగుతూ పని చేయడం వల్ల మనకు తెలియకుండానే శరీరానికి చిన్నపాటి వ్యాయామం అయిపోతుంది. మట్టి తవ్వినప్పుడూ, వంగినప్పుడూ, మల్చ్ చేసేటప్పుడు, తేలికపాటి బరువు ఎత్తడం వంటివి అన్నీ మన శరీరానికి ఎంతో మేలుచేస్తాయి. ఇంటి తోటలో సమయం గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఎక్కడైనా వాపులు ఉంటే తగ్గుతాయి కూడా.. స్వచ్ఛమైన గాలి పెరగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పేర్కొంటోంది. తోటపనివల్ల విటమిన్-డి శాతం పెరుగుతుంది. జీవక్రియ కూడా మెరుగవు తుంది. నాడీవ్యవస్థ బలంగా మారు తుంది. ఇది పిల్లల్లో ఎముకల అభివృద్ధికీ, పెద్దవారిలో ఎముకలను




బలోపేతం చేయంలోనూ తోడ్పడుతుంది. అంతేనా ఆరు బయట, బాల్కనీ, పోర్టి కోల్లో తోటను పెంచేవారిలో సూర్యకాంతి కారణంగా మెలటోనిన్ ఉత్పత్తవు తుందట. తద్వారా సెరటోనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రకు దోహదపడుతుంది.. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (పియన్ఎయస్) ప్రకారం తోటమట్టి నుంచి వచ్చే పరిమళాలకు కూడా కొన్ని దీర్ఘకాలిక రోగాలను నియంత్రణ చేయగల శక్తి ఉందట. పెద్దపేగు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుతుంది. తోటమట్టిలో ఉండే మంచి బ్యాక్టీరియా ఒత్తిడిని తగ్గిస్తుంది.

# నాణ్యతను తేల్చేస్తుంది !

**వర్షాకాలంలో.. ఆకుకూరలు, కాయగూరలు, చేపలు, మాంసాహారంపై** బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. అందుకే ఫ్రిజ్‌లోంచి తీసిన వెంటనే లేదా బజారు నుంచి తెచ్చిన వెంటనే వండేయడానికి సిద్ధపడిపోకుండా కాస్త వాటి నాణ్యతను ఆరాతీయండి. అదెలా అంటారా? ఇందుకోసం డిజిటల్ ఫుడ్ టెస్టర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మాంసం, పండ్లు, కాయగూరలని ఈ టెస్టర్‌తో గుచ్చి చూస్తే చాలు. ఇందులో మెతాదుకు మించి క్రిమిసంహారాల వాడకం ఉంటే ఆ విషయాన్ని




తెరపై చూపిస్తుంది. అలాగే నీళ్ల పరిశుభ్రతనూ చిటికెలో చెప్పేస్తుంది. ఇవేకాదు బ్యాక్టీరియా వంటివి ఉంటే వాటినీ పసికట్టేస్తుంది.




## ఛాంపియన్ జట్టుపై కోట్ల వర్షం

### టీమిండియాకు రూ.20 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ఛాంపియన్‌కు ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా అందుకుంది. విశ్వ విజేత టీమిండియాకు 20 కోట్ల రూపాయలు దక్కాయి. ఈ 9వ ఎడిషన్‌కు మొత్తం 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన భారత్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ఇక రన్నరప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన దక్షిణాఫ్రికా జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కాయి. దీంతో పాటు సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇంగ్లండ్‌కు 6.5 కోట్ల రూపాయలు లభించాయి. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరిన ఆఫ్ఘనిస్తాన్‌కు ఆదే మొత్తంలో ప్రైజ్ మనీ లభించింది. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్టుకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి. సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్టుకు 3.17 కోట్ల రూపాయలు ఇవ్వనున్నారు. 9,10,11,12 స్థానాల్లో ఉన్న జట్టుకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్టుకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్టుకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.

## తొలి ట్రోఫీతో ఎంటర్.. రెండో ట్రోఫీతో సెండాఫ్

### 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు రోహిత్ గుడ్‌బై

### భారత్ క్రికెట్‌లో ముగిసిన ఒక శకం



**ఢిల్లీ:** విశ్వ విజేత టీమిండియా సారధి రోహిత్‌శర్మ 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ టోర్నీ 2007లో జరిగింది. ఈ టోర్నీ మొదటి ఎడిషన్‌లో ధోనీ నేతృత్వంలోని టీమిండియా తొలిసారిగా వరల్డ్ కప్ సాధించింది. అప్పటి నుండి ఛాంపియన్ కోసం 2వ ఎడిషన్ నుండి 9వ ఎడిషన్ వరకు నిరీక్షిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆ నిరీక్షణ ఫలించి టీ 20 వరల్డ్ కప్-2024, 9వ ఎడిషన్‌లో ప్రపంచ విజేతగా రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా రెండో సారి నిలిచింది. అయితే టీ20 వరల్డ్ కప్-2007లో ప్రారంభమైన ఫస్ట్ టోర్నీ ఛాంపియన్‌గా టీమిండియా అవతరించి టైటిల్‌ను దక్కించుకోగా, ఆ జట్టులో తొలిసారిగా రోహిత్ శర్మ స్థానం సంపాదించి అంతర్జాతీయ టీ 20లో ఎంట్రీ ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా తరపున ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో రోహిత్ శర్మ ఆడాడు. అప్పటి నుండి ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ఇప్పటి వరకూ 9 ఎడిషన్లు జరిగాయి. ఈ 9 ఎడిషన్లలో నూ ఫస్ట్ నుండి ఇంత వరకూ రోహిత్ శర్మ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా తరపున ఆడాడు. కాగా 2013 నుండి గత 11 ఏళ్లలో భారత్ జట్టు ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవ లేదు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఓడిపోయింది. ఇప్పుడు 2024 టీ 20 ప్రపంచ కప్‌లో, అదే రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. టీమిండియాను విశ్వ విజేతగా నిలిపిన తర్వాత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అంతకు ముందు విరాట్ కోహ్లీ కూడా ఈ మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ టీ 20 నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంటే ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఇప్పుడు ఒక శకం ముగిసినట్లేనని అర్థమవుతోంది. ఇక అన్ని ఐసీసీ టీ 20 ప్రపంచ కప్‌లు ఆడిన ఏకైక భారత్ ఆటగాడు రోహిత్ శర్మ. అతను 2007 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ తర్వాత ఇప్పుడు 2024లో అతని కెప్టెన్సీలో టీమిండియా టోర్నీని గెలుచుకుంది. అంటే 2007 వరల్డ్ కప్ ఛాంపియన్ సాధించిన టీమిండియా జట్టులో ఎంటరైన రోహిత్ శర్మ 2024లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించి మరోసారి వరల్డ్ ఛాంపియన్‌ను చేశాడు. ఈ దీంతోనే అంతర్జాతీయ టోర్నీలకు సెండాఫ్ చెప్పడం విశేషం. రోహిత్‌శర్మ తన లాంగ్ కెరీర్‌లో మొత్తం 159 టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 4,231 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 5 సెంచరీలు చేసిన రికార్డు కూడా అతని పేరిట ఉంది. టీ 20 ఇంటర్నేషనల్‌లో రోహిత్ మొత్తం 32 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ఈ చారిత్రక రికార్డుతో తన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాడు.



## ప్రపంచ కప్‌లో హీరో హార్ధిక్

### ట్రోలింగ్ చేసిన వారే ప్రశంసలు.. ఎమోషనల్ జర్నీ

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టిమిండియా ఛాంపియన్‌గా నిలవడం వెనుక హార్ధిక్ పాండ్య కీలకమయ్యాడు. దీంతో ఇప్పుడు అతడే నిజమైన హీరో అంటూ అన్ని వైపుల నుండి ప్రశంలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ క్రికెట్ స్టార్, ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యఎమోషనల్ జర్నీ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొవాల్సి వచ్చింది. రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గాపగ్గాలు చేపట్టిన హార్ధిక్ తొలిమ్యాచ్‌నుండే ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఓవైపు కెప్టెన్‌గా, మరోవైపు బ్యాటర్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని పెద్ద ఎత్తున, దారుణంగా ట్రోల్ చేశారు. చివరకు తన జట్టులోనే కొందరు సహాయ నిరాకరణ కూడా చేశారు. దీనికి తోడు వ్యక్తిగతంగా హార్ధిక్ జీవితం అంత సాఫీగా లేదు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్-2024కు ముందు పాండ్య తీవ్ర ఒత్తిడిలో కనిపించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల విఫలం కావడంతో ఒక దశలో పాండ్యకు వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కడం అనుమానంగా మారింది. అయితే జట్టు యజమాన్యం అతని మీద నమ్మకం ఉంచడమే కాకుండా ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీంతో మరో సారి నెటిజెన్లు పాండ్యపై నెగెటివ్ కామెంట్స్ చేశారు. వైఎస్ కెప్టెన్సీ ఇచ్చి తప్పు చేశారనే ట్రోలింగ్స్ ఎదుర్కొన్నాడు. అయితే వీటన్నింటినీ దిగమింగి, ధైర్యంగా ఎదుర్కొంటూ తనపై చేస్తున్న విమర్శలు, కామెంట్లు, ట్రోలింగ్‌కు చెక్ పేట్టేశాడు. టీ 20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టాడు. కీలక సమయంలో బ్యాటింగ్, బౌలింగ్‌లో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ పదానికి న్యాయం చేశాడు. బౌలింగ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసిన పాండ్య, బ్యాటింగ్‌లోనూ రాణజంచి భారత్ వరల్ కప్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ముఖ్యంగా సూపర్-8లో హార్ధిక్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 24 బంతుల్లో 32 కీలకమైన పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై జరిగిన మాయచ్లట 27 బంతుల్లో 50 పరుగులు చేసి టీమిండియా భారీ స్కోర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయే దశలో క్లాసన్ వికెట్ పడగొట్టి మ్యాచ్‌ను యూ టర్న్ చేశాడు. ఇక చివరి ఓవర్లో మిల్లర్ లాంటి బ్యాటర్‌ను కంట్రోలు చేసి 16 పరుగులను డిఫెండ్ చేశాడు. భాతర్ విశ్వ విజేతగా నిలిచిన తర్వాత ఎమోషనల్ కంట్రోల్ చేసుకోలేక చిన్న పిల్లాడిలా గ్రౌండ్‌లోనే కంట తడి పెట్టుకున్నాడు.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌లో భారత్‌కు పతకాల పంట



**ఢిల్లీ:** ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్లు అసాధరారణ ప్రతిభను ప్రదర్శించి పతకాల పంట పండించారు. జోర్డాన్‌లోని అమ్మన్ వేదికగా అండర్‌న-23 విభాగంలో జరిగిన ఈ టోర్నీలో భారత్ రెజ్లర్లు తమ సత్తా చూపించారు. ఈ టోర్నీలో పోటీ పడ్డ ముగ్గురు మహిళలు 3 బంగారు పతకాలు సాధించగా, గ్రీక్ రోమన్‌లో బరిలోకి దిగిన పురుష రెజ్లర్లు, రజత, కాంస్యాలతో మెరిశారు. మహిళల 50 కిలోల విభాగంలో మీనాక్షి స్వర్ణం సాధించగా, పుష్ప యాదవ్, ప్రియా మాలిక్ పసిడి పతకాలు దక్కించుకున్నారు. కాగా అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్లు 4 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలతో సహా 11 పతకాలతో ఆకట్టుకున్నారు. మొత్తం 4 స్వర్ణ పతకాలను సాధించడం ద్వారా భారత్ మహిళల జట్టు ఆధిపత్యం చెలాయించింది. 46 కేజీల విభాగంలో దీపాంషి, 53 కేజీల విభాగంలో ముస్కాన్, 61 కేజీల విభాగంలో రజనిత, 69 కేజీల విభాగంలో మాన్సీ లూథర్‌కు స్వర్ణ పతాకాలు లభించాయి. అలాగే 40 కేజీల మహిళల విభాగంలో రాజా బాలా, 55 కేజీల పురుషుల విభాగంలో సమర్థ్ గజానన్ మ్హాకవేకు రజత పతకాలు, పురుషుల రెజ్లర్లలో 65 కేజీల విభాగంలో ఆకాష్, 71 కేజీల విభాగంలో సచిన్ కుమార్, 48 కేజీల విభాంలో బికాష్ కచ్చప్‌కు కాంస్య పతకాలు లభించాయి.

## టెస్టు మూడో రోజు 232 రన్స్‌తో దక్షిణాఫ్రికా

### టీమిండియా దెబ్బకు విలవిల్లాడిన సఫారీలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక మహిళా టెస్టులో టీమిండియా బౌలర్లు దక్షిణాఫ్రికా బ్యాటర్లను నియంత్రించారు. ఇందులో భాగంగా భారత్ మహిళా జట్టు దెబ్బక దక్షిణాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడారు. కెరీర్‌లోనూ సంచలన బౌలింగ్‌తో పర్యాటక జట్టును కుప్పకూల్చింది. స్పిన్నర్ రానా విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం టెస్టు మూడో రోజు ఆదివారం ఫాలో ఆన్ ఆడిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. అయితే సునే లస్ 109 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, లారా వోల్వార్డ్ 93 పరుగులు, కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు బ్యాటర్లు కొండంత స్కోర్ అందించగా, బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో దక్షిణఫ్రికా నడ్డి విరిచింది. దాంతో ఫాలో ఆన్ ఆడిన సఫరీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో అర్ధ శతకంతో మెరిసిన సునే లస్ 109 పరుగులు చేసి మరోసారి దక్షిణాఫ్రికా జట్టుకు ఆపద్భాంధవురాలైంది. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న సునే సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అండగా కెప్టెన్ లారా వోల్వార్డ్ 93 పరుగులతో నాటౌట్‌గా కీలక భాగస్వామ్యం నిర్మించింది. రెండో వికెట్‌కు 190 పరుగులు చేసిన ఈ జోడీని హర్మన్ ప్రీత్ విడదీసింది. ఆ తర్వాత ఆల్ రౌండర్ మరిజానే కాప్ 15 పరుగులతో నాటౌట్‌గాకు తోడు, లారాలు జాగ్రత్తగా ఆడారు. దీప్తి శర్మ రెండు క్యాచ్‌లు నేలపాలు




చేయడంతో బంతికి పోయిన ఈ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన 603 వద్ద డిక్టేర్ చేసిన విషయం తెలిసిందే. సఫారీలను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేసి రికార్డులు బద్దలు కొట్టింది. వన్డే సిరీస్‌లో రెండుసెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా 149 పరుగులతో సుదీర్ఘ ఫార్మాంట్‌లోనూ సఫారీలను బాదేసింది. ఈ జోడీ 192 పరుగుల రికార్డు భాగస్వామ్యంతో బిత్తరపోయిన దక్షిణాఫ్రికా బౌలర్లను జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 69 పరుగులు, రీచా ఘోష్ 86 పరుగులతో మరింత మైండ్ వాష్ చేశారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ముగ్గురూ అర్థ సెంచరీలతో జట్టుకు కొండంత స్కోర్ అందించారు.

## లిస్టెడ్ కంపెనీల లాభాలు ఓకే..డివిడెండ్లు నో..

**ముంబై, జూన్ 30:** దేశీయ లిస్టెడ్ కార్పొరేట్లు గతేడాది (2023-24)కి డివిడెండ్లను ప్రకటించడంలో ఆచితూచి అడుగేస్తున్నాయి. దీంతో సగటున అంతకుముందుతో పోలిస్తే డివిడెండ్ చెల్లింపులు 4.7శాతం తగ్గింది. రూ.4.03లక్షల కోట్లను పంచిపెట్టాయి. అయితే 2022-23లో సరికొత్త రికార్డును లిఖిస్తూ చెల్లించిన రూ.4.23 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువే. ఇక నికర లాభాల విషయానికి వస్తే గతేడాది వార్షికంగా 30శాతం వృద్ధితో రూ.14.75 లక్షల కోట్లను ఆర్జించాయి. ఇవి చరిత్రాత్మక గరిష్టం కాగా, 2022-23లో రూ.11.36 లక్షల కోట్ల నికర




లాభాన్ని సాధించాయి. కరోనా మహమ్మారి తదుపరి గత మూడేళ్లుగా దేశీయ కార్పొరేట్ లాభాలు రెండంకెల స్థాయిలో వృద్ధి చెందుతూ వస్తున్నాయి. దీంతో డివిడెండ్ చెల్లింపులు కూడా 2020-23 కాలంలో వార్షిక పద్ధతిన 29.5 శాతం చొప్పున ఎగశాయి. వార్షిక చెల్లింపులు 2023కల్లా 4.23లక్షల కోట్లకు జంప్ చేసింది. 2020లో ఇవి రూ.1.95లక్షల కోట్లు మాత్రమే. ఇదే కాలంలో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికర లాభం దాదాపు 34శాతం దూసుకెళ్లాయి. అయినప్పటికీ గతేడాది లాభాల పంపకం డీలాపడడం విశేషం. గత మూడేళ్లతో పోలిస్తే ఈక్విటీ డివిడెండ్ల చెల్లింపులు కోవిడ్-19కు ముందు తక్కువగానే నమోదయ్యాయి. 2017-20 కాలంలో లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ డివిడెండ్ల పంపకం వార్షికంగా కేవలం 3శాతం వృద్ధిని అందుకుంది. దీంతో 2017లో నమోదైన రూ.1.78 లక్షల కోట్ల డివిడెండ్లు 2020 కల్లా రూ.1.95 లక్షల కోట్లకు మాత్రమే బలపడ్డాయి. ఇందుకు నికర లాభాలు నీరసించడం కారణ మైంది. 2017లో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికరలాభం రూ.4.81లక్షల కోట్లుకాగా, 2020కల్లా రూ.4.75లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా ప్రస్తుతానికి వస్తే గత ఐదేళ్లలో తొలిసారి వార్షికంగా డివిడెండ్ పేఔట్ రేసియో గతేడాది తగ్గింది. ఇది ఇంతకుముందు 2019లోనూ పేఔట్‌లో క్షీణత నమోదైంది. 2018లో రూ.1.87 లక్షల కోట్లు కాస్తా 2019లో రూ.1.85 లక్షల కోట్లకు బలహీన పడింది. గతేడాది లాభాలు, డివిడెండ్లు వ్యతిరేక దిశలో నమోదయ్యాయి. గత 9యేళ్లలోనే కనిష్టంగా డివిడెండ్ పేఔట్ నిష్పత్తి 27శాతానికి పరిమితమైంది. 2023లో ఇది 37శాతం కాగా, 2020లో ఆల్‌టైమ్ గరిష్టం 41శాతానికి చేరింది. సగటున పేఔట్ రేషియో నీరసించడానికి మార్కెట్ విశ్లేషకులు కొన్ని కారణాలను ప్రస్తావిస్తున్నారు. గతేడాది కొన్ని కీలక రంగాలలో కార్పొరేట్ ఆర్జన మందగించింది. దీంతో కొన్ని కంపెనీలు నగదును అంతర్గత వనరుల కోసం పక్కన పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిపుణులు తెలియచేశారు. పిఎస్‌యూ బ్యాంకులు, చమురు కంపెనీలు అధిక లాభాలను ఆర్జించగా, అధిక డివిడెండ్లు పంచే ఐటి, ఎఫ్‌ఎంసిజి తదితర రంగాలలో డిమాండ్ తగ్గింది.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశీయ ఐటి కంపెనీల్లో బయటకు తెలియకుండా చాలా తంతు కొనసాగుతోంది. దీంతో చాలా మంది టెక్కీలు ప్రభావితం అయ్యారని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది మిగిలిన టెక్ ఉద్యోగులను కూడా ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ సహా మొదలైన కంపెనీల వ్యాపారం ఆందోళనకర స్థాయిలకు దిగజారింది. కొత్త ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు లేకపోవడంతో ఉద్యోగుల తొలగింపులు గుట్టుచప్పుడు కాకుండా టెక్ కంపెనీలు 2023-24ఆర్థిక సంవత్సరంలో కొనసాగించాయి. గ్లోబల్ టెక్ కంపెనీల్లో తొలగింపుల మ్యాటర్ పెద్ద చర్చకు దారితీయగా, దేశీయ ఐటి కంపెనీల్లో ఇది సైలెంట్‌గా జరిగిపోయింది. గడచిన ఆర్థిక సంవత్సర కాలాన్ని పరిశీలిస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు కూడా సిలికాన్ వ్యాలీలో భారీ ఎత్తున తమ ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయి. దీంతో వేలాది మంది తమ ఉద్యోగులను కోల్పోయిన విషయం విదితమే.




ఆర్థిక మందగమనం, ఆటోమేషన్, కంపెనీల ఖర్చుల మదింపు తొలగింపులకు దారితీశాయని తెలుసోనతంది. ఇక్కడ గ్లోబల్ కంపెనీలు లేఆఫ్స్ బాహాటంగా చేపడుతుంటే, ప్రముఖ భారతీయ టెక్ కంపెనీలు వీటిని రహస్యంగా కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తమకు అక్కర్లేదు అనుకున్న ఉద్యోగులను సదరు కంపెనీలు తొలగించడం లేదా వారిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20వేల మంది టెక్ నిపుణులు ఉద్యోగాలను కోల్పోయినట్లు ఆల్ ఇండియా ఐటి అండ్ టెక్ ఎంప్లాయిస్ యూనియన్ అంచనా వేసింది. తగ్గింపుకు ముందు తమ కంపెనీలో ఇతర చిన్న ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే చాలా కంపెనీలు తమ తమ కార్యాలయసమయాన్ని 10-12గంటల నుంచి 14-16 గంటలకు పెంచాయి. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. అంతేకాకుండా ఉద్యోగులు భరించలేని పనిభారాన్ని కంపెనీలు మోపుతున్నాయనేఆరోపణలున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగులే విధులకు దూరమవుతున్నారని అంటున్నారు.

## వాణిజ్యం

## ఎలక్ట్రిక్ వాహనాలకు బిఐఎస్ కొత్త ప్రమాణాలు..

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రస్తుతం భారతీయ ఆటోమొబైల్ మార్కెట్ అంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తోంది. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు కూడా పెద్ద ఎత్తున మన రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనాల భద్రత విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. ముఖ్యంగా బ్యాటరీలు పేలుతున్న సంఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో అందరికీ వీటి భద్రతపై సందేహాలు నెలకొన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకూ వాటికి క్రాష్ టెస్టులు కూడా ఎప్పుడు నిర్వహించలేదు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) చర్యలకు ఉపక్రమించింది. ఎలక్ట్రిక్ వాహనాల భద్రత, నాణ్యతను పెంచే లక్ష్యంతో రెండు కొత్త ప్రమాణాలను తీసుకొచ్చింది. అవి 'ఐఎస్ 18590:2024' 'ఐఎస్ 18606:2024. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల కీలకమైన భాగాల భద్రత, నాణ్యతతో పాటు పవర్ ట్రెయిన్‌పై దృష్టిసారిస్తాయి. ఈ రెండు కొత్త ప్రమాణాలు మూడు విభాగాల్లోని వాహనాలకు వర్తిస్తాయి. అవి ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, గూడ్స్ ట్రక్కులు మూడు కేటగిరీల కింద ఉన్న అన్ని ఈవీలు కఠినమైన భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని బిఐఎస్ నిర్ధారిస్తుంది. ఈ కొత్త ప్రమాణాలు బ్యాటరీల భద్రత, పనితీరును నొక్కి చెప్పారు. అవి శక్తివంతమైనవి, సురక్షితమైనవి అని నిర్ధారిస్తాయి. దేశవ్యాప్తంగా ఈ-కార్ట్‌లు, ఈ-రిక్షాలకు ఆదరణ పెరుగుతుండడంతో ఇవి ఈవీలకు వేగంగా మారుతున్నాయి. ఇవి క్రార్లు, ట్రక్కుల కన్నా ఎక్కువగా ఉంటాయని బిఐఎస్ అభిప్రాయపడింది. దీనిని పరిష్కరించడానికి, బిఐఎస్ ఐఎస్ 18294: 2023ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకంగా ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌ల భద్రతా ప్రమాణాల కోసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రమాణాలు నిర్మాణం నుంచి కార్యాచరణ వరకు వివిధ అంశాలు కవర్ చేస్తాయి. డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయి. తాజా చేర్పులతో, బిఐఎస్ ఇప్పుడు ఛార్జింగ్ సిస్టమ్‌లతో సహా ఎలక్ట్రిక్



వాహనాలు, వాటి ఉపకరణాలకు సంబంధించి మొత్తం 30అంశాలలో కొత్త ప్రమాణాలను నిర్ధారించింది. బిఐఎస్ గతంలోనే ప్రమాణిక ఛార్జింగ్ ప్రొటోకాల్‌ని ప్రవేశపెట్టింది. అంతకుముందు సెప్టెంబర్ 1, 2022, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలకు ఈవీ బ్యాటరీ పరీక్ష ప్రమాణాల ఏఐఎస్-156, నాలుగు చక్రాల కోసం ఏఐఎస్-038కి సవరణలను జారీచేసింది. కొత్త ఏఐఎస్-156, ఏఐఎస్-038 ప్రమాణాలను వాహన తయారీకి అవసరమైన సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రవేశ పెట్టింది.

## ఆన్‌లైన్ స్కామ్‌ల రక్షణకు 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్'

**ముంబై, జూన్ 30:** ప్రముఖ కాలర్ ఐడి సంస్థ ట్రూకాలర్ కొత్తగా ఒక ఫీచర్‌ను తీసుకొచ్చింది. వినియోగదారులను ఆన్‌లైన్ స్కామ్‌ల నుంచి రక్షించడానికి ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్' పేరుతో పిలుస్తారు. ఈ కొత్త పాలసీని తీసుకున్న వారు, ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి రూ.10వేల వరకు కవరేజ్ లభిస్తుంది. అయితే ఇది ప్రస్తుతం ట్రూకాలర్ వార్షిక ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లకు మాత్రమే అందుబాటులో ఉందఇ. ఈ పాలసీని ఆండ్రాయిడ్, ఐఒఎస్ రెండింటిలోనూ ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. మొదట ఇది ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో మిగతా దేశాల్లో వినియోగదారులకు లభిస్తుంది. భారతీయ యూజర్లకు ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ కల్పించడానికి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోతో కలిసి ఈ పాలసీని తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని నేరుగా ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు.



వినియోగదారులు పాలసీని యాక్టివేట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి కవరేజ్ కింద రూ.10వేలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లను డిజిటల్ మోసాల నుంచి రక్షించడానికి ఇది బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## చిక్కుల్లో క్వాంట్ ఫండ్స్ హౌస్..

**ముంబై, జూన్ 30:** ఫైనాన్షియల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఇటీవల జరిపిన సెర్చ్ ఆపరేషన్స్‌లో క్వాంట్ ఫండ్ హౌస్ చిక్కుల్లో పడింది. సదరు సంస్థపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు ఆయా స్కీమ్స్‌లో పెట్టిన తమ పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. ఇది కాస్తా మార్కెట్లలో గందరగోళానికి దారితీస్తోంది. పలువురు క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్స్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రంట్ రన్నింగ్ కేసులో సెబి దర్యాప్తు తర్వాత 3 రోజుల్లోనే సుమారు 1,400 కోట్ల విలువైన పెట్టుబడులను రీడీమ్ చేసుకున్నారు. అంతేకాకుండా సంస్థకు చెందిన వివిధ స్కీమ్‌లలో తాజా పెటుట్బడులు, సిప్‌లను ప్రారంభించాలా లేదా అనే సందేహిస్తున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న వాటిని కూడా నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. పెట్టుబడులను




రిడీమ్ చేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం. అది ఇన్వెస్టర్ అవసరాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్టుబడులను కొనసాగించడం మంచి విధానం. పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఇన్వెస్టర్లు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ప్రతినిధి అన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో ఇదే మొదటి ఫ్రంట్ రన్నింగ్ కేసు కాదని కూడా గుర్తుచేశారు. రెండేళ్ల క్రితం మరో పెద్ద ఎఎంసి విషయంలోనూ ఇలాగే జరిగినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు ఆ ఫండ్ హౌస్ బలంగా బౌన్స్ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కువ కాలం ఇన్వెస్ట్‌మెంట్‌లో కొనసాగే వారు మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ తరహా వ్యవహారాలు సర్వసాధారణమైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ భారీగా నియంత్రించబడుతుందని వివరించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.